

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 269 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, జనవరి, 1, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు...

# హైకోర్టు తీవ్ర ఆగ్రహం



- ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా తీరుపై ఆగ్రహం
- నోటీసులు జారీ చేసిన 24 గంటల్లోపే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీత
- ఇలాగే వ్యవహరిస్తే కమిషనర్‌ను కోర్టుకు పిలిపిస్తామని హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్,31,తెలంగాణ పత్రిక :** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖాజాగూడ బ్రాహ్మణకుంటలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై తీవ్రంగా స్పందించింది. నోటీసులు జారీ చేసి కనీసం 24 గంటలు కూడా గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని అసహనం వ్యక్తం చేసింది. కూల్చివేతలపై హైడ్రా కమిషనర్‌కు గతంలో స్పష్టంగా చెప్పినప్పటికీ అదే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే వ్యవహరిస్తే మరొకసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది.
ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారంటూ ఖాజాగూడలో హైడ్రా ఈరోజు నిర్మాణాలను కూల్చివేసింది. దీనిని సవాల్ చేస్తూ మేకల అంజయ్య, మరికొంతమంది హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. విచారణ సందర్భంగా నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోపే కూల్చివేసినట్లు హైకోర్టు గుర్తించింది. 24 గంటలే సమయం ఇస్తే ఎలా? నోటీసులు జారీ చేసిన బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రశ్నించింది. ఆక్రమణల తొలగింపుకు సంబంధించి చట్ట ప్రకారమే చర్యలు తీసుకోవాలని హైడ్రాను ఆదేశించింది. మరోసారి నోటీసులు ఇచ్చి... పిటిషనర్ వివరణ తీసుకున్నాక చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## జనవరి 4న

# తెలంగాణ కేబినెట్



- సచివాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం
- రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశం
- ఇళ్ల నిర్మాణానికి సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేసే అంశంపై చర్చ

**హైదరాబాద్,డిసెంబర్,31,తెలంగాణ పత్రిక :** వచ్చే జనవరి 4న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆ రోజున సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.
ఈ కేబినెట్ సమావేశంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేటుతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలనే ప్రతిపాదనపై కేబినెట్ చర్చించే అవకాశముంది.
అలాగే విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికపై చర్చించనున్నారు.
యాదగిరిగుట్ట దేవాలయానికి టీటీడీ తరహా బోర్డును ఏర్పాటు చేసేదిశగా కేబినెట్ ఓ నిర్ణయం తీసుకునే అవకాశముంది.

## కొత్త సంవత్సరం రోజున

# కేటీఆర్‌ను బాధ పెట్టవద్దు..



- రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి: కోమటిరెడ్డి
- కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు
- తీర్పు ఇచ్చేంత వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశం
- 3,4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్య

**హైదరాబాద్,డిసెంబర్,31,తెలంగాణ పత్రిక :** ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు విచారించింది. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చేంత వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ... కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దని ఎద్దేవా చేశారు.
న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయనివ్వాలని చెప్పారు. ఒక రెండురోజులు ఎంజాయ్ చేయనిద్దామని... జనవరి 3, 4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్యానించారు. నల్గొండ జిల్లా ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అని కోమటిరెడ్డి చెప్పారు.
4 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్ట్ నీరు ఇస్తుందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగాఉంటే కాంట్రాక్టర్లు పని చేయరని... కాంట్రాక్టర్లు పని చేయకపోతే మంత్రికి చెప్పాలని సూచించారు. అధికారులు సీరియస్ గా పని చేస్తే ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చని చెప్పారు. ఎస్ఎల్బీసీ ఒక వరల్డ్ వండర్ అని... ఇది పూర్తయితే ప్రపంచమంతా వచ్చి చూస్తుందని అన్నారు.

## అప్పటి వరకు కేటీఆర్‌ను

# అరెస్ట్ చేయవద్దు: హైకోర్టు

- ఫార్ములా ఈ-రేస్ కేసులో క్వాష్ పిటిషన్ వేసిన కేటీఆర్
- నేడు సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు
- కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు



**హైదరాబాద్,డిసెంబర్,31,తెలంగాణ పత్రిక :** ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట దక్కింది. ఈ కేసులో తీర్పు వెల్లడించే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఫార్ములా రేసు కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ జరిగింది. కేటీఆర్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు.
ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు ముగిసిన అనంతరం హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈమేరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ఇటీవల, క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈనెల 30వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. అయితే దర్యాప్తును కొనసాగించవచ్చని ఏసీబీకి సూచించింది. పది రోజుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ డిసెంబర్ 27కు వాయిదా వేసింది. ఆతర్వాత విచారణను డిసెంబర్ 31 వాయిదా వేసింది. ఈరోజు సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది.

## రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన

# మణిపూర్ ముఖ్యమంత్రి



### జాతుల వైరంతో అట్టుడికిన మణిపూర్

**రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలకు క్షమాపణ చెప్పిన బీరేన్ సింగ్**
**కొత్త సంవత్సరంలో కొత్త జీవితాలను ప్రారంభిద్దామని పిలుపు**

జాతుల మధ్య వైరంతో మణిపూర్ అట్టుడికిన సంగతి తెలిసిందే. ఈఏడాది రాష్ట్రంలో అల్లకల్లోల పరిస్థితులు కొనసాగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ క్షమాపణలు చెప్పారు. ఈ ఏడాది ఎంతో కష్టంగా గడిచిపోయిందని...ఎంతో మంది తమ కుటుంబాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారనిబీరేన్‌సింగ్ చెప్పారు. చాలామంది ఇళ్లను వదిలిపెట్టిపోయారని తెలిపారు.రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాలకు క్షమాపణలు చెపుతున్నానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేలకు పైగా కేసులు నమోదయ్యాయని... 625 మంది నిందితులు అరెస్టయ్యారని చెప్పారు.







# అయోధ్య అక్షింతల" పర్వం.. సుమధుర ఘట్టం..!

### అక్షింతలు పంపిణీ చేసి ఏడాది గడిచిన సందర్భంగా ప్రత్యేక వ్యాసం

అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అద్భుతం. అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఓ విప్లవం. క్షతం కానివి అంటే నాశనం కానివి అక్షింతలు అని అందరికీ తెలుసు. అక్షింతలు శుభానికి సూచికలు. హిందువులందరినీ ఏకం చేసిన రాముల వారి అక్షింతల గురించి తలుచుకుంటేనే మదిలో తెలియని గర్వం కలుగుతుంది. అయోధ్య శ్రీ రామచంద్రుడి భవ్య దివ్య నవ్య రామమందిర నిర్మాణంలో ప్రతి పౌరుడుని పాల్గొనేలా చేయాలనే ఒక గొప్ప సంకల్పంతో అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఓ బృహత్తర కార్యక్రమం చేపట్టి అద్భుత విజయం సాధించింది. ప్రతి హిందువులో స్వాభిమానం రగిలించింది. 2024 జనవరి ఒకటో తారీకు నుంచి 15వ తారీకు వరకు అద్భుత కార్యక్రమాలు చేపట్టి చరిత్రలో నిలిపింది. న భూతో న భవిష్యత్ అనే రీతిలో అయోధ్య అక్షింతల కార్యక్రమం చరిత్ర సృష్టించింది. అయోధ్య శ్రీ రాముడి పాదాల చెంత పవిత్ర పూజలు చేసుకున్న అక్షింతలను ప్రపంచవ్యాప్తంగా వందలాది దేశాలలో పంపిణీ చేశారు. ప్రతి హిందువును, ప్రతి పౌరుడు ని తట్టి లేపిన మహా యజ్ఞం అది.చూస్తుండగానే అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అక్షింతలు పంపిణీ చేసి ఏడాది పూర్తి అవుతున్న సందర్భం తలుచుకుంటే అపురూపమైన అనుభూతి కలిగిస్తోంది.. మదిని పులకింపచేస్తోంది. చిన్నా పెద్ద.. పేద ధనిక.. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని అయోధ్య శ్రీ రామ జన్మభూమి ప్రాణప్రతిష్టకు ఆహ్వానం పలికిన కార్యక్రమము అది. ఆకాశమంత పందిరి వేసి భూమండలమంతా పండగ చేసిన శుభ సందర్భంగా ఏ నోట విన్నా ..ఈటీవీ చూసినా..ఏ పత్రిక చదివినా.. ఏ ఒక్కరిని కదిలించినా అయోధ్య అక్షింతలు.. అయోధ్య అక్షింతలు.! ఇదే మాట.. ఇదే ముచ్చట..! ప్రతి పౌరుడు ని కదిలించిన యజ్ఞం అది. స్వయంగా శ్రీరామచంద్రుడే తమకు ఆహ్వానం పంపాడు అనేలా ప్రతి ఒక్కరిని భక్తిపారవశంలో ముంచేసింది. భక్తి శ్రద్ధలతో అక్షంతలను ఆనందంగా అందుకున్న విశేష పర్వం అద్భుతం.. మహాద్భుతం. అత్యంత సంపన్నులు నివాసముండే గేటెడ్ కమ్యూనిటీలు మొదలుకొని, అత్యంత పేదల నివసించే గుడిసెల వరకు అక్షింతలను అదే భావనతో, అదే స్వాభిమానంతో అందించిన ఘనత కరసేవకులది. మది మదిలో రాముడిని తలుచుకుంటూ మురిపెంగా సాగిన మహా అద్భుత కార్యము అది. ఇంటింటికి కరపత్రము, అక్షింతలు అందజేసి, ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం సృష్టించిన అపురూప ఘట్టం అది. సమయం సరిపోక కొంతమందికి అక్షింతలు అందకపోతే .."మా కాలనీకి, మాగేటెడ్ కమ్యూనిటీకి , మా ఇంటికి అక్షింతలు రాలేదు.. వచ్చి అందివ్వండి "అంటూ స్వయంగా భక్తులు ఫోన్లు చేసి అక్షింతలు అందుకున్న తీరు ఎంత చెప్పినా తక్కువే. ఈ కార్యక్రమం ఓ చరిత్ర. ఒక విప్లవం. సువర్ణాక్షరాలతో లిఖించదగిన మహా కార్యం. గొప్ప హిస్టరీ. భక్తులకు భేదాలు ఉండవని, పేద, ధనిక, నిమ్న అగ్ర, జాతి, రీతి ఏదీ లేకుండా అందరినీ సమానంగా.. అందరికీ ఒకే తరహా అక్షింతలు అందజేసి రాముడి కార్యంలో పాలుపంచుకునేలా చేసిన ఘనత శ్రీ రామచంద్ర శ్రీరామ జన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ నిర్వాహకులదే. మనం నివాసముండే ప్రతి గుడిలో అక్షింతల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లు, అందజేసి ప్రతి భక్తుడిని, ప్రతి మహిళను, పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు ఆబాల గోపాలం ఆనందంగా రామయ్య తండ్రి అక్షింతల కార్యక్రమంలో అలుపు సొలుపు లేకుండా పాల్గొన్న తీరు చరిత్ర. అయోధ్య రామ జన్మభూమి లో పవిత్ర పూజలు చేసి అక్కడి నుంచి వివిధ రాష్ట్రాలు, వివిధ దేశాలు, ఖండాలు దాటి అయోధ్య అక్షింతలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి గడపకు చేరాయి. అక్షింతలు వచ్చిన సందర్భంలో విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్ ల నుంచి పండుగ వాతావరణం తలపించింది. నృత్యాలు చేస్తూ.. కోలాటాలు ఆడుతూ.. రామ భక్తులు చేసిన కోలాహలం అంతా ఇంతా కాదు. పార్టీలు, కులమతాలు, రాజకీయ భేదాలు పక్కన పెట్టి అక్షింతలు తలపై పెట్టుకుని మురిసిపోయిన మధుర క్షణాలు చిరస్మరణీయం. ఎన్నటికీ తరగని ఆనందం. దేశంలోని ప్రతి పల్లె, ప్రతి ఇల్లు కు అక్షంతలు చేర్చాలనే సంకల్పంతో కర సేవకులు ఆయా దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించి పవిత్రమైన అక్షింతలను వృద్ధి చేశారు. ఆలయాలు, మఠాలు, మందిరాల కేంద్రంగా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో స్థానికంగా వృద్ధి చేసుకొని ప్రతి ఇంటికి అక్షింతలను అందజేశారు. ఎవరికి వారే అందమైన ప్యాకెట్లతో అక్షింతలు అందజేసి అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. దీంతో ప్రజలంతా స్వయంగా శ్రీరామచంద్రుడే తన మందిర ప్రాణప్రతిష్టకు ఆహ్వానం పలికినట్లు తరించిపోయారు. ఇంటికి అక్షింతలు తీసుకువచ్చిన కర సేవకులకు మంగళ హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. కొన్ని ప్రదేశాలలో భాజా భజంత్రీలతో అక్షింతలను ఊరేగించారు. మరి కొన్ని ప్రదేశాలలో ప్రతి ఇంటి నుంచి ఒకరు కదిలి వచ్చి మన ఊరికి అక్షింతలు వస్తున్నాయి అనడంతో ఊరు ఊరంతా వెళ్లి ఎదురు వెళ్లి అక్షింతలను మురిపెంగా అందుకొని ఊరేగింపుగా ఆయా దేవాలయాలకు చేర్చుకున్నారు. భజనలు చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి, బొట్టు పెట్టి మరి అక్షింతలు అందజేశారు.



పుర ప్రముఖులు, స్వామీజీలు, సాధువులు , అనేక హిందూ సంఘాలు, అయ్యప్ప ,శివ స్వామి, వెంకటేశ్వర స్వామి వంటి మాల ధారణ చేసే భక్తులు , యువజన సంఘాలు ,భజన సంఘాలు, భజన మండలిలు, మహిళా సంఘాలు.. ఒకరేమిటి అందరూ ఆప్యాయంగా ఈ అక్షింతల కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. భక్తి లో మునిగితేలారు.రాజకీయ, క్రీడా ,చలనచిత్ర, మీడియా, పారిశ్రామిక ,ఉద్యోగ, కార్మిక, ధార్మిక రంగాలు.. ఇలా ఏది వదలకుండా అన్ని వర్గాల ప్రముఖులను, ప్రజలను కలిసి అక్షింతలు అందజేయడం మహా అద్భుతమైన ఘట్టం. రాష్ట్రపతి నుంచి మొదలుకొని, గ్రామాలు, తండాలు, పల్లె సీమ, గిరిజన ప్రజలతో పాటు కొండ కోనల్లో నివసించే చిట్టచివరి పౌరుడి వరకు ఎవరిని వదలకుండా అందరిని అయోధ్య రాముల వారి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానిస్తూ అక్షింతలు అందజేశారు. రామభక్తులు ఎంతటి భక్తితో అక్షింతలు అందజేశారో .. అంతకు రెట్టింపు స్థాయిలో ఆయా ప్రజలు అక్షింతలను అందుకోవడం విశేషం. పవిత్రతకు భక్తికి ప్రసిద్ధిగా నిలిచిన అక్షింతలు ఒక సందర్భంలో రాజకీయ ప్రకంపనలు రేపాయి. ముఖ్యంగా తెలంగాణలో రాజకీయాన్ని వేడెక్కించాయి. అప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి కేటీఆర్ తోపాటు చిన్నాచితక నేతలు అక్షితలపై అవాకులు చవాకులు పేలారు. "అవి అక్షింతలు కాదు కంట్రోల్ బియ్యం" అని ఒకరు.. "దేవుడి పేరుతో రాజకీయం చేస్తున్నారు.%శ్రీ%, అక్షింతలను అడ్డం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు" అని రేవంత్ రెడ్డి.."పసుపు బియ్యం తీసుకురావాలి. కలపాలి. పంచాలి. ఓట్లు అడగాలి." అంటూ కేసీఆర్.. ఇలా ఒకరిని మించి ఒకరు పోటీపడి అక్షింతలపై విమర్శలు గుప్పించారు. తమ హిందూ వ్యతిరేకతను ప్రదర్శించి ఓట్ల రాజకీయంలో పోటీపడి రాముడిని, రాముడి అక్షంతలను అవమానపాలు చేసే విధంగా గత లోక్ సభ ఎన్నికల ప్రచారం సాగింది. మొత్తంగా హిందుత్వం అంటే గిట్టని వారు, అయోధ్య రాముడిని అసహ్యించుకునే వారి నిజస్వరూపం గత ఎన్నికల ప్రచారంలో బయటపడింది. ఏకంగా ప్రతి సభలో అయోధ్య అక్షింతలను రాజకీయాలతో ముడిపెట్టి ప్రసంగాలు చేయడాన్ని తెలంగాణ ప్రజలు అసహ్యించుకున్నారు. చివరకు రాముడి అనుగ్రహం వారికి లభించలేక ఒక పార్టీ పార్లమెంటులో కాలు పెట్టలేకపోయింది. అప్పుడే ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన కాంగ్రెస్ పార్టీ మంచి కాక మీద ఉండటంతో రాష్ట్రమంతా గెలుస్తామని బీరాలు పలికింది. తీరా బొటాబొటి సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఏది ఏమైనా అయోధ్య అక్షింతలు అనేవి ఒక చరిత్ర. సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యం. ఈ కార్యములో పాల్గొన్న ప్రతి కరసేవకుడు, ప్రతి స్వయంసేవకుడు, ప్రతి రామభక్తుడి జన్మ ధన్యమైంది. చిరస్థాయిగా ప్రతి ఏడాది మురిపెంగా , అపురూపంగా ఆ అద్భుత కార్యక్రమం గురించి కథలు కథలుగా చెప్పుకొని సంతోషించవలసిన ఈ కార్యక్రమానికి ఏడాది పూర్తి కావడం ఆనందదాయకం. రాముడి అనుగ్రహం ప్రతి భారతీయుడికి , ప్రతి పౌరుడికి ఉండాలి. ఇంకా అయోధ్య రాముడి దర్శన భాగ్యం కలగని వారు వీలు చూసుకుని రాముడి దర్శించి ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నాము. జైశ్రీరామ్ సేకరణ,,,, నంద అనుదీప్, జర్నలిస్ట్ 9505664652

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### -ఎస్సై డి.వెంకటేశ్వర్లు

**తెలంగాణ పత్రిక, వేములపల్లి డిసెంబర్ 31**:మండల పోలీసు శాఖ తరపున మండల అన్ని వర్గాల ప్రజలందరూ 2025 నూతన సంవత్సర హార్థిక శుభాకాంక్షలుని మంగళవారం ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వేడుకల ప్రత్యేకమైన కార్యక్రమాలను లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. ఎవరైనా చట్ట నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఏదైనా ఎంటర్టైన్మెంట్,ఈవెంట్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నూతన సంవత్సరం తొలిరోజు,ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకొని యువతి యువకులు వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు తమ యుక్తవయసు పిల్లలకు మైనర్ పిల్లలకు బైక్స్ కార్లను ఇచ్చినచో వారు వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం మత్తు నడపడం వలన ప్రమాదాలు జరిగి దాని వలన



వారికిగాని,వారివల్ల ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈవిషయంలో తల్లిదండ్రులు అప్రమత్తతో ఉండాలి. గ్రామాలలో డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు,అతివేగం ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు,త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక తనిఖీ కూడా ఏర్పాటు చేశామన్నారు. నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై డి.వెంకటేశ్వర్లు మండల ప్రజానీకాన్ని కోరారు.

## మెదక్ జిల్లా యువజన మరియు క్రీడ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

### రాష్ట్రస్థాయి సీఎం కబ్ స్టాప్ బాల్ క్రీడా పోటీలు నాలుగ రోజుతో ముగిసాయి స్టాఫ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యామసుందర్ శర్మ స్టాజీ పరిశీలకుడు భరత్ కుమార్




**(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31** మెదక్ జిల్లా బ్యూరో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు నాలుగవ రోజు తో ముగిసాయి. మహిళలకు మరియు పురుషులకు అవుట్డోర్ స్టేడియంలో క్రీడలు నిర్వహించారు. మహిళల విభాగం ఫలితాలు ఈ విధంగా ఉ




న్నాయి. నిజామాబాద్ మొదటి స్థానంలో నిలవగా సిద్దిపేట జిల్లా రెండో స్థానం సంపాదించింది హనుమకొండ మూడో స్థానంతో సరిపెట్టుకుంది. పురుషుల ఫలితాలుమంగళవారం మ్యాచులు ముగిసేసరికి పురుషుల విభాగంలో హైదరాబాద్ మొదటి స్థానం నిజామాబాద్ రెండవ స్థానం మెదక్ జిల్లా మూడవ స్థానం సంపాదించాయి. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, స్టాజి పరిశీలకుడు భరత్ కుమార్, వీటిల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు మరియు శ్రీనివాసరావు పీడీలు మాధవరెడ్డి, శ్యామ్, రవి, దేవేందర్ రెడ్డి, రవి, రూపేందర్, 9అల్లి నరేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)**సోమవారం సాయంత్రం 07:30 గంటలకు మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ ఫేజ్-1 గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున యునైటెడ్ క్రిస్మస్ వేడుకలు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్ లతో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర గత ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వమే ముందుండి అధికారికంగా పండగలు నిర్వహించిందని, అదే క్రమంలో ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సాంప్రదాయన్ని కొనసాగించడం మత సామరస్యానికి నిదర్శనమని అన్నారు. ఇక ముందు ఆ యేసు ప్రభు మనందరిని కరుణించి ఎలాంటి ఆపద రాకుండా, అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని కోరారు. ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ పవన్ కుమార్ వేమూరి, బిషప్ రెవరెండ్ డాక్టర్ జేకరయ్య, బిషప్ రెవరెండ్ డాక్టర్ దేవదానం, రఘుయెల్ రాబర్ట్ డివిజన్ చర్చిల పాస్టర్లు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సుమారుగా 750 డివిజన్ పరిధిలోని చర్చిల సంఘ సభ్యుల కోసం భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మరియు స్థానిక కాలనీల నాయకులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ మరియు. జూనియర్ కాలేజీ హాస్టల్ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు. వైద్యాధికారి కొమరం మహేందర్

**తెలంగాణ పత్రిక వాజేడు డిసెంబర్ 31** వాజేడు మండల కేంద్రంలో వాజేడు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ స్కూలు మరియు జూనియర్ కాలేజీ హాస్టల్ పిల్లలకు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కొమరం మహేంద్ర గారి ఆధ్వర్యంలోపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి శరీరంపై రేసెస్కురుపులు ఉన్నవారికి 20 మందిని గుర్తించి బ్లడ్ శాంపిల్స్ సేకరించి ములుగు పంపించడం జరిగిందిమరియు పదిమంది పిల్లలకు చికిల్ సెల్ నిర్ధారణ పరీక్షలు విద్యార్థులకు చేయటం జరిగిందిశీతాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మీ ఆరోగ్యం మీ చేతిలో ఉందని విద్యార్థులకు వైద్య అధికారి తెలియపరచడం జరిగింది ట్రైబల్ వెల్ఫేర్ ప్రధానోపాధ్యారాలకి కె.వి కిరణ్ మై గారికి మందులు అందజేయడం జరిగింది విద్యార్థులని వ్యాధులు జాగ్రత్తలు ఉండాలనిదగ్గు. జలుబు వంటి సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కాచి చల్లార్చి నీ రు తాగాలని శిబిరంలో వైద్యాధికారి పిల్లలకు ఆరోగ్య సూత్రాలు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కొమరం మహేందర్ గారు ట్రైబల్ వెల్ఫేర్



వార్డెన్ గారు కేబి కిరణ్ మై మరియు వైద్య సిబ్బంది. వెంకటరమణ. కోటిరెడ్డిచిన్న వెంకటేశ్వర్లు. రజిని. రాజేశ్వరి. లలిత కుమారిహాస్టల్ టీచర్స్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 31**పుల్కల్ మండల కేంద్రంలో లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల ఆద్వర్యం నూతన సంవత్సరం 2025వ సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన బ్రాంచ్ మేనేజర్ రాజా నర్సింలు. అలాగే గత మూడున్నర సంవత్సరాలుగా పుల్కల్ బ్యాంక్ లో ఫీల్డ్ ఆఫీసర్గా సేవలు అందించిన మర్రి వాగు మురళి కృష్ణ. బదిలీ సందర్భంగా ఆయనకు బ్యాంకు సిబ్బంది వీడుకోలు పలుకుతూ అభినందన సభ ఏర్పాటు చేశారు జిల్లా ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ సహకార బ్యాంకు పుల్కల్ బ్రాంచ్ లో ఖాతాదారులకు అందిస్తున్న సేవలను రైతు నేస్తం రుణాలు స్వయంకృషి సంఘాల రుణాలు అలాగే బంగారు ఆభరణ పై ఇస్తున్న రుణాలను ఖాతాదారులు సద్వినియోగ పరచుకోవాలని. బ్యాంక్ మేనేజర్ రాజనర్సింలు. ఖాతాదారులకు అందరికీ తెలిపారు అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరు కూడా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పుల్కల్ బ్రాంచ్ రైతులకు ఇస్తున్నటువంటి సదుపాయాలను వినియోగించుకోవాలని ఆయన మండల పరిధిలో గల రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజా నరసింహులు. అసిస్టెంట్ మేనేజర్ కవిత. బ్రాంచ్ స్టాపు మురళీకృష్ణ. ప్రశాంత్. బి మురళీకృష్ణ. క్యాషియర్ ముఖీమ్. పిఎసిఎస్ సిబ్బంది మరియు పుల్కల్ గ్రామ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస చారి. తదితరులు పాల్గొన్నారు.




## మెదక్ జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్





**(తెలంగాణ పత్రిక )డిసెంబర్ 31** మెదక్ జిల్లా బ్యూరోమెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (జనవరి 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) పాటు మెదక్ జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు.

అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

# సంపాదకీయం

## రష్యా ఒంటరి కాదు

ఉడుత ఊపులకు భయపడేది లేదు, ఆంక్షలు విధించినా మరొకటి చేసినా రష్యా ఒంటరి కాదు అన్నదే రష్యాలోని కజాన్ పట్టణంలో జరిగిన పదహారవ వార్షిక " బ్రిక్స్‌ప్లస్ " శిఖరాగ్ర సభ సందేశం. ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్న అమెరికా, దానిఅనుంగు దేశాలకు సున్నితంగా చేసిన ఒక హెచ్చరిక ఇది. అయితే నిర్దిష్టంగా సాధించిందేమిటి? అని అడిగేవారికి అరగ్లాసు నిండిన ఉదాహరణ మాత్రమే చెప్పగలం. ప్రభుత్వాల మధ్య సహకారం, వివిధ అంశాలపై ఉమ్మడి అవగాహన సాధన వంటి వాటిపై కేంద్రీకరణతో ప్రారంభమైన ఈ కూటమి ఇంకా బాల్యదశలోనే ఉంది. అమెరికా డాలరు ఆధిపత్యం నుంచి బయటపడటంతో పాటు అనేక అంశాల మీద సానుకూల వైఖరితో ముందుకు పోతున్న కారణంగానే ఈ కూటమిలో చేరేందుకు అనేక దేశాలు ముందు కొస్తున్నాయి. ముప్పు ఊహిస్తున్నవారు బుసలు కొడుతున్నారు. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహోదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ కంటింజెంట్ రిజర్వు అరేంజ్‌మెంట్, బ్రిక్స్ గణాంకాల ఉమ్మడి ప్రచురణ వంటి చొరవలతో ఇటీవలి కాలంలో వివిధ అంశాలలో ధనిక దేశాల జి7 కూటమికి ఇవి సవాలు విసురుతున్నాయి. దీనర్థం, అమెరికా నాయ కత్వంలోనికి కూటమి దేశాల మాదిరి ప్రపంచంలో దేశాలు, ప్రాంతాల మధ్య తంపులు పెట్టడం, ఆక్రమిం చటం, దురాక్రమణదారు లకు మద్దతు వంటి దుర్మార్గాలకు బ్రిక్స్ లేదా బ్రిక్స్ ప్లస్ మద్దతునిస్తుందని కాదు. అభివృద్ధిలో పోటీపడతుంది. తానాషాహీ నహీ చెలేగీ అని హెచ్చరిస్తాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చట్టవిరుద్ధమైన బెదిరింపు చర్యలు, ఆంక్షలు చెల్లవని, అవి ఐరాస లక్ష్యాలు, నిరంతర వృద్ధి, పర్యావరణ ఒప్పం దాలకు విరుద్ధమని కజాన్ ప్రకటన హెచ్చరించింది. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహోదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. పలుచోట్ల హింసా కాండ, సాయుధ వివాదాలు పెరగటం పట్ల ఆందోళన వెల్లడించింది. ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావిం చకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్‌లు తట స్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం, దక్షిణ లెబనాన్‌లో నెలకొన్న పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వెల్లడిం చింది. ప్రత్యేకించి సామూహిక మారణకాండ జరుపుతున్న గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో ఇజ్రాయిల్ చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేసింది. ఉగ్రవాదంతో సహా ముఖ్యమైన సమస్యలన్నింటి పట్ల బ్రిక్స్ సభ తన వైఖరిని తెలిపింది. పశ్చిమదేశాలు ఏర్పాటుచేసిన సంస్థలు కలవరపడుతున్న సమయంలో బ్రిక్స్ కూటమి కొత్త ఊపిరి పోసుకుంటున్నది. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ శాంతి సభల పేరుతో చేసిన ప్రయత్నం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగాఉంది తప్ప మరో అడుగు ముందుకు పడటం లేదు. తక్షణమే డాలరుకు ప్రత్నామాయంగా మరోకరెన్సీని బ్రిక్స్ ముందుకు తీసుకురాలేకపోయినా, ముందుగా తమ కరెన్సీలను పటిష్టపరచుకొనే పనిలో నిమగమైంది. అంతర్జాతీ య బ్యాంకింగ్,విత్త,ద్రవ్య చట్టాలు మొదలైన వాటి మీద కసరత్తు జరుపుతున్నది. వందల ఏండ్లపాటు ప్రపంచ సంపదల ను కొల్లగొట్టి తెగబలిసి ఇంకా కావాలంటున్న సామ్రాజ్యవాద– ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని అయితే గడ్డిపోచలు ఒకటైతే గజాన్ని కూడా బంధిస్తాయన్నట్లుగా తగిన సమయం రావాలి.

# సంతోషకరమైన వేడుక విషాద గడియ కాకూడదు

### ఈ సంత్సరం ప్రమాదం జరిగితే ప్రతి సంత్సరం విషాదమే

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– డిసెంబర్ 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–** మహబూబాబాద్ జిల్లా, గూడూరు సర్కిల్ వ్యాప్తంగా గూడూరు, కొత్తగూడ, గంగారం మండలంలో అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం, మద్యం తాగి వాహనాలతో రోడ్ల మీదికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకండి. స్నేక్ డ్రైవింగ్ చేయడం. అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు. ఎక్కువ మంది వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం. ఆరుబయట ప్రదేశాలలో డిజేలు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంలను వినియోగించవద్దు. గుంపులు, గుంపులుగా చేరి రోడ్లపై కేకలు వేస్తూ అల్లరి చేయడం, కేకలు పెడుతూ వాహనాలపై తిరగడం మండలంలో పూర్తిగా నిషేదం. డిసెంబర్ 31వ తేదీన సాయంత్రం ఐదుగంటల నుంచే గూడూరు సర్కిల్ పోలీస్ గస్తీ ముమ్మరంగా ఉంటుంది. అనవసరంగా నూతన సంవత్సర వేళ కొత్త చిక్కులు కొని తెచ్చుకోకండి. అల్లర్లకు పాల్పడితే అస్సలు ఉపేక్షించం. చర్యలు తీవ్రంగా ఉంటాయని మరిచి పోకండి. మీ..పిల్లల కదలికల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా దృష్టి పెట్టండి. మీ... పిల్లల భవిష్యత్తు మీ.. చేతిలోనే ఉంటుందని మరువకండి. మన ఆనందం శాశ్వతం కావాలి..!! కానీ, క్షణికానందం కోసం డిసెంబర్–31న నిబంధనలు ఉల్లంఘించినా! తప్పులు చేసినా, ప్రమాదాల బారినపడిన, మీ..అజాగ్రత్త వల్ల మరొకరు ప్రమాదానికి గురైనా, మీ.. కుటుంబం మొత్తానికి నూతన సంవత్సరం ఓ..చేదుజ్ఞాపకంగా మిగిలిపోతుందని మరిచిపోకండి 2025 నూతన సంవత్సరానికి ఆనందంగా, మరింత ఉత్సాహంగా, ఉల్లాసంగా, మంచి వాతావరణంలో, సరికొత్త ఆలోచనలతో స్వాగతం పలుకుదమని గూడూరు మండల సర్కిల్ ఇన్ స్పెక్టర్ కె. బాబురావు గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలకు హితవు పలికారు.




# అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలకు నూతన సంవ్సతర శుభాకాంక్షులు

### పర్వతనేని వరప్రసాద్ విజయలక్ష్మి దంపతులు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ విజయలక్ష్మి దంపతులు మంగళవారం ఒక ప్రకటన ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో ఒక మంచి మార్పు రావాలి ఆ మార్పు ఎలా ఉండాలి అంటే పదిమందికి ఉపయోగపడేలా పదిమంది ఆదర్శంగా తీసుకునేలా ఉండాలి అంతేకాదు ఈ నూతన సంవత్సర కార్యక్రమాన్ని ప్రజలందరూ ఎంతో సంతోషకరమైన వాతావరణంలో చాలా సంతోషంగా జరుపుకోవాలని మరియు ప్రజలు తమ లక్ష్యాలను సాధించుకోవాలని పర్వతనేని వరప్రసాద్ విజయలక్ష్మి దంపతులు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని ప్రజలందరికి శుభాలు, సంతోషాలు నింపే సంవత్సరం కావాలని కోరుకుంటూ మరొక్కసారి నియోజకవర్గ ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు మీ పర్వతనేని వరప్రసాద్ విజయలక్ష్మి దంపతులు..

# తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎఫెక్ట్ కామారెడ్డి డి.ఎస్.పి బదిలీ..!



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతిని ధి డిసెంబర్ 30**:కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర్ రావు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ ఉత్తర్వులు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 నా కామారెడ్డి డిఎస్పీగా నాగేశ్వర్ రావు బాధ్యతలు చేపట్టారు. 10 నెలల పాటు ఆయన ఇక్కడ విధులు నిర్వర్తించారు. అయితే విధి నిర్వహణలో డిఎస్పీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్న ఆరోపణలున్నాయి? ఇటీవల బిక్కనూర్ మండలంలో ఫోక్సో కేసులో విచారణ అధికారిగా కామారెడ్డి డిఎస్పీని కాకుండా ఎల్లారెడ్డి డిఎస్పీకి అప్పగించారని ప్రచారం సాగింది. వీటితో పాటు డిఎస్పీ మాట తీరు కూడా సరిగా ఉండదని తెలుస్తోంది.? ఇటీవల ఓ జర్నలిస్టు పట్ల దురుసుగా మాట్లాడిన విషయంపై తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్, ఎన్ యు జె (%×%) జిల్లా నాయకులు అధ్యక్షుడు బొక్కల వేణు జిల్లా అడిషనల్ ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం కూడా డిఎస్పీ బదిలీకి కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం డిఎస్పీని జిల్లా ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తదుపరి పోస్టింగ్ ఎక్కడ ఇస్తారనేది ఇంకా తెలియరాలేదు. అయితే అడిషనల్ ఎస్పీగా కొత్తగా వచ్చిన చైతన్య రెడ్డి కామారెడ్డి డిఎస్పీగా వ్యవహరించనున్నట్టు సమాచారం.

# వసంత లక్ష్మి ఇందూర్ కి గర్వకారణం

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31**గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న యోగ మాస్టర్ వసంత లక్ష్మిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తన క్యాంపు కార్యాలయంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వసంతలక్ష్మీ గతంలో నోబుల్ వరల్డ్ రికార్డు,ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించి మొక్క ఓని దీక్షతో గిన్నిస్ బుక్ రికార్డ్ లక్ష్యంగా సమాకోనాసనంలో గత రికార్డ్ ను అధిగమించి ఏకధాటిగా 3 గంటల 48 నిముషాలు అసనం వేసి గాకొత్త రికార్డు సృష్టించి గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం దక్కించుకోవడం ఇందూర్ బిడ్డగా అందరికి గర్వకారణం అన్నారు. ఇందూర్ జిల్లా అంటేనే యోగ, క్రీడాలు,సంస్కృతి కళలకు పెట్టిన పేరని అన్నారు, నేటి యువతరం విద్యతో పాటు మానసిక, శారీరక ఉల్లాసం కోసం యోగ, క్రీడలు వంటి వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. వసంత లక్ష్మీని గిన్నిస్ బుక్ రికార్డులో నెలబెట్టిన యోగ గురువు రాంచందర్ గారిని ప్రత్యేకంగా అభినందించి, సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాష్ , రవలి,సుమలత, శివరాజ్,హేమదర్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2025 నంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోశాలతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక పరంగా విద్యా పరంగా మరియు పర్యాటకంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# స్వీట్స్ డ్రైఫ్రూట్స్ బొకేస్ వద్దు బుక్స్ పెన్సు దుప్పట్లు ముద్దు

### - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31** మెదక్ జిల్లా బ్యూరోనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే జిల్లా అధికారులు, మండల అధికారులు వాళ్ళ స్టాఫ్ మరియు వివిధ సంస్థల ప్రతినిధులు అందరు బొకేస్, స్వీట్స్, డ్రైఫ్రూట్స్ బాక్సెస్ బదులుగా బుక్స్ మరియు పెన్స్ తేవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అలా వచ్చిన బుక్స్ మరియు పెన్స్ లను అవసరం ఉన్న ప్రభుత్వ పాఠశాలో చదువుకుంటున్న విద్యార్థులకు హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడానికి ప్రతి ప్రభుత్వ అధికారి నిజాయితీగా, నిస్వార్థంగా కృషిచేసి ప్రజల మన్ననలు పొంది పారదర్శకమైన ప్రజాపాలనను అందించి ప్రజలకు చేరువ కావాలని సూచించారు.

# ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు..



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్31:–**కొత్త ఆశతో, సరికొత్త సంకల్పంతో, రెట్టించిన ఆత్మ విశ్వాసంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన 2025– నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హింసకు, అవినీతికి,అశాంతికి, అక్రమాలకు తావులేని రాష్ట్రం కావాలి అంటూ ఆయన ఆకాంక్షించారు. కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. గతించిన కాలం దుర్భరంగా ఉన్నప్పుడు ఆ చేదు జ్ఞాపకాలు త్వరగా మరచిపోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రగతి కోసం ఎన్ని త్యాగాలు చేయడానికైనా ముందడుగు వేయడానికి నూతన సంవత్సర ఆరంభంలో సంకల్పిద్దాం అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మా గ్రామాన్ని విలీనం చేయొద్దు

### - అగ్రహం వ్యక్తం చేసిన పత్తి నాయక్ తండా వాసులు



వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో పత్తినాయక్ తండా విలీనం కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభ ఉద్రిక్తత చోటుచేసుకుంది. తండా వాసుల అనుమతి లేకుండా విలీనం ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులతో, అధికారులతో తండా వాసులు వాగ్వాదానికి దిగారు. అమీనాబాద్ గ్రామంలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ పత్తినాయక్ తండా వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

# గంగాధర మండల ప్రజలకు ఏడిఎంఏస్ నూతన సంవత్సరశుభాకాంక్షలు




**గంగాధర మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 31**:గంగాధర మండలం లో స్థాపించిన ఏబిడిఎస్ మోటార్స్ యజమానులు గంగాధర మండలం గ్రామాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు మేము సరస మైన ధరలకు సేవలు అందిస్తున్నాం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము గంగాధర నుండి బోయినపల్లి వెళ్లే దారిలో షోరూం ఏబి డిఎస్ మోటార్స్ వినియోగించుకోవాలని యజమానులు తెలిపారు

# నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ చేసిన హమీద్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 31**రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపెట మండల కేంద్రము లో మంగళవారం రోజున దోశల గూడెంకు చెందిన ఎడ్ల నర్సవ్వ వారం రోజుల క్రితం గుండె పోటుతొ హఠాత్తుగా చనిపోయారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ ప్రస్తుతం 25కెజిల సన్న బియ్యంను తృణప్రాయంగా వారికి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందించడం జరిగింది. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు.

# నేడు వ్యవసాయ మార్కెట్ కు సెలవు




**(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి డిసెంబర్ 31:** ఆంగ్ల నూతన సంవత్సరం ప్రభుత్వ సెలవు పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు నేడు( బుధవారం) సెలవు ప్రకటించినట్లు ఎఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినట్లు ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము చెప్పారు. రైతులెవరు తమ పంటలను మార్కెట్ కు తీసుకురావద్దని పేర్కొన్నారు. తిరిగి గురువారం యధావిధిగా మార్కెట్ తెరిచి ఉండి కొనసాగుతుందని వెల్లడించారు. వ్యాపారస్తులు, గుమస్తాలు,హమాలీలు,కూలి పనివారలు పలు మండలాల రైతులు గమనించాలని కోరారు.

# నిషేధిత ఆల్ప్రాజోలం డ్రగ్ అక్రమ రవాణాను చేధించిన సంగారెడ్డి జిల్లా సిసియస్, గుమ్మడిదల పోలీసులు..

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక** డిసెంబర్ 31సుమారు రూ 3.5 లక్షల విలువ గల 350 గ్రాముల ఆల్ప్రాజోలం, ఒక బైక్, 4-సెల్ ఫోన్ లు సీజ్.. పోలీసుల అదుపులో నిందితుడు. వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ. నమ్మదగిన సమాచారం మేరకు మంగళ వారం నాడు ఉదయం అందాజ 11 గంటల సమయంలో సిసియస్, గుమ్మడిదల పోలీసులు గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గుమ్మడిదల వైపు నుండి అనుమానాస్పదంగా వస్తున్న ఒక బైక్ నెంబర్ ప్లేట్ లేకపోవడం తో ఆపి తనిఖీ చేయగా అట్టి వ్యక్తి వద్ద 350 గ్రాముల నిషేధిత ఆల్ప్రాజోలం గుర్తించారు. నిందితుని వివరాలు తెలుసుకొనగా డోల్లురి సాయిలు (రాజు) తండ్రి కిష్టయ్య, వయసు: 51 సంవత్సరాలు, కులము: గౌడ్స్, వృత్తి: కల్లు వ్యాపారము, నివాసము హౌస్ నెంబర్ 2-41, గడి పెద్దాపురం గ్రామం, అల్లాదుర్గం మండల్, సంగారెడ్డి జిల్లా. అని తెలిపడు. వివరాలలోకి వెళితే: నిందితుడు %ూ%4- సాయిలు (రాజు) అదే గ్రామానికి చెందిన గౌడ సంఘం సొసైటీలో కళ్ళు డిపోను లీజుకు తీసుకొని కళ్ళు వ్యాపారం చేస్తున్నాడు. ఎలాగైనా తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని అతని చిన్న నాన్న అయినటునవంటి %ూ%3- లింగన్నవారి నారాయణమూర్తికి చెప్పగా, నారాయణమూర్తి. అతనికి తెలిసిన వ్యక్తి %ూ%2- అశోక్ గౌడ్, గ్రామం: ముదిమాణిక్యం అను వ్యక్తి ఆల్ప్రాజోలం అమ్ముతాడని, అట్టి ఆల్ప్రాజోలం మనం కూడా తీసుకొని ఎక్కువ ధరకు అమ్మి, అధిక డబ్బులు సంపాదించవచ్చు అని సాయిలు (రాజు)తో చెప్పి %ూ%3- లింగన్నగారి నారాయణమూర్తి %ూ%2- అశోక్ గౌడ్ నుండి 350 గ్రాముల ఆల్ప్రాజోలం తీసుకొని వచ్చి, %ూ%1-సాయిలు (రాజు)కు తేదీ: 31.12.2024 నాడు ఉదయం అందజ 8 గంటలకు ఇవ్వగా, అట్టి 350 గ్రాముల ఆల్ప్రాజోలంను ఎక్కువ ధరకు అమ్ముకుందామని సాయిలు (రాజు) తన రీజిస్ట్రేషన్ లేని హీరోహోండా గ్లామర్ బైక్ పై హైదరాబాద్ కు బయలుదేరి వెళుతుండగా సిసియస్ సంగారెడ్డి, గుమ్మడిదల పోలీసులు గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. పై నిందితులు %ూ%3- నారాయణమూర్తి, %ూ%2- అశోక్ గౌడ్ లను కూడా అదుపులోకి తీసుకున్నారు. %ూ%1- ( గుర్తు తెలియని వ్యక్తి నివాసం పటాన్ చెర్వు) పరాలరీలో ఉన్నాడు. విచారణలో వెల్లడైంది మాత్రం %ూ%2- అశోక్ గౌడ్ కు ఒక గుర్తుతెలియని వ్యక్తి %ూ%1తో ఫోన్లో పరిచయం ఏర్పడి, ముత్తంగి వద్దకు వచ్చి ఆల్ప్రాజోలం అమ్మి వెళ్ళేవాడు అని తెలుస్తుంది. అట్టి ఆల్ప్రాజోలం పౌడర్ విలువ రూపాయలు: 3,50,000/- ఉంటుంది. క్రైమ్ నెంబర్ 231/2024 సెక్షన్ 8(%ఎ) తీ/ష 22(ఎ%), 29 ఆఫ్ %చీణూూ ూష్% గుమ్మడిదల పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతోంది. నిందితుల వివరాలు;్ల %ూ%-1 తెలియని అపరాధి (పరాలరీలో ఉన్నాడు)్ల%ూ%-2 కలాలి అశోక్ గౌడ్ తండ్రి చంద్రయ్య, వయస్సు: 46 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: కుల వృత్తి, నివాసం ముదిమాణిక్యం, పుల్కల్ మండలం, సంగారెడ్డి జిల్లా. %ూ%-3 లింగన్నగారినారాయణమూర్తి గౌడ్. తండ్రి లింగయ్య, వయస్సు: 50 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: తాలెల్మ గ్రామం, అందోలు మండలం, సంగారెడ్డి జిల్లా. %ూ%-4 డొల్లూరి సాయిలు ఏ రాజు తండ్రి కిష్టయ్య, వయస్సు: 51 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, నివాసం గడిపెద్దాపురం గ్రామం, అల్లదుర్గం మండలం, మెదక్ జిల్లా. జిల్లా ప్రజలకు విజ్ఞప్తి:ఆల్ప్రాజోలం కలిపిన కల్లు స్లో పాయిజన్ వంటిది, అనేక మంది యువకులు/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడి, వివిధ రకాల నేరాలు చేయడం మరియు ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుంది. ఈ డ్రగ్ మహమ్మారి మత్తులో అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు, వారిని నమ్మిన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున యువత/విద్యార్థులు డ్రగ్స్/గంజాయి బారిన పడవద్దని సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ, %ు+-చీూదీ%, పోలీసులు తెలిపారు.జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా మీ పరిసర




ప్రాంతాలలో ఏదైనా అనుమానిత, రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినట్టైతే వెంటనే జిల్లా పోలీసులకు నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. సంఘవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి, డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడంలో మీవంతు పాత్ర ఉండాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ జిల్లా ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, జిన్నారం ఇన్స్పెక్టర్ నయీముద్దీన్ సిసియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర చేతిలో అంతర్జాలంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## ఉద్యోగం ఇచ్చే వ్యక్తి మనకు డబ్బులు ఇస్తాడు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతాడు? అత్యాశకు పోకుండా జాగ్రత్తగా ఉండాలి మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

**(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31** మెదక్ జిల్లా బ్యూరోఏదైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి లేదా సైబర్ క్రైమ్ గవర్నమెంట్ తెలంగాణ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.జిల్లా ఎస్.పి.డి..ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ....ఇటీవల మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన సైబర్ నేరాన్ని ప్రస్తావిస్తూ కే వై జెడ్ అనే వ్యక్తికి 7989564377 నుండి వాట్సాప్ యాప్ కాల్ వచ్చింది. వర్క్ ఫ్రమ్ హోం పార్ట్టైమ్ ఉద్యోగం ఉంది మీరు కేవలం గూగుల్ మ్యాప్ లో రివ్యూ ఇస్తే ప్రతి రివ్యూ కు 50/- రూపాయలు వస్తాయని చెపేను. అతను ఈ విదంగా రివ్యూ ఈవడం వలన మొదట 1450/- రూపాయలను పొందెను. ఒక లింక్ పంపారు మరియు అతను ఈ ప్రక్రియను చేస్తే టెలిగ్రామ్ యాప్ ద్వారా అతను మరిన్ని లాభాలను పొందగలగుతావు అని నమించెను, సూచనల ప్రకారం అతను 2000/- రూపాయలను క్రిపో గ్లోబే యాప్ లింక్ ద్వారా పంపాడు, అదే ప్రక్రియలో అతను పూర్తిగా రూ. 1,08,800.రూపాయలను పెట్టుబడిగా పెటేను. తరువాత, అతను లాభంతో పాటు తన పెట్టుబడిని వెనక్కి తీసుకోవాలనుకున్నాడు. అయితే, సైబర్ నేరగాడు మొదట పెట్టుబడి పెట్టిన మొత్తంలో 60% పంపితేనే అతని ఖాతా విడుదల చేయబడుతుందని తెలియజేశాడు, అప్పుడు ఫిర్యాదుదారుడు సైబర్ నేరానికి గురి ఆయనని గమనించి, అతను 1930కి కాల్ చేసి ఫిర్యాదు లేవనెత్తాడు. ఉద్యోగం ఇచ్చే వ్యక్తి మనకు డబ్బులు ఇస్తాడు కానీ మనల్ని డబ్బులు ఎందుకు అడుగుతారు ప్రజలు అది గమనించి అత్యాశకు పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్.పి. సూచించారు.జాగ్రత్త సూచనలు ఇవ్వకూడదుబ్యాంక్ ఖాతాల పాస్ వడ్స్ మరియు ఓటిపిలు ఎవరికి పడేతే వారికి ఇవ్వకుండా ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలి. ఫేస్బుక్ కాల్స్. ఫ్లాట్స్ డెబిట్ కార్డ్స్. హెడ్ కార్డ్స్. ఫ్రాడ్స్.. అడ్వాన్స్ అడ్వాన్స్ మెంట్. ఫ్రాడ్స్ లోన్. ఆప్. ఫ్రాడ్స్ కొరియర్ ఫ్రాడ్స్ ఉమెన్ డిపి ఛాంజింగ్ ఫ్రాడ్స్.పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సైబర్ మోసగాళ్ల ప్రముఖ లోన్ సంస్థల పేర్లతో లోన్స్ ఇస్తాం అని చెప్పి మోసాలు చేస్తున్నారు. లోన్ రావాలంటే ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ, ఇతర చార్జీల కింద అమౌంట్ పంపాలని చెప్పి డబ్బులు కాజేస్తారు.సైబర్ మోసగాళు ప్రభుత్వ పథకాల పేరుతో కాల్స్ చేసి మాయమాటలు చెప్పి డబ్బులు కాజేస్తున్నారు. నిజమైన ప్రభుత్వ ఉద్యోగులు మిమ్మల్ని డబ్బులు లేదా బ్యాంకు వివరాలు అడగరు.గుర్తు తెలియని వ్యక్తులు లోన్ ఇస్తాం అని చెప్తే నమ్మకండి, లోన్స్ కోసం బ్యాంక్స్ ని సంప్రదించండి.అలాంటి ఏ పీకే ఫైల్స్ మీ మొబైల్ కి వచ్చే కాల్స్ మరియు మెసేజెస్ ని సైబర్ మోసగాళ్లకు ఫార్వర్డ్ చేస్తాయిఅపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి. వాళ్ళు పంపిన ఎలాంటి యాప్స్ ఏ పీ కే ఫైల్స్) ఇన్స్టాల్ చెయ్యకండి. మీ బ్యాంకు వివరాలు మరియు ఓ.టి.పి ఎట్టి



పరిస్థితుల్లోనూ పంచుకోకండి. నందు ఎవరైన తెలియని వ్యక్తి నుండి గాని, తెలిసిన ఫోటో ఉన్న ప్రొఫైల్ నుండి గాని ఏ.పీ.కే . ఎక్స్ జెడ్ . ఈ ఫైల్ వస్తే వాటిని డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చెయ్యకండిఅన్అఫీషియల్ (అనధికార) సోర్లు, థర్డ్ పార్టీ యాప్ స్టోర్స్ నుంచి ఇన్స్టాల్ చేసుకునే యాప్స్ మాల్వేర్ స్పవేర్ ఉంటుంది, అవి మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ పాస్వర్డను దోచేస్తాయి.సైబర్ మోసగాళ్లు ప్రముఖ సంస్థల పేర్లతో కాల్స్ చేసి మీకు స్క్రాచ్ కార్డ్స్ వచ్చాయని, మా కంపెనీ ఆఫర్స్ ఇస్తుంది అని చెప్పి మోసాలు చేస్తున్నారు. ఏ సంస్థలు ఎలాంటి కాల్స్ చేయవని గుర్తుంచుకోండిసైబర్ క్రైమ్ ని డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైమ్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ పోలీస్ నందు రిపోర్ట్ చేయండినేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి

## జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక):** జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లాలోని ప్రజలందరు సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన చిట్ట చివరి కుటుంబం వరకు చేరేలా అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని ఆకాంక్షి%శీ%చారు.



## జిల్లా ప్రజలకు, పోలీసులకు శుభాకాంక్షలు తెలిపిన సీపీ

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక):** జిల్లా ప్రజలందరికీ, పోలీసులకు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని.. పోలీసుల సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నూతన ఆలోచనలతో యువత ముందడుగు వేయాలని తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆకాంక్షి%శీ%చారు.



# ప్రవేట్ హాస్పటల్ లకు దీటుగా ప్రభుత్వ హాస్పటల్ లో వైద్యం అందించాలి

## 6 నెలల ప్రసవాల రిజిస్టర్, రికార్డులు పరిశీలన నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు, కాంట్రాక్ట్ లపై ఆగ్రహం వ్యక్తం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 31**:ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా,మిర్యాలగూడ సమీపంలోని ఆళ్లగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ,మిర్యాలగూడ ప్రకాష్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆలగడప ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న ఔట్ పేషెంట్లు,పిహెచ్సి లో గత ఆరు నెలల్లో నిర్వహించిన ప్రసవాలు ,ఇన్ పేషెంట్లు ,మాత, శిశు మరణాల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆలగడప పిహెచ్ సిలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండడం,ఈ ప్రాంతం లో అనేకమంది ప్రజలు వీధి కుక్కల బారిన పడటం వంటి వాటిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మోయిన్ ,డిప్యూటీ డిఎంహెచ్వో గీతా వానిల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలు వీధి కుక్కల బారిన పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.ప్రసవాల రిజిస్టర్ ను ఆమె పరిశీలిస్తూ తక్కువ ప్రసవాలు కావడంపై ప్రశ్నించారు.బాగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ లాంటి ప్రాంతంలో మాత ,శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండడం, అదేవిధంగా ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్ఎంపీల వద్దకు వెళ్లడం బాధాకరమని అన్నారు.డిసెంబర్ నెలకు సంబంధించిన ప్రసవాల తేదీల రిజిస్టర్ ను పరిశీలించారు.ప్రసవాల శాతం తక్కువగా ఉండడం ఆమె గమనించారు.ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా మంచి సేవలు అందిస్తే ప్రజలు ప్రైవేట్ హాస్పటల్లకు ఎందుకు వెళతారని ప్రశ్నించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన రహదారిలో ఇరుకైన గదుల్లో నిర్వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ ఇంకా ఎందుకు నిర్మాణాన్ని చేపట్టలేదని ఈఈ ని,కాంట్రాక్టర్ ను ప్రశ్నించారు.తక్షణమే



యుపిహెచ్సి భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్.ఎస్.పి ఉపిహెచ్ సి నిర్మాణాలను తక్షణమే చేపట్టవలసిందిగా ఆదేశించారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీల సంఖ్య, అవుట్ పేషెంట్లు, సర్జరీలు, ఇన్ పేషెంట్లు తదితర అన్ని వివరాలను యుపిహెచ్సి డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గీతావాణి,ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఉన్నారు.

## ప్రజా వ్యతిరేకం- ప్రభుత్వాల తీరు

### - సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 31: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలననుసరిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ధ్వజమెత్తారు.మండల కేంద్రంలో మంగళవారం మండల కార్యదర్శి సైదులు అధ్యక్షతన పార్టీ కమిటీ సమావేశం జరిగింది. దీనికి ఆయన హాజరై మాట్లాడుతూ..కేంద్రం సనాతన ధర్మం పేరుతో మతోన్మాదం రెచ్చగొడుతూ ప్రజా సంక్షేమం మరిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు .కార్యక్రమంలోగునిగంటి రాజన్న, బాబు గౌడ్,పుల్లన్న,నరసన్న,ఉప్పలయ్య, ఎల్లయ్య, వీరయ్య,యాకాంతం, వెంకన్న,శీను, కొమురయ్య పాల్గొన్నారు.

## పరమేశ్వర్ రెడ్డిని కలిసిన రామంతాపూర్ కురుమ సంఘం నాయకులు,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని రామంతాపూర్ కురుమ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. రామంతాపూర్ కురుమ సంఘం ,బీరప్ప దేవాలయ కమిటీ ,ఎల్లమ్మ దేవాలయ కమిటీ ,రామంతాపూర్ కురుమ యూత్ నూతన కమిటీలు నియామకం ఇటీవల జరిగింది. దీంతో ఆయా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా మంగళవారం పరమేశ్వర్ రెడ్డిని కలిశారు.ఈ కార్యక్రమం లో రావుల జంగయ్య రేవు కృష్ణ,శగా శ్రీధర్ ,బండ అంజయ్య శగా శ్రీనివాస్ శగా రవీందర్ కవిడే శ్రీశైలం బాలం బిక్షపతి ,రేవు పరంధామ ,రేవు బీరప్ప కంకల్లా వెంకటేష్ ,కవిడే యాదయ్య , శ్రీధర్ ,బలం శ్రీనివాస్ ,రావుల మహేష్ పాల్గొన్నారు



## భవన నిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**చిన్నకోడూరు/సిద్దిపేట, డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక):** భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం (2025) క్యాలెండర్ ను చిన్నకోడూర్ మండల కేంద్రంలో మంగళవారం తహసిల్దార్ జయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు నారాయణ మాట్లాడుతూ మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. కార్మిక సంఘం లీగల్ అడ్వైజర్ కార్మిక చట్టాలను అమలు చేసే అధికారుల తీరు మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుత ఐలయ్య, జేరిపోతుల శంకరయ్య, మహంకాళి ఎల్లం, పోతరాజు రమేష్, బోనాల లింగము, బత్తుల రమేష్, కొలుపుల రాజు, భూమయ్య, శ్రీనివాస్, చిన్న మల్లయ్య, రా గీరు కనకయ్య, రమేష్, తిరుపతి,



పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో ఘనంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 1 జనవరి ..** జడ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో అట్టహాసంగా బాణ సంచాలతో భారీ కేకులతో అభిమాన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. జడ్చర్ల నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వం అమలుపరిచిన అభివృద్ధి పథకాల అమలులో తనదైన శైలి తో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజల కోసమే పాటుపడుతూ నవాబుపేట మండల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ కార్యకర్తల అభివృద్ధికై పాటుపడుతూ ఉన్న తమ అభిమాన నాయకుడు మళ్లీమళ్లీ మాకు ఎమ్మెల్యేగా రావాలని తమరి ఆకాంక్ష అంటూ జిల్లా మండల గ్రామ నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తమ ఆదరాభిమానాలతో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల గ్రామస్థాయి నాయకులతోపాటు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్మదినం వేడుకలు

**హుజురాబాద్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)**మంగళవారం రోజు హైదరాబాద్ లో ప్రణవ్ బాబు నివాసం లో పార్టీ ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు పుట్టినరోజు సందర్భంగా ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ని%శీ%డు మనుసు తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిషాల పరమేశ్వర్ ,గోలి





కిరణ్,ఎడ్ల కిషన్ రెడ్డి మూడేత్తుల మలేష్,ఎండీ లాల్ ,ఎండీ సలీం హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు, భరోసా

### ఎలాంటి వేధింపులకు గురయ్యే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి, మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31** మెదక్ జిల్లా బ్యూరో మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలి.షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్మహిళలు మౌనం వీడి, నిర్భయంగా ముందుకు రండి, వేధింపుల నుండి బయటపడండి.ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.మెదక్ షీటీమ్స్ డిసెంబర్ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలుజిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజర్స్ పట్టుకొని 03 ఎఫ్ ఐ ఆర్ కేసులు నమోదు చేయడం జరిగినది. రెడ్ హాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 05 మందిని, మెదక్ సబ్ డివిజన్ లో 08 మంది మొత్తం 13 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.హాట్స్పాట్ 115షీ టీమ్స్ బృందాలు 159 సార్లు హాట్స్పాట్ సందర్శించి 20 అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది మెదక్ జిల్లాలో మెదక్, తూప్రాన్ డివిజన్ల వారీగా షీ టీమ్స్ మెదక్




జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, డ్రగ్స్ మత్తు పదార్థాల అనర్దాలపై అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మెదక్ డివిజన్ షీ టీమ్స్ (58) హాట్స్పాట్, (96) సార్లు సందర్శించడం జరిగింది మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. తూప్రాన్ డివిజన్ షీ టీమ్స్ (57) హాట్స్పాట్, (63) సార్లు సందర్శించడం జరిగింది, మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా ఎస్.పి .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ... షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీటీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన పిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీటీమ్ కంప్లైంట్ %ూ=% కోడ్ స్కానింగ్ పోస్టర్స్ ను జిల్లాలో బస్ లలో, బస్ స్టాండ్ లలో, సినిమా హల్ లు, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్ ను కలిగి ఉండాలని తమ ఫోన్ తో పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా గవర్నమెంట్ తెలంగాణ పోలీస్ అనే లింక్ వస్తుంది దీనిని క్లిక్ .చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు, లొకేషన్ తదితర వివరాలను పూరించి ఫిర్యాదు చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీటీమ్ సాఫ్టువేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటి కప్పుడు ఆన్లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆలొకేషన్ కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లొకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963, 6303923823 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 , లకు ఫోన్ చేసినచో మరియు ( షీ టీమ్ మెదక్ జిల్లా ఫేస్ బుక్, మెయిల్ షీ టీం మెదక్ డిస్ట్రిక్ట్ జిమెయిల్ డాట్ కాం (ట్విట్టర్, మహిళా షీ టీం కి) పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు




పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్లల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్.పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి మరియు మెదక్ డి.ఎస్.పి.ప్రసన్న కుమార్ ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుంది. షీటీమ్ సిబ్బంది లక్ష్మి ఐఏఎస్ రుక్సానా ఐ ఏ ఎస్ కానిస్టేబుళ్లు ప్రమీల , విజయ్, స్వరూపలు వారి వారి డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుంది.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

### జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు.. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.,

**సిరిసిల్ల, డిసెంబర్ 31,(తెలంగాణ పత్రిక)** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని, మండలంలోని సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతవైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకుల సందర్బంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల సూచనలు నిబంధనలు....? డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.? డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం. ? మద్యం మత్తులో వాహనాలు నడవడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ? ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.? ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ? న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు



విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.? మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.? బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

### వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెళ్లిరోజు జరిపిన మండల నాయకులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి 31.** నవాబుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తులసి రామ్ నాయక్ 48వ పెళ్లిరోజును నవాబుపేట మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి తులసి రామ్ నాయక్ కు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల నాయకుల జిల్లా నాయకుల సమక్షంలో అది కూడా మార్కెట్ కమిటీకి వైస్ చైర్మన్ అయ్యాక నా పెళ్లి రోజు జరిపిశుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ హరి లింగం కు అలాగే మండలం నాయకులు రామచంద్రయ్యకు మండల కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాడని ఆయన మాటల్లో తెలియజేశారు.

# జిల్లాలో డ్రగ్స్ సరఫరాను,వినియోగాన్ని అంతం చెయ్యాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక):** రోడ్డు ప్రయాణాలు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగ నిషేధంపై అన్ని శాఖలు సమన్వయంతో అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగం నివారణకు సంబంధిత పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంతం చెయ్యాలని.. ముఖ్యంగా ఏక్కడినుండి రవాణా అవుతుందో అన్వేసించాలని పోలిస్ అదికారులకు తెలిపారు. అంగన్వాడీ లలో మదర్స్ కమిటిలలో డ్రగ్స్ బారిన పడితే పిల్లలు ప్రవర్తించే తీరును తెలుపుతు పిల్లలు ప్రవర్తనలో తేడా వస్తే వెంటనే అధికారుల దృష్టి కి తెచ్చేలా సమావేశాలు నిర్వహించాలని డీడబ్ల్యూవో అదికారులకు తెలిపారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో నిర్వహించే బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల ముందు డ్రాపౌట్ విద్యార్థులు



మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రహదారుల డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు, రద్దీ ప్రాంతాల్లో బస్సులు, ఇతర వాహనాలను ఆపడం లేదా పార్కింగ్ చేయడం వంటివి, ఆటో, లారి మరియు ఇతర వాహనాల యూనియన్లు మీటింగ్ లు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ, పోలిస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈఈ బి.మనోహర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి, ఎసిపి మధు, జిల్లా వైద్యాధికారి డా. పల్వన్ కుమార్, ఎన్.హెచ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

### -కష్టపడి చదివి పదవతరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 31:**పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థినులు కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళ వారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి సెక్షన్ ఈ-3 ఈ 1 లకు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.10వ తరగతి ఈ -3 సెక్షన్లో గణితం పై ముఖ్యంగా సంభావ్యత పై విద్యార్థినులను ప్రశ్న ,జవాబులు అడగడమే కాకుండా, బోర్డుపై లెక్కలను వేసి సమాధానాలను రాబట్టారు. మీకు ఏ సబ్జెక్టు అంటే ఇష్టం? ఏ టీచర్ ఇష్టం ?ఎంతమంది హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారని? పాఠశాలలో విద్యాబోధన ఎలా ఉందని? భోజనం ఎలా ఉందని? తదితర వివరాలన్నింటిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాల వంటగదిని తనిఖీ చేశారు.వంటగదిలోకి ,బల్లులు,పురుగులు వంటివి





రాకుండా కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని హెడ్మాస్టర్ విజయ్ కుమారిని ఆదేశించారు.అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్లో ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఈ సందర్భంగా ఆమె విద్యార్తినిలతో మాట్లాడుతూ బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, పదవ తరగతి అన్నింటికి పునాది వంటిదని చెప్పారు. సమయం వృధా చేసుకోకుండా అన్ని అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ తో ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య, విద్యా బోధన, భోజనం ,ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి ,మండల విద్యాశాఖ అధికారి లవూరి బాలు,తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పంచాయతీల ఉద్యోగుల సంఘం

**కుకునూరుపల్లి, డిసెంబర్31,(తెలంగాణ పత్రిక):**రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీధర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు గత పదేళ్ల కాలంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు తీవ్ర నిరాదరణకు గురయ్యారన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే సామాజిక అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు. 51జీవోతో పంచాయతీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం చేపట్టే ఏ కార్యక్రమం అయినా ప్రజల్లోకి బలంగా వెళ్లడంలో తమ పాత్రే కీలకం అని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తమను కనీసం మనుషులుగా గుర్తించడంలో నాటి పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో



కూడా కరోనా మహమ్మారికి భయపడుతూ సేవ చేసి ఎంతోమంది సఫాయి కార్మికులు ప్రాణాలు కూడా వదిలిన సంఘటనలు ఉన్నాయని ఆయన గుర్తు చేసారు. కనీసం తమకు ఆరోగ్య, ఉద్యోగ భద్రత కల్పించడంలో కూడా ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆయన అన్నారు. ప్రజాప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే, కులగనన వంటి అంశాలు, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండో వసంతంలోకి అడుగుపెట్టిన సందర్బంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో పంచాయతీ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ, సంతోషాలతో ఉండాలని శ్రీధర్ యాదవ్ ఆకాంక్షించారు.

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్

**తెలంగాణ పత్రిక,వేములపల్లి డిసెంబర్ 31:**వేములపల్లి మండలం,ఆమనగల్లు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రతి ఒక్కరి జీవితంలో ఈ కొత్త సంవత్సరం సరికొత్తగా ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవన ప్రయాణం ఆనందంగా సాగాలని, సరికొత్త గమ్యాలను చేరుకుని మరిన్నీ విజయాలు సాధించాలని మండల, గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏడాది ప్రజలకు అన్ని విధాలుగా మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఎన్నో ఆశలను,ఆశయాలను మోసుకొస్తున్న కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రతి కుటుంబానికి కుటుంబసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కొత్త ఏడాదిలో నూతన ఉత్సాహంతో అభివృద్ధి,



సంక్షేమంలో మరింత ముందుకు సాగుతూ గ్రామంలో యువత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు కన్న కలలు సహకారం చేయాలని అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు.

# సిరిసిల్ల పట్టణంలోని నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను పట్టుకొన్న సిరిసిల్ల పట్టణ ,టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**సిరిసిల్ల, డిసెంబర్ 31,(తెలంగాణ పత్రిక)** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠాను పట్టుకొన్న సిరిసిల్ల పట్టణ ,టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రోజున05 గురు నిందుతులు అరెస్ట్,వివిధ రకాల నకిలీ డాక్యుమెంట్లు, స్టాంప్ లు, సెల్ ఫోన్లు,డాక్యుమెంట్లు తయారీ చేసే సామగ్రి స్వాధీనం.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివారలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.నిందుతుల వివరాలు:1.సిరిపురం చంద్ర మౌళి, తండ్రి: రాజయ్య, 61%ఎ%,వృత్తి: రిటైర్డ్ టీచర్,గాంధీనగర్, సిరిసిల్ల. 2.పోలు ప్రకాష్, తండ్రి: లక్ష్మి రాజాం, 55%ఎ%,వృత్తి: ప్రింటింగ్ వర్క్ , సాయినగర్, సిరిసిల్ల. 3.బొద్దు శివాజీఏ శివ తండ్రి: ఎల్లయ్య, 43%ఎ%, వృత్తి: డాక్యుమెంట్ రైటర్, %తీ/శీ% శివనగర్ సిరిసిల్ల,4.చిలుక బాబు తండ్రి: లక్ష్మీనారాయణ, 45%ఎ%,వృత్తి: వ్యవసాయం,%తీ/శీ% అనంతపల్లి గ్రామం,చందుర్తి మండలం. 5.బిట్ల విష్ణు అడ్వకేట్.6 శిలం రాజేష్, తండ్రి : వెంకటనర్సయ్య.(పరారీలో ఉన్నాడు.)ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ%శొ%ఇటీవల కాలంలో నకిలీ సూరిటీ సర్టిఫికెట్ పెట్టుకొని రిమాండ్ అయిన కేసులో బెయిల్ వచ్చేలా చేయగా దానిపై విచారణ చేయగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గాంధీనగర్ కి చెందిన సిరిపురం చంద్రమౌళి రిటైర్డ్ టీచర్ కొన్ని నకిలీ స్టాంపులు ( %ఎతీశీ% బోయినపల్లి, సివిల్ అసిస్టెంట్ సర్జన్,గ్రామ పంచాయతీ సెక్రటరీ పేరుతో ,కొంత మంది %జఅజూ% ల %వీఎ%.. ) పేరుతో ప్రభుత్వ ఆఫీసుల నుండి జారీ చేసే సర్టిఫికెట్లు,కోర్టులో బెయిల్ కొరకు సూరిటీగా ఇచ్చే ప్రాపర్టీ వాల్యుయేషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ ఆఫీసుల నుండి ఇచ్చే %ఖస్త్రవ% సర్టిఫికెట్లు, ప్రభుత్వ స్కూళ్లలో నుండి ఇచ్చే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు,ఆసుపత్రుల నుండే ఇచ్చే వివిద మెడికల్ సర్టిఫికెట్లు,కల్యాణ లక్ష్మి పొందడానికి నకిలీ అర్హత పత్రాలు, విఐపి లు ఇచ్చే లెటర్ ప్యాడ్ లు,అర్హత లేని వారికి మరియు సంబంధిత పత్రాలను సమర్పించలేని వారికి పై ఆఫీసులలో నుండి సర్టిఫికెట్లు పొందలేని వారికి నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసి వాటిని సంబదిత ప్రభుత్వ ఆఫీసులలో సమర్పించి ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్నరాని తెలియగ చంద్ర మౌళి ని అదుపులోకి తీసుకని విచారించగా ప్రకాష్, శివాజీ,రాజేష్ సహకరిస్తున్నారని,చందుర్తి మండలం,ఆనంతపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ వీరి వద్ద నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ పొంది లబ్ది పొందారని,విష్ణు అనే వ్యక్తి వీరి వద్ద నకిలీ వాల్యువేషన్ సర్టిఫికెట్ తీసుకొని ఇతరులకు ఇవ్వడం జరిగిందన్నారు.ఇట్టి కేసుపై లోతుగా విచారం చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పై నిందుతులలో 05గురిని ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.నిందితుల వద్ద నుండి స్వాదీన పరుచుకొన్న వాటి వివరాలు:06 స్టాంపులు (%+ూఎ జీ= జూూాజు+జు, వీూూూ×ూూ, ఞ×ూ. జీూ+×ూూ% స్టాంప్ (1),%జ×ఎ×ూ ాూూ×ూూాచీ ాఖ=+జూచీ, ఞ×ూ నూూ–



ా×ూూూ ా×=జ×ూూూ, 505301, =ూజీూచీచీూ ా×=జ×ూూూ ఞ×ూ% స్టాంప్(1), %ూనూ×ూఞూ= దీూ×చీూూూ×% స్టాంప్ (1), %+జ్ఞజుజుఞ ఎజూాఞ వీూూ– ఎజు=, +ూఎ ఎ×+ఎ ాజనూూ ఖూ=ఖుూూ, ఞ×ూ: జీూ+×ుహ్ూూ% స్టాంప్ (1), %+జ్ఞజుజుఞ ఎజూాఞ వీూూ– ఎజు=, +ూఎ ఎ×+ఎ ాజనూూ వీజుూూూ× , ఞ×ూ: జీూ+×ుహ్ూూ% స్టాంప్ (1)%రి%, నకిలీ డాక్యుమెంట్ లు%ళి%1సిరిసిల్ల %ఖష్ణుంఅఖుతీ% స్టాంపులు కలిగిన కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం, (2). %దీశీఅఅజూఖశ్రీశ్రీఅ ఖష్ణుంఅఖుతీ% స్టాంపులు,ఇంటి విలువ గల ధృవీకరణ పత్రాలు కాలివి మొత్తం 11%రి% ,పెన్నులు(6), భూతద్దం(1), సెల్ ఫోన్ లు (4) స్టాంప్ పాడ్స్(2),పాలీ స్టాంపర్ స్టాంపులు తయారు చేసే మిషన్ (1), స్టాంపు ముట్టీలు (31), రెండు వైపుల అంటించే స్టాంప్ షీట్లు (2),సిలికాన్ షీట్ (1),ఒక స్టాంప్ సొల్యూషన్ కెమికల్ గల నలుపు రంగు డబ్బా.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, టాస్క్‌ఫోర్స్ సి.ఐ సదన్ కుమార్,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనెకుమార్



**కొండపాక, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక):**కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎల్తూరి రాజుకు మంగళవారం కొండపాక మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నూనెకుమార్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన ఎల్తూరి రాజు గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోగా ఆర్థికపరమైన ఇబ్బందులతో ఉన్న సమాచారాన్ని వారి కుటుంబ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో 60,000 రూపాయలను మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుడైన ఎల్తూరి రాజుకు మంజూరైన చెక్కును అందించడం జరిగిందని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఆరోగ్య పరంగా ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అండగా ఉంటామని, ఈ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ విభాగ అధ్యక్షులు పల్లె బాబు, మైనార్టీ నాయకులు ఎండి ముగ్దుమ్, సీనియర్ నాయకులు మెరుగు నాగరాజు, అంజి ముదిరాజ్, తలారి ప్రేమ్చంద్, మెరుగు శ్రీనివాస్, పంబాల నరసింహులు, ఆత్మూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని వార్తలు రాసిన మమ్మల్ని ఆపేది ఎవరు. అధికారులకు చరావాని ద్వారా తెలియజేసిన పట్టింపు లేదు

- రోజు రోజుకు పెరుగుతున్న మట్టి అక్రమ రవాణా
- దీనికి అడ్డుకట్ట వేసేది ఎవరు
- పలుమాల్రు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు- మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు- ప్రభుత్వ భూమి అన్యాక్రంతమైపోతుంది
- దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉంది- దళారులకు కొమ్ముకాస్తున్న అధికారులు- ఇప్పటికైనా అక్రమ మట్టి రవాణాను ఆపేయాలని పలు గ్రామాల రైతులు వేడుకుంటున్నారు- లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక** ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని తార్ధాన్ పల్లి గొంగులూరు. న్యూ ఒన్నపూర్ శివంపేట. సుల్తాన్పూర్. సారా పల్లి తదితర గ్రామాల నుండి రాత్రి వేళల్లో ప్రభుత్వ భూమిలో నుంచి తమ స్వార్థ ప్రయోజనాల కోసం సంగారెడ్డి. ఎమ్మెన్నార్ ఆసుపత్రి పక్కనగల ఇటుక బట్టీలకు రాత్రి వేళల్లో సుమారు 50 నుండి 90 దంపర్ల ద్వారా మట్టిని సరఫరా చేస్తున్నారు ఒక్కొక్క డంపర్ కు సుమారు 8 వేల నుండి పదివేల వరకు విక్రయించి ఇక్కడి దళారులు అనునిత్యం లక్షల రూపాయలను సంపాదిస్తున్నారు ఇదేంటని ఎవరైనా విలేకరి ప్రశ్నిస్తే నీవు ఎవరవు మా బండ్లను ఆపే అర్హత లేదు మీరు ఎక్కువ మాట్లాడితే అదే డంపర్లా టైర్ల కింద వేసి తొక్కిస్తాం అధికారులకు మమ్ముళ్ళు ఇస్తున్నాం వల్లే అపరు అంటూ విలేకరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కానీ వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది గతంలో ఎన్నిసార్లు ఇట్టి అక్రమ రవాణా మట్టి గురించి రాసిన ఏ ఒక్క అధికారి స్పందించిన పాపా నా పోలేదు వీరు నడిపే వ్యాపారం వెనుక ఉన్నతాధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయి తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమా మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు ఈ వ్యాపారం ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయే ప్రమాదం లేకపోలేదన్నారు కావున చుట్టుపక్కల గ్రామ ప్రజలు బోరు బావులపై ఆధారపడి తమ బోరు బావుల వద్ద వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నామని వారు అన్నారు కావున ప్రభుత్వ భూమిలో నుండి అధిక లోతుతో మట్టి తీయడం వల్ల పక్కనే ఉన్న తమ బోరు బావు లలో ఉన్న నీరు అడుగంటిపోయి కనీసం రోజుకు రెండు ఎకరాల పాటు పారే నీరు ఇప్పుడు కేవలం ఆరా ఎకరం కూడా పారాడం లేదని చుట్టుపక్కల గ్రామాల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ జరిగే అక్రమ మట్టి రవాణా ఆపివేసి ఇక్కడున్న చుట్టుపక్కల గ్రామాల. రైతులను ఆదుకోవాలని వారు జిల్లా కలెక్టర్ కు పదేపదే కోరుతున్నారు పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇక్కడి రైతులకు ఆత్మ హత్తే శరణ్యమని వారు లబోది బో మంటున్నారు కావున ఇప్పటికైనా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి స్పందించి తమకు న్యాయం చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు

## పీ ఆర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్

# జిల్లా అధ్యక్షునిగా బ్రహ్మం





**నంగునూరు/సిద్దిపేట, డిసెంబర్ 31(తెలంగాణ పత్రిక):**పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నికలు మంగళవారం సిద్దిపేటలో జరిగాయి. సిద్దిపేటలోని జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెంకట్రాచార్యుడి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షునిగా మూటకోడూరు బ్రహ్మం (డిప్యూటీ ఈ ఈ, పంచాయితీ రాజ్), ప్రధాన కార్యదర్శిగా ఏ రామకృష్ణారెడ్డి (ఏఈఈ, తొగుట), ఉపాధ్యక్షులుగా కె తిరుపతిరెడ్డి(ఏ ఈ కొండపాక), రిజ్వాన్ (ఏ ఈ ఈ, దుబ్బాక), కోశాధికారిగా సమ్మయ్య (ఏ ఈ, బెజ్జంకి), సంయుక్త కార్యదర్శులుగా సౌమ్య(ఏ ఈ ఈ, సిద్దిపేట రూరల్), అశ్విన్ సింగ్ (ఏటిఓ, గజ్వేల్), కార్యవర్గ సభ్యులుగా ఎన్.వెంకట్ (ఏ ఈ ఈ సిద్దిపేట), శివకుమార్ (ఏఈఈ, చేర్యాల) ఎన్నికయ్యారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా వాహనాలు అందజేయాలి

- రుణ సదుపాయం కల్పించాలి
- మామిడాలలో సిఐటియు జెండా ఆవిష్కరణ
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య






**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక):**భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఉచితంగా వాహనాలు ఇవ్వాలని, రుణ సదుపాయం కల్పించాలని, సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జెండాను ములుగు మండల పరిధిలోని మామిడాల గ్రామంలో ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు దేశవ్యాప్తంగా పోరాటం చేసిన ఫలితంగా 1995లో భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం వచ్చిందని దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ రంగానికి భారం పడకుండా నిర్మాణరంగం సెస్ రూపంలో వసూలు చేసిన డబ్బులను నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఖర్చు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3500 కోట్ల రూపాయల డబ్బులు ఉన్నాయని అన్నారు. గతంలో ఆర్టీసీ, ఇతర రంగాలకు వినియోగించడం జరిగిందని, అలాకాకుండా భవన నిర్మాణ కార్మికులకు మరిన్ని సంక్షేమ పథకాలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పదివేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని కార్మిక శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి ఇన్సూరెన్స్ కట్టించాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకున్న వారికి సంక్షేమ పథకాలు బకాయి పడినవి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ అవసరాల పేరుతో కార్మికులను వేధింపులకు గురి చేయవద్దని కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని అన్నారు. కార్మికులందరికీ స్థానికంగా ఉపాధి కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్థానిక మేస్త్రీలు, కూలీలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, చైర్మన్ పోచయ్య, సిఐటియు నాయకులు వెంకట చారి, దశరథ్, నగేష్, మల్లేష్ భవన నిర్మాణ కార్మికులు గణేష్, రమేష్, రఘుపతి, బిక్షపతి, కృష్ణ, తిరుపతి, నాగులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం

**పదవి విరమణ పొందుతున్న బి మల్లప్ప ఐఏఎస్ మరియు . ఏమ్మానుయాల్ కి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్**







**(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31** మెదక్ జిల్లా బ్యూరో ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్.పి.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ.. 1984 లో మల్లప్ప గారు పోలీసు శాఖలో పోలీసు కానిస్టేబుల్ నియామకమై, 40 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని, వారందించిన సేవలకు రాష్ట్రా ప్రభుత్వం సేవాపతకం తో సత్కరించింది. అదవిధంగా వారు చాలా కాష్ రివార్డ్స్ అందుకోవడం జరిగింది. సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతి పొంది ఐఏఎస్ గా ఈ రోజు పదవి విరమణ చేస్తున్నారని అన్నారు. ఆదేవిదంగా ఏ రోజు పదవి విరమణ పొందుతున్న ఎమ్మానుయాల్ గారు 1989 లో పోలీస్ శాఖ లో పోలీస్ కానిస్టేబుల్ గా నియమకమై 35 సంవత్సరాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని, వారందించిన సేవలకు రాష్ట్రా ప్రభుత్వం సేవా పతకంతో సత్కరించింది. అదె విధంగా వారు చాలా కాష్ రివార్డ్స్ అందుకోవడం జరిగింది. సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతి హెడ్ కానిస్టేబుల్ ఈ రోజు పదవి విరమణ చేస్తున్నారని అన్నారు.వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారురి టైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ .ఎస్.మహేందర్ ఎస్.బి.సిఐ. సందీప్ రెడ్డి సూపరింటెండెంట్ వలియా సూపరింటెండెంట్ శ్రీమతి. అనురాధ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- ఓబిసి నేత అంసోల్ లక్ష్మణ్




**దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్31 (తెలంగాణ పత్రిక):**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ నుపార్లమెంటులో అవమాన పరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని నేషనల్ ఒబిసి మోర్చా కేంద్ర నాయకులు అంసోల్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.అమిత్ షా రాజీనామా చేయాలని, కులగణన చేపట్టాలని, ఇవియం లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా జరిగిన భారత్ బంద్ నిరసనలో భాగంగా మంగళవారం ట్యాంక్ బండ్ అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్, పూలే లె బహుజనులకు నిజమైన దేవుళ్ళన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారత్ ముక్తి మోర్చా నాయకులు రవింద్ర మాలీ, డాక్టర్ కుమార్, అన్సార్, న్యాయవాది షాయపుల్లా, రవితేజ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత సేవలందిస్తాం....

- నూతన సంవత్సర శుభాకాంక్షలు
- టి డి ఎస్ ఏ అధ్యక్షులు బాలసాని మణిదీప్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్–31 (తెలంగాణ పత్రిక) :** నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు మరింత అందుబాటులో ఉండి సేవలందిస్తామని టీడీఎస్ఎ అధ్యక్షులు మణిదీప్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ దంత వైద్య విద్యార్థులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ 2024 లో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి విజయాలు సాధించామని, దంత వైద్య విద్యార్థులకు అండగా ఉంటూ ప్రజలకు సైతం దంతవైద్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నూతన సంవత్సరంలో మరిన్ని కార్యక్రమాలతో ఉత్సాహంగా పనిచేస్తామని తెలిపారు. తనకు అండగా ఉంటూ అసోసియేషన్లో ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ 2025 ని "స్మైల్ తెలంగాణ" అనే నినాదంతో ముందుకు సాగుతూ టీడీఎస్ ఏ ను మరింత బలోపేతం చేసేందుకు పనిచేస్తామని తెలియజేశారు.

# రోడ్డు భవనాల శాఖ మంత్రిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్

డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంరోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డినీ వారి నివాసం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గం లో రహదారులు,బ్రిడ్జి ల నిర్మాణం కోసం 44 కోట్లకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.గోవింద్ పల్లి బ్రిడ్జి,నరసింగాపూర్ బ్రిడ్జి,హనుమాజీ పెట్ ,లచ్చుక్క పెట్,సంఘం పల్లి బ్రిడ్జి లు మరియు ఇతర రహదారులు నిర్మాణం కోసం 44 కోట్ల నిధుల మంజూరుకు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి.వచ్చే బడ్జెట్ లో ప్రతిపాధనలు ప్రవేశపెట్టి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు.



# అన్ని వర్గాల సంక్షేమమే ఆయన లక్ష్యం..

**-ఫరీదుద్దీన్ అభిమాన సంఘం నాయకులు బి జి సందీప్**

**-అన్ని వర్గాల సంక్షేమమే ఆయన లక్ష్యంగా రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగించినటువంటి మహానేత మాజీ మంత్రి వర్యులు మహమ్మద్ -- ఫరిద్దీన్ గారి మూడవ వర్ధంతి జరుపుకోవడం బాధగా ఉందని అభిమాన సంఘం నాయకులు బీజీ సందీప్ అన్నారు**

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 31)మాజీ మంత్రి స్వర్గీయ ఫరీదుద్దీన్ మూడవ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఆయన మంత్రిగా చేసినటువంటి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని అన్నారు. ఎవరు ఏ సమస్య తీసుకొని ఆయన వద్దకు వెళ్లిన దాన్ని పరిష్కరించి వారిని సంతోషంగా ఇంటికి పంపించే సహృదయం ఆయనదని అన్నారు. పార్టీలకు అతీతంగా ఎల్లవేళలా జహీరాబాద్ సంక్షేమం కోసం కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ నిజాం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గోవర్ధన్ సమి నవీద్ అతిక్ మోసిన్ శివ వెంకట్ రెహమాన్ మోయిన్ అమ్జాద్ తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో వృధాగా రోడ్లపై ప్రవహిస్తున్న నీరు

**-ఎం సిపిఐ( యు ) నాయకులు.**

నర్సంపేటడిసెంబర్31(తెలంగాణపత్రికప్రతినిధి)వృధాగాపోతున్ననీటినిచూపెడుతున్నఎంసిపిఐ(యు)నాయకులు.కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజల కు నీటి పంపిణీ కోసం వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోవడంతో, నర్సంపేట మండలం ,మాదన్నపేట గ్రామంలో రోడ్లపై నీరు వృధాగా ప్రవహిస్తూ ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా మారిందని, ఎం సిపిఐ (యు) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. 31-12-2024 రోజున మాదన్నపేట గ్రామంలో లీకేజీ వల్ల వృధాగా పోతున్న నీటిని నాయకులతో కలిసి పరిశీలించారు .ఈ పైప్ లైన్లు లీకేజ్ అయిన కూడా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని, నీరు వృధాగా పోతున్న కూడా పట్టించుకోవడం లేదన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని, ఆ భారం నేడు ప్రజలపై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నీటి వనరులు తగ్గుతున్న



క్రమంలో, ఉన్న నీటిని కాపాడే ప్రయత్నం అధికారులు చేయకపోవడం శో చనీయమన్నారు. పైప్ లైన్లో లీకేజీని అరికట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, కేశెట్టి సూరయ్య పాల్గొన్నారు.

# దళిత ఉపాధ్యాయుడు పై దాడి హేయమైన చర్య

**-తుక్కుగూడ ఘటనపై నల్లగొండలో నిరసన**

**-పాలడుగు నాగార్జున కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 31:కులం,మతం, భక్తి ముసుగులో మతోన్మాద శక్తులు మూక దాడులకు పాల్పడుతున్నారని ఇలాంటి దాడులను సామాజిక ప్రజాసంఘాలు, ప్రజాతంత్ర వాదులు ఖండించడంతోపాటు ప్రతిఘటించాలని కులవివక్ష వ్యతిరక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున కోరారు.కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ సుభాష విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పే గురువులను పూజింపాల్సింది పోయి తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు దళితుడు రాములు పైన దాడీ చేసి అవమానపరిచి అందరి కాళ్లు మొక్కించుకోవడం హేయమైన చర్యలు అన్నారు. దాడి చేసిన వారందరిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలిన్నారు.రాష్ట్రంలో దళితులపైన రోజురోజుకి దాడులు దౌర్జన్యం పెరిగి పోతున్నాయని అన్నారు. స్వయంగా కేంద్ర హొం మంత్రి అమితాషా డాక్టర్..బాబా సాహెబ్ అంబేద్కర్ ను



అవమానపరిచిన తర్వాత మతోన్మాద దాడులు పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృట్టం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపక లాక్ష్మినారాయణ, కెవిపిస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా, బొల్లు రవీందర్, ఎంవియన్ ట్రస్ట్ కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి,గీత సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న నాయకులు నాలుపరాజు సైదులు, మన్నెం బిక్షంసీఐటీయూ నాయకులు అవుటా రవీందర్, ఉప్పుల గోపాల్ పిఎన్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి,డిసెంబర్ 31(తెలంగాణ పత్రిక):2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం రొజు వారు మాట్లాడుతూ 2025 లో ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధిని సాధించి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి 2025 చెరగని ముద్రగా చరిత్రలో నిలవాలని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా 2025లో ముందుకు సాగుతామని



తెలిపారు. 2025 లో ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించాలని, కోరుకున్నారు.

# గురిజాల కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షులుగా డక్క సంపత్ ఏకగ్రీవంగా ఎన్నిక

**-ఉపాధ్యక్షులుగా పంగ నారాయణ**

నర్సంపేట డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

నర్సంపేట మండలం గురిజాల గ్రామ కాకతీయ ఆటో యూనియన్ నూతన అధ్యక్షులుగా డక్క సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎలక్షన్ లో అధ్యక్షులుగా డక్క సంపత్, ఉపాధ్యక్షులుగా పంగ నారాయణను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డక్క సంపత్ మాట్లాడుతూ...ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు సంపత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటో యూనియన్ సంక్షేమం కోసం,



అభివృద్ధి కోసం పాటు పడుతానని ఆయన అన్నారు.



# వేములవాడ పట్టణంలో మరికొద్ది క్షణాల్లో పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

**-వేములవాడ, పట్టణంలో వాహనాల తనిఖీలు**

వేములవాడ, డిసెంబర్ 31తెలంగాణ దినపత్రిక ఈరోజు డిసెంబర్ 31 వేడుకల సందర్భంగా వేములవాడలో పోలీసులు భారీ బందోబస్తు ప్రజలు రోడ్ల పైకి వచ్చి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవద్దు, డిజే లు నిషేధం...ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చట్ట పరంగా చర్యలు తప్పవు, నిరంతరం పోలీసులు గస్తీ ఉంటుంది... పిల్లలను రోడ్ల పైకి రాకుండా తల్లిదండ్రులు చూసుకోవాలి - వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్




# కేసముద్రం-నెక్కొండ కు బస్సులు నడపాలి.

**-తొర్రూరు'డిఎం'కు వినతి పత్రం అందజేత.**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 31: తొర్రూర్ నుంచి ఇనుగుర్తి మీదుగా కేసముద్రం వరకు ఒక బస్సు,తొర్రూర్ నుంచి ఇనుగుర్తి వయా నెక్కొండకు మరో బస్సు నడపాలని కోరుతూ తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, చిన్న నాగారం గ్రామానికి చెందిన బైరు శ్రీనివాస్ గౌడ్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తార్ డబుల్ రోడ్డు ఉన్నప్పటికీ ఈ రోడ్లలో బస్సులు నడపకపోవడంతో వందల మంది ప్రయాణికులు ఆటోలలో వెళ్లాల్సి వస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం స్త్రీలు,బాలికలు వినియోగించుకోలేక పోతున్నారన్నారు. నల్ల తండా2 బస్సులు 8 ట్రిప్పులు నడిచేలా ప్రయాణికులకు వసతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యడి యాకాంతం గౌడ్ ఉన్నారు.

# పత్తినాయక్ తండా ఘటనను ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

గిరిజనుల స్వయం పాలనకు తూట్లు పొడుస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం..పత్తినాయక్ తండా గ్రామపంచాయతిని అమీనాబాద్ లో విలీనం చేయాలనే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

తండాలు ఆత్మగౌరవం,స్వయం ప్రతిపత్తితో బ్రతకాలనే ఉద్దేశంతో నాడు తండాలను గ్రామపంచాయతీలుగా మార్చారు కేసీఆర్..

అందులో బాగంగానే నర్సంపేట నియోజకవర్గంలో 76 నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసాం..తండాలకు రోడ్లు వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది..వివిద దశల్లో ఉన్న రోడ్డు పనులను వెనక్కి పంపి తండాల అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర కాంగ్రేస్ ది.. ఎమ్మెల్యే సొంత గ్రామంలో పతినాయక్ తండాను విలీనంచేయాలనుకోవడంతండావాసులఆత్మగౌరవాన్నిదెబ్బతీమఅవుతుంది..తండా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా భయటవారిని తీసుకువచ్చి దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం..గ్రామసభ అనేది గ్రామస్తులు,గ్రామ సంబందిత అధికారుల సమక్షంలో జరగాలి..అలాంటిది గిరిజనేతర,నియోజకవర్గ కాంగ్రేస్ నాయకుల సమక్షం వారి అభిప్రాయాన్నితండావాసులపైరుద్దటాన్నిఖండిస్తున్నాం..అదికారులు, పోలీసులను అడ్డు పెట్టుకుని గ్రామస్తుల సమ్మతి లేకుండా గ్రామసభ నిర్వహించాలనుకోవడం మూర్కత్వం కాదా..?గిరిజనుల స్వయంపాలన లో బ్రతకడం ఎమ్మెల్యే మాదవరెడ్డికి ఇష్టం లేదా..?మిగిలిన 76 తండా,గ్రామపంచాయతీలను విలీనం చేసి గిరిజనులకు స్వయంపాలనను దూరం చేసే కుట్రలో బాగమే నేటి



సంఘటన..కాంగ్రేస్ నాయకులకు పోలీసులు,అదికారులు వంతపాడటం హేయమైన చర్య,గ్రామపంచాయతీల ఉనికి ప్రశ్నార్థకం చేసేదిగా ఎమ్మెల్యే తీరు ఉంది..సొంతగ్రామంలోనే ప్రజలు తిరగబడే స్థితికి వచ్చింది,ఇది ఇలాగే కొనసాగితే గిరిజన లోకం మీకు తగిన బుద్ది చెబుతుంది..తండాలకు రోడ్లను అడ్డుకున్నదే కాక,గ్రామపంచాయతీలుగా ఉన్న తండాలను విలీనం చేయాలనుకోవటం ఎమ్మెల్యేకు గిరిజనుల పట్ల ఉన్న చిన్నచూపుకు ఇది నిదర్శనం..మీరు చేసిన ఈ దుశ్చర్యనుతండావాసులువ్యతిరేఖిస్తుంటేపోలీసులు,అదికారులను తీసుకెల్లి భయభ్రాంతులకు గురిచేయడం సమంజసం కాదు..వెంటనే ఈ ఆలోచనను విరమించుకోండి..ముమ్మాటికి ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

# ఎస్పీని సన్మానించిన మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు...

జగిత్యాల జిల్లా డిసెంబర్ 31(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):గొల్లపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర సహకరించినందుకు మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో మర్యాద పూర్వకముగా కలిసి ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి ఫోటో, ప్రసాదం అందించి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరిగిన జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే దర్శనం చేసుకోవడం జరిగిందని, ఈ యొక్క జాతర ప్రశాంత వాతావరణంలో జరుగుటకు సహకరించిన ప్రజలకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.జాతరకు సంబంధించి ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి , ఎస్.ఐ సతీష్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ఇతర పోలీస్ అధికారులు,ఎస్.ఐ లు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే జాతరను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ ప్రశాంత వాతావరణంలో పండగల ను నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ లు సతీష్, ఉమ సాగర్, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, ఆలయ ఈవో విక్రమ్, ట్రస్ట్ సభ్యులు శాంతయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోకుదెబ్బ నూతన సంహోత్సరం క్యాలెండరు ఆవిష్కరణ

నర్సంపేట డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంహోత్సరం 2025-26 క్యాలెండరు ను మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ సంఘం కృషి చేస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆర్థిక, రాజకీయంగా గౌడులు ఎదిగేందుకు పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో గౌడ కులస్తులు పోటీ చేసి తమ సత్తా చాటాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సొల్టీ సారయ్య గౌడ్,మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్,కార్యదర్శి తోటకూరి రాందాస్ గౌడ్, ముంజాల రాజేందర్ గౌడ్,రాష్ట్ర నాయకులు రామగోని సుధాకర్ గౌడ్ శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్,రడం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడిగే మల్లేశం గౌడ్, కొండి రాము



గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జేఏసీ నాయకులు వేముల రవి గౌడ్, వల్గుల రవీందర్ గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, యూత్ అధ్యక్షులు మర్ద సతీష్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకట్ గౌడ్, చెన్నారావుపేట, దుగ్గొండి అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, తడుక కొమురయ్య గౌడ్, ముంజాల సంజీవ్ గౌడ్,సోషల్ మీడియా మండలం అధ్యక్షులు తాళ్లపెల్లి రాము గౌడ్, సొల్టీ సాంబయ్య గౌడ్,గుండెబోయిన శివకోటి గౌడ్, నాగరాజు గౌడ్, గోడిశాల గిరినాద్ గౌడ్, ఊడ్గుల సునిల్ గౌడ్, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ అమ్మకు ఘనంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు

నస్పూర్, డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక): సింగరేణిలో ఉద్యోగం చేస్తూనే పిల్లలను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో తన కర్తవ్యాన్ని నెరవేర్చిన దుర్గం సారమ్మను ఘనంగా సన్మానించారు. మంగళవారం రామకృష్ణపూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ పదవి వీరమణ చేసిన సందర్భంగా సింగరేణి ఆఫీసర్లు, తోటి కార్మికులు ఘనంగా సన్మానించారు. పిల్లల చిన్నతనంలోనే తన భర్త చనిపోవడంతో తను కుంగిపోకుండా ధైర్యంగా జీవనం కొనసాగిస్తూ, జీవితంలోని ఆటుపోట్లను జయించి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని తపనతో వారిని ఉన్నత చదువులు చదివించి వారికి మంచి భవిష్యత్ అందించిన మాతృమూర్తి ఆమె. సారమ్మకు ముగ్గురు కూతుళ్లు, ఇద్దరు అబ్బాయిలు, పెద్దమ్మాయికి చిన్నతనం లోనే వివాహం చేశారు. రెండో అమ్మాయి విజయ మంచిర్యాల కలెక్టరేట్ లో రెవెన్యూ డిపార్ట్ మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది, మూడో అబ్బాయి కృష్ణ సీసీసీ లోని ఆంధ్ర బ్యాంక్ లో అకౌంటెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. నాలుగో అబ్బాయి మహేందర్ కాగజ్ నగర్ లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఐదో అమ్మాయి లక్ష్మీ చదువుపై శ్రద్ధ లేకపోవడంతో గృహిణిగా ఉంది, తండ్రి లేకపోయిన కృంగిపోకుండా పిల్లలకోసం ఎంత కష్టమైన భరించి తండ్రి వారిని ఉన్నంత స్థానంలో నిలిపిన సారమ్మను పలువురు అభినందించారు. 1992లో ఉద్యోగంలో చేరి అప్పటి నుండి నేటి వరకు సుమారు మూడు దశాబ్దాల పైన ఎటువంటి రిమార్క్ లేకుండా ఉద్యోగం చేయాడం



గొప్పవిషయమని పలువురు అబినంధించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 31ఘనంగా సన్మానిస్తున్న ఆసుపత్రి సిబ్బంది చారలమ్మ సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని పలువురు కోరారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**-జిల్లా అగ్నిమాపక అధికారి రేమెన్ బాబు**

పాలకుర్తి,డిసెంబర్ 31(తెలంగాణ పత్రిక):ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని జిల్లా అగ్నిమాపక అధికారి రేమెన్ బాబు తెలిపారు. పాలకుర్తి ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ మాన్ గోవిందు శ్యాంసుందర్ పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు.శ్యామ్ సుందర్ ను సహచర ఉద్యోగులు, స్థానికులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి రేమెన్ బాబు మాట్లాడుతూ....పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. శ్యాంసుందర్ అంకితభావం గల ఉద్యోగి అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించాడని గుర్తు చేశారు. శ్యాంసుందర్ ఉత్తమ సేవలకు గాను సీఎం



పురస్కారం, ఉత్తమ సేవా పురస్కారం, డిస్ట్రిక్ట్ లీడింగ్ ఫైర్ మాన్ గా గుర్తింపు పొందాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శ్రీరాములు,అగ్ని మాపక విభాగం ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# ముత్తారం గ్రామంలో క్షుద్ర పూజల కలకలం..!

పాలకుర్తి డిసెంబర్ 31(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ముత్తారం గ్రామంలో క్షుద్ర పూజల కలకలం గ్రామ ప్రజలను భయ ఆందోళనకు గురి చేస్తున్నాయి ముత్తారం గ్రామం నుండి మల్లంపల్లి వైపు వెళ్లే రోడ్డు ప్రక్కనే ఊరికి దగ్గరలో తోడేలకుంట కుంటలో క్షుద్ర పూజలు జరగడం స్థానికులను కలవర పెడుతున్నాయి రాత్రి వేళలో క్షుద్ర పూజలు జరుగ వచ్చని తెల్లవారుజామున వ్యవసాయ పనుల నిమిత్తం అటుగా వెళుతున్న కూలీలు గమనించి స్థానికులకు సమాచారం అందించారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ స్థానికులు గ్రామం పక్కనే ఉన్న తోడేలకుంటలో క్షుద్ర పూజలు చేసి నల్ల మేకను ప్రాణం ఉండగానే అవయవాలు విడిగా తీయడం గమనించిన ప్రజలు భయాందోళనకు



గురవుతున్నరు గ్రామ పెద్దలు స్థానిక పాలకుర్తి పోలీసులకు సమాచారం చేరవేయడం జరిగింది ఇప్పటికైనా క్షుద్ర పూజలు జరగకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇసుక రిచ్ వాగులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





జగిత్యాల జిల్లా డిసెంబర్ 31(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామాని మరియు మల్లాపూర్ మండలం సాతారం గ్రామం లో ఉన్న ఇసుక రిచ్ వాగులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాలసీ ప్రకారం మాత్రమే ఇసుక రవాణా జరగాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులకు ఆదేశించారు.ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. అలాగే తహసీల్దార్ ల సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికపుడు నిఘా ఉంచాలని తెలిపారు. అలాగే అధికారుల సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ ,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కృషి అభినందనీయం

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక)కాలనీలుబస్తీలఅభివృద్ధిలోసంక్షేమసంఘాలురాజకీయాలకతీత ంగా క్రియాశీలక భూమిక పోషిస్తున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను అసోసియేషన్ కార్యాలయంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న క్రమంలో రోడ్లు జంక్షన్లు అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు నేమురి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కాప్రా డివిజన్ గోపాల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు హేమలత, నాయకురాలు మెరుగు సునీత, శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు బర్ల రామచంద్రారెడ్డి, శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ వెల్ఫేర్




అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు రావుల రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ తిరుమల్ రెడ్డి, కాలనీ మాజీ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి, కోశాధికారి టి.వి.రమణారావు, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నరసింహులు గౌడ్, సురేష్ యాదవ్, సంయుక్త కార్యదర్శి మాధవరెడ్డి, సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, వీణా దేవి, సలహాదారులు బాలకృష్ణ యాదవ్, మహేందర్ రెడ్డి, ఎస్ కే అబ్దుల్, కార్యవర్గం సభ్యులు నరసింహులు, గీత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక)మంగళవారం రామంతపూర్ లోని %జఱ%స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ సురేష్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, ప్రశాంత్ గౌడ్, పవన్, సురం శంకర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి పరపతి సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు 31 మంగళవారం రోజున రెడ్డి పరపతి మరియు సంక్షేమ సంఘం నర్సంపేట కార్యాలయం నందు అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకోబు రెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి లు పాల్గొనగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ రెడ్డి కుల బాంధవులను గౌరవిస్తూ నర్సంపేట రైతు మల్లాడి రవీందర్ రెడ్డి కి డిసెంబర్ 22 తారీకు యాదగిరిగుట్ట దేవస్థానం రెడ్డి ఫంక్షన్ హాల్ యందు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వారు గాంధీగ్యాన్ ప్రతిష్టపన జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు ఏర్పాటులో మన రెడ్డి కులబిడ్డ రైతుకు 2024 25 కు గాను రావడం సంతోషంగా భావిస్తూ రెడ్డి రైతులను ప్రోత్సహించారు. అంతరించిపోతున్న కాలుష్యాన్ని పశుపోషణ భూమిని కాపాడుకొనుటకు పుడమిపుత్ర అవార్డు పొందినందుకు ఘనంగా సన్మానించడం జరిగింది, ఇట్టి రెడ్డి రైతులను అభినందిస్తూ పేద విద్యార్థుల సంక్షేమం కొరకు సంఘం



ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకోబు రెడ్డి నల్ల మనోహర్ రెడ్డి బొమ్మనపల్లి కేశవరెడ్డి, పల్లపు శ్రీనివాస్ రెడ్డి ముట్ల లావణ్య జోగి రెడ్డి, తోకల శ్రీనివాస్ రెడ్డి చాల్ల నరసింహారెడ్డి జైపాల్ రెడ్డి మరియు ఇతర మండలాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు రైతులు రెడ్డి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలోనైనా రిజర్వేషన్లు అమలు అవుతాయా.!

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 31:తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంక్ అవకాశంగా కనిపించే రిజర్వేషన్ల ప్రస్తావన 2025 నూతన సంవత్సరంలోనైనా అమలుకు నోచుకుంటాయా అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ సందేహం వ్యక్తం చేశారు.అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఓటు బ్యాంకు గా మాత్రమే బీసీల రిజర్వేషన్ల హామీలు ఇస్తూ వచ్చారు ఇప్పటికీ ఎటువంటి అమలుకు నోచుకోకపోవడం బాధాకరం అన్నారు జనాభా ప్రాతిపదిక నా రిజర్వేషన్ కల్పిస్తామని అధికారంలో ఉన్న పార్టీ ఇప్పటికీ ప్రకటించడం లేదు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ ఇప్పుడు రిజర్వేషన్ ప్రకటించాలంటూ ఊదరగొట్టడం ఓటు బ్యాంకు రాజకీయంగా కనిపిస్తుంది కేంద్రంలో అధికారంలో ఉండి రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిగా ప్రకటించిన పార్టీ ఎన్నికల తర్వాత దాటివేస్తుంది ఈ పరిణామాలు చూస్తూ ఉంటే బీసీ రిజర్వేషన్లు అమలుకు నోచుకుంటాయా లేవా అని సందేహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా రిజర్వేషన్లు ప్రకటించకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు స్వతంత్రులుగా పోటీ చేసి అన్ని రాజకీయ



పార్టీలకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి ఉద్యమం మొదలైంది అన్నారు అదే బీసీ హక్కుల కోసం పోరాటం అన్నారు ఇప్పటికైనా పార్టీలు కలిసి జనాభా ప్రాతిపదికను రిజర్వేషన్లు కల్పించకపోతే బీసీల చేతిలో కనుమరుగవడం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామకృష్ణంరాజు రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ సీజన్ లోపు పెద్దపల్లి కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సిద్ధం..

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ వెంటనే జారీ చేయాలి**
**- కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-31 (తెలంగాణ పత్రిక ): రాబోయే సమ్మర్ సీజన్ లోపు పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఒక వైపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ జనరేట్ చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను



ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే సమ్మర్ సీజన్ లోపు కనీసం ఒకవైపు ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, వీటిని సమ్మర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ టెంపుల్ ని దర్శించుకున్న తక్కల్లపల్లి రవీందర్ రావు

**-నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి**
**-దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ**
**- ఎండోమెంట్ కింద దేవాలయ నిర్మాణం స్వయంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే మాట**

నర్సంపేట డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఖానాపురం మండలం వేపచెట్టు తండా 365 హైవే రోడ్డు గా గల హనుమాన్ టెంపుల్ ని రోడ్డుకు అడ్డంగా ఉన్నందున పక్కనే పునర్ ప్రతిష్ట చేయడం జరిగింది. అందులో భాగంగా నియోజకవర్గ కన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళపల్లి రవీందర్ రావు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం ఆంజనేయ స్వామి దేవాలయానికి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అందులో భాగంగానే ఎమ్మెల్యే చెప్పిన విధంగా దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ మరియు ఎండోమెంట్ కింద దేవాలయ నిర్మాణం స్వయంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే మాట ఇవ్వడం జరిగిందని గత ఆరు సంవత్సరాల నుండి నిర్మాణం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలాగే పడవబడి ఉంది కాబట్టి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఇంజనీర్లతో కాంట్రాక్టర్లతో మాట్లాడి రోడ్డు పనులు



మరియు ఆంజనేయస్వామి దేవాలయ పనులు త్వరగా పూర్తి కావాలని కోరారు అయితే ఈరోజు రవీందర్ రావు మాట్లాడుతూ... గుడి చాలా విశాలంగా ఉంది అని రోడ్డు పనులు చెప్పిన విధంగా త్వరితగతిన అయ్యాయని తెలిపారు ,ఇందులో భాగంగానే ఎంపీటీసీ ఫుల్ సింగ్, బుధరావుపేట ఎంపీటీసీ బిక్కి మురళి , సోమన్న , గ్రామ పార్టీ బాధ్యులు గుగులోత్ రాజు, మూడు దేవేందర్ , మూడు రమేష్ , ధరావతురాములు , మూడు స్వామి , ఇతర తండా పెద్ద మనుషులు బాధ్యులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 31:ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం కలెక్టర్ ఇలా త్రిపాఠి.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ధరణి పెండింగ్ కేసులపై నల్లగొండ జిల్లా కలెక్టర్ మంగళవారం నాడు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నారాయణ్ అమిత్, తాసిల్దార్ తో సమీక్షించారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని సూచించారు.అవంతిపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం తడిసినందున తీసుకోవడం లేదని కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకురాగా,వెంటనే జిల్లా వ్యవసాయ ,పౌరసరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని అవంతిపురం పంపించి వివరాలు తెలుసు కుని ధాన్యం నాణ్యత ప్రమాణాల ఆధారంగా వెంటనే కొనుగోలు చేయా లని ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట మిర్యాలగూడ తాసిల్దార్ హరిబాబు, తదితర అధికారులు ఉన్నారు.

## ఘనంగా బీజేపీ నాయకులు దారం గురువారెడ్డి జన్మదిన వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి జన్మదినం పురస్కరించుకుని గజ్వేల్ బీజేపీ కార్యాలయంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ బీజేపీ శ్రేణులతో కలిసి దారం గురువారెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మనోహర్ యాదవ్ మాట్లాడుతూ దారం గురువారెడ్డి ప్రజా సమస్యలపై పోరాడుతూ, నిత్యం ప్రజాసేవలో మమేకమై మంచి గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. దారం గురువారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమయంలో తన వంతు పాత్రను చక్కగా పోషించారని గుర్తు చేశారు, బీజేపీ ఆధ్వర్యంలో దారం గురు వారెడ్డికి చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుడిక్యాల రాములు, నాగు ముదిరాజ్, బారు అరవింద్, కాశమైన సందీప్, మల్లేశం, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలండర్, డైరీ ఆవిష్కరణ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 3, (తెలంగాణ పత్రిక):2025 డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా విద్యాధికారి కార్యాలయములో శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేసేటు వంటి సంఘంగా అభివర్ణించాడు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అదే విధంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యతగా నిర్వర్తిస్తుందని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్, ఏడి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్వోలు రామస్వామి, రంగ నాథ్, సూపరెంటెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రభాను, కిష్టయ్య, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, కార్యదర్శులు మల్లయ్య, రాజయ్య, మనీష్ కుమార్, సత్యనారాయణ, దివాకర్, బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సామాజిక సేవకులకు నూతన సంవత్సరం సందర్భంగా సత్కారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 31:– నిర్మల్లో కెప్టెన్ బేకరీ యజమాని ఫెరోజ్ సామాజిక సేవలో ఎల్లప్పుడూ ఉంటున్న సేవకులను గుర్తించి తెలంగాణ ఏక్తా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ ,వసీం షకిల్ సాజిద్, ఫాజిల్, జుబేర్ తదితర సభ్యులను శాల్వతో సన్మానం చేశారు. షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. ఫెరోజ్ గారు కెప్టెన్ బేకరీ కాకుండా బెంగళూరు బేకరీ తో ఎక్కువ పేరు సంపాదించారు. ఆయన మాకు పిలిపించి సత్కారం చేసిన ఫెరోజ్ కి నిర్మల్ సామాజిక సేవకుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



# సేవావాది 'సబ్బని'

- విద్య, వైద్యం, ఉపాధికల్పనకు వెంకట్ కృషి
- రక్తదానంలో రారాజుగా పేరుగాంచిన సామాజికవేత్త
- తన టీమ్ ద్వారా నిత్యం పలువురికి బ్లడ్ డొనేషన్
- ప్రజాసేవలో 'నేను సైతం' అంటూ బలమైన అడుగులు
- హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండేందుకు శక్తి మేరకు కృషి
- సమస్యలపై తన 'గళం' వినిపిస్తూ.. యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తూ..
- యువవాదిగా దూసుకెళ్తున్న ప్రముఖ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని



హుజురాబాద్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)'ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న' అనే పెద్దల మాటలను బహుశా ఆయన మనసా వాచా కర్మేణా నమ్ముతారు కావచ్చు. అందుకే సాయం కోరడమే తరువాయి..వీలైనంత త్వరగా తన శక్తి మేరకు సాయం చేయడానికి పూనుకుంటారు. చేతికి ఎముక లేని దాతగా ..ఆపదలో ఉన్న వారికి అవసరమైన రక్తాన్ని అందించడంలో తన టీమ్‌కు ఆదేశాలిస్తూ శక్తివంచన లేకుండా ఆయన కృషి చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా బలమైన నెట్ వర్క్ కలిగి ఉండి.. సోషల్ మీడియా వేదికగా వేలాది మంది సభ్యులుగా ఉన్న గ్రూపులలో నిత్యం పలువురికి బ్లడ్ డొనేషన్స్ జరిగేలా ఆయన 24/7 అందుబాటులో ఉంటుండటం విశేషం.. నిత్యం ఎందరికో ఆపదలో అవసరమైన రక్తాన్ని అందించేందుకు ప్రయత్నిరీనే.. మరో వైపు ప్రజాసేవలో ముందుకు సాగేందుకు బలమైన అడుగులు వేస్తున్నారు. ఆయనే ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్.. ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్. హుజూరాబాద్ మండల పరిధిలోని సిర్సపల్లి గ్రామానికి చెందిన యువవాది వెంకట్.. సామాజికవేత్తగా విశేషమైన పేరు సంపాదించారు.

**విలక్షణమైన శైలిలో వ్యూహాత్మక అడుగులు**

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు విద్య, వైద్యం, ఉద్యోగ ఉపాధి కల్పన గురించి ఆలోచన చేయడమే నిజమైన అభివృద్ధి అని జనంలో ఆలోచన రేకెత్తించేలా బలమైన అడుగులు వెంకట్ వేస్తున్నారు. 2024లో హుజూరాబాద్ పట్టణంలో పండ్ల మార్కెట్ అగ్నిప్రమాద విషయంలో వెంకట్ స్పందించిన తీరు, సాయం ప్రకటించడం, చెప్పిన సమయానికి అమలు చేయడం, నేటి సమాజంలో సబ్బనికి మాత్రమే సాధ్యమైన అసాధారణమైన విషయం అని నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆయన సిర్సపల్లిలో తన ఇంటి వద్ద 'ప్రజాదర్బార్' నిర్వహిస్తే జనం తండోపతండాలుగా తమ సమస్యలు చెప్పుకోవడానికి వస్తుండటం చూసి.. తమ నాయకుడు ఇలా ఉండాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.



**సమస్యలపై 'సబ్బని' గళం**

హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాల్లో సర్కారీ ఆస్పత్రుల్లో కార్డియాలిజిస్టు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంగతిని గుర్తించిన వెంకట్ సబ్బని..ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని వెంకట్ కోరారు. హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల కొరత, మౌలిక



వసతుల లేమిపై సైతం వెంకట్ స్పందించారు. కార్డియాలజిస్టులను నియమించాలని కోరుతూ హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహకు వినతిపత్రం సమర్పించారు. సమస్యల పరిష్కారానికి తన వంతుగా ప్రయత్నాలు చేస్తూనే.. ప్రభుత్వం దృష్టికి సైతం తీసుకెళ్తున్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు టోర్నమెంట్‌లు సైతం తన సొంత ఖర్చుతో నిర్వహిస్తున్నారు. దివంగత కోచ్ లవన్ కుమార్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్, హాకీ క్రీడలకు వెంకట్ ఆర్థిక సాయం చేశారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజల కేంద్రబిందువుగా ప్రత్యామ్నాయ రాజకీయాలకు తెరతీస్తున్న వెంకట్ భవిష్యత్తులో తప్పకుండా నాయకుడిగా ప్రజల్లో ఆదరాభిమానాలు చూరగొంటారని ఆయన అనుచరులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. యువవాదిగా, సేవావాదిగా ప్రజల్లో వెంకట్ ఇమేజ్ రోజురోజుకూ పెరుగుతున్నట్టుగా రాజకీయ వర్గాల్లో చర్చ సైతం జరుగుతోందని తెలుస్తోంది. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో తన నెట్‌వర్క్‌ను వెంకట్ మరింతగా పెంచుకోవడంపై ఫోకస్ పెంచడం కూడా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో( ఆర్ఆర్ గౌడ్)రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు నింపాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కోరుకుంటున్నానని చెప్పారు.గణేష్ గుప్తా మాట్లాడుతూ, 2025 సంవత్సరం ప్రతి ఒక్కరికీ శుభాలను, కుటుంబాలలో ఆనందాలను నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

"కొత్త ఏడాది సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో మంచి జరగాలని అభిలాషిస్తున్నాను" అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.

"ఈ కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాలని, భగవంతుడు ముఖ్యమంత్రికి మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.గణేష్ గుప్తా, "రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాయకత్వంలో అభివృద్ధి దిశగా ప్రయాణించాలని" ఆకాంక్షించారు.



2024లో ఎదురైన అనుభవాలను సానుకూలంగా మల్చుకుని, 2025లో మరింత పట్టుదలతో కృషి చేస్తూ, సవాళ్లను ఎదుర్కొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిర్మల్ పోలీస్. మీ పోలీస్..

## జిల్లాలో జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 31:– 2025 జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించబడుతున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, మంగళవారం జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ సూచనలతో జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి హాజరయ్యారు.ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా తప్పిపోయిన పిల్లలను గుర్తించడం, బాల కార్మికులుగా పని చేస్తున్న చిన్నారుల సమస్యలను పరిష్కరించడం, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించడం, వారికి పునరావాసం కల్పించి, చట్టపరమైన హక్కులు మరియు రక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఈ సంధర్భంగా అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ పిల్లల హక్కులను కాపాడేందుకు పోలీసు విభాగం మరియు ఇతర విభాగాలు కలిసి బృందాలుగా ఏర్పడి రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, మరియు ఇతర ప్రదేశాలను సందర్శించి బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు చర్యలు చేపడరని తెలిపారు. గల్లంతైన మరియు బాల కార్మికులుగా బాధపడుతున్న పిల్లలను రక్షించడం సమాజ పునాదులను బలోపేతం చేయడంలో కీలకమైన చర్య అని, "పిల్లల భవిష్యత్తును రక్షించడం ద్వారా సమాజంలో ఒక శక్తివంతమైన మార్పును తీసుకురావచ్చు" అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం పిల్లల హక్కులను




కాపాడుతూ, వారి భవిష్యత్తు మెరుగ్గా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. చైల్డ్ లైన్ 1098, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పిల్లలకు తక్షణసహాయం అందించబడుతుంది. పిల్లల పేర్లు, సమాచారం, కుటుంబ కట్టుబాట్ల గురించి పూర్తి వివరాలు సేకరించి వారిని వారి కుటుంబాలకు తిరిగి చేర్చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమములో అదనపు ఎస్పీ తో పాటు, రాజా లింగు, లేబర్ అధికారి, సి డబ్ల్యూ సి చైర్మన్ ఎండీ వాహీద్, నాగలక్ష్మి, ఏసీడీపీఒ, ఎస్ఐ లు ప్రదీప్, నరేష్, షి టీం మహిళా ఎస్ఐ సుమంజలి, సి డబ్ల్యూ సి ప్రతినిధి సిమోయిన్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారునిర్మల్ పోలీస్. మీ పోలీస్..

## జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జిల్లా అంతట 30 పోలీస్ యాక్ట్ 1861 అమలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 31:– నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు 01 జనవరి 2025 నుండి 31 జనవరి 2025 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో కొన్ని అంశాలను తెలిపే ప్రయత్నం చేశారు. ఈ నెల మొత్తం 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు పేలుడు పదార్థాలులు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధాలను



వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు సమూహంగా జనాలు గుమిగూడి ఉండడం వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట.

## షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో :షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. "ప్రతి కుటుంబం సుఖ శాంతులతో నిండిపోవాలని, కొత్త సంవత్సరం అందరికీ ఆనందం, ఆహ్లాదం అందించాలనీ" అని విష్ణువర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు.' 'పండుగ వేడుకలను కుటుంబ సభ్యుల మధ్య సంతోషకరంగా జరుపుకోవడం ఉత్తమం" అని ఆయన సూచించారు. కొత్త సంవత్సరంలో మంచి ఆరోగ్యం, శ్రేయస్సు, విజయాలు అందరికీ దక్కాలని కోరారు.వెలుగులే తెచ్చే కొత్త సంవత్సరం కావాలి,2025లో ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో సరికొత్త ఆశయాలు చేరుకోవాలని, కొత్త ఆలోచనలు, లక్ష్యాలు నిర్దేశించుకుని విజయవంతం కావాలని,ఆయన,ఆకాంక్షించారు. ఇదే సందర్భంగా ఆయన షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## హాకీ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారీ



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31: కామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్గుల్ పాఠశాలలో గర్గుల్ హాకీ ప్రీమియర్ లీగ్ ( జి హెచ్‌పిఎల్ )ను మండల విద్యాశాఖ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నోముల మధుసూదన్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటి కాలు పై నిలబడి నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31: సమ్మె శిబిరంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సీఎం తాను హామీని నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు మంగళవారం ఒంటి కాలు పై నిలబడి నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం టీఎన్జీవో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సమ్మె శిబిరానికి వచ్చి సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 22 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడఎన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తపస్సు ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి సంతోష్ మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, చక్రధర్, శ్రీకాంత్ ,దత్తాత్రి, లక్ష్మణ్, శ్రావణ్ , సృజన్ ,అబ్దుల్ కతర్, సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి,నాయకులు శ్రీధర్, రాములు,కాళిదాసు, శైలజ,సంతోష్ రెడ్డి, వనజ,మంగా, శ్రీవాణి, కళ్యాణ్,సంధ్య,లింగం, కృష్ణ,దినేష్,వీణ, లావణ్య 500 మంది సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధన త్రయోదశి సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం..

### - శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో.



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31:ధన త్రయోదశి సందర్భంగా మంగళవారం శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించరు. ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ, అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని,నేటి అన్నప్రసాదానికి దాతలుగా పార్శి మంజుల శ్రీనివాస్,వారి కుమారులు ప్రగత్,పృథ్వి లు ముందుకు వచ్చి అన్నదానం చేశారన్నారు. వారికి ఆలయ సేవకులు సన్మానం చేసి తీర్థ ప్రసాదాలను అందజేసి అభినందించరు. అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలు ఏర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం విజయ్ కుమార్, సిద్ధంశెట్టి శ్రీనివాస్, దిగంబర్, సంతోష్,వినోద్,స్వరూప చంద్రకళ ఆలయ న్యాయ సలహాదారులు డాక్టర్ బాలు పాల్గొనడం జరిగింది.

## నిర్మల్ జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 31:– సంవత్సరాలు తేదీలు మారుతూ వస్తున్నప్పటికీ మనలో మార్పు వచ్చేవరకు ఏ రోజు కూడా మనకు కొత్తగా అనిపించదు. కాబట్టి ప్రతి ఒక్కరిలో మార్పు మొదలై సాటి మనుషుల్లో మానవత్వాన్ని నింపుకుని సహృదయంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ జీవితాన్ని గడపాలని అందుకు తేదీ మారినంత మాత్రాన తలరాతలు మారుతాయి అనుకోవడం నిజం కాదని గుర్తించాలి. ఏదేమైనాప్పటికీ మనం చేసే వృత్తికి న్యాయం చేయాలనుకున్నప్పుడు కష్టాన్ని ఇష్టంగా మలుచుకుని పనిలో నిబద్ధత ఉంటే అనుకున్న అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి సిద్ధమవుతామని తెలుపుటకు సంతోషిస్తున్నామని అందుకు జిల్లా ప్రజలు ఈ 2025వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆంగ్ల నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలనికలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలకు భద్రత కల్పించడమే మిర్యాలగూడ పోలిస్ లక్ష్యం

### ఆపరేషన్ చెబుత్ర తో ఆకతాయిలకు చెక్కు

### టూ టౌన్ సిఐ పి.నాగార్జున

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 31:నల్లగొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ చెబుత్రలో భాగంగా అర్ధరాత్రి అనగా తేదీ 30/31 నాడు మిర్యా లగూడ పట్టణంలో నాలుగు ప్రదేశాలలో అకస్మాత తనిఖీలు... ఆకారణంగా రోడ్ పై తిరుగుతున్న 25 వాహనాలను,30 మంది వ్యక్తులను పట్టుబడి చేసి 16 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసి పి.యస్ కి తీసుకొని రావడమైనది.అట్టి వాహనాల యొక్క డాక్యుమెంట్స్ పరిశీలించి సరేనా పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్య తీసుకోవడమైనది. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి మరొకసారి అర్ధరాత్రిలు రోడ్డుపై కనిపిస్తే కేసులు తప్పవని బైండోవర్లు కూడా చేస్తామని గట్టిగా హెచ్చరించి పంపించడం అయినది. ఈ ఆపరేషన్ లో మిర్యాలగూడ టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ బి. రాంబాబు, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ ఏ. సైది రెడ్డి, అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్, మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు లు వారి సిబ్బంది పాల్గొన్నారు.





## ఐకెపి వివోఏ లా జేఏసీ కమిటీ ఏర్పాటు- వివో ఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి-అధ్యక్షులు ప్రభాకర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 31:– మంగళవారం కుబీర్ మండలంలో వివోఏ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ కార్యదర్శి ముత్యం లో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ.. ఐకేపీ వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, పెరిగిన ధరలకు అనుగుణంగా ఐకెపి విఓఏ లకు కనీస వేతనం 26,000/– ఇవ్వాలని గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని 5 లక్షలు బీమా ఇన్సూరెన్స్ కల్పించాలని వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగు లాగా గుర్తించాలని పని భారం తగ్గించాలని ఈ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముత్యం, గంగాధర్ మరియు మండలం



వివోఏ ల అధ్యక్షులు సాయినాథ్, సుజాత, జీవన్, రాజన్న, మరియు అన్ని అన్ని గ్రామాల వివోఏలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా కేంద్రంలో నిర్వహించబోవు నుమాయిష్ (ఎగ్జిబిషన్) కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 31:– శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నుమాయిష్ నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 5 నుంచి 7 వ తేదీ వరకు మూడు రోజులపాటు "నిర్మల్ ఉత్సవాలు" పేరుతో స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నుమాయిష్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, విద్య, పెయింటింగ్స్, హస్త కళలు, మహిళా స్వయం సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి నుమాయిష్ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ప్రజలందరికీ తెలిసే విధంగా హోర్డింగ్స్ ఏర్పాటు చేసి, కరపత్రాలను పంచాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. చరిత్రకారులతో జిల్లా చరిత్రను తెలిపే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఎగ్జిబిషన్ సందర్శనకు వచ్చే ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ప్రజలను ఆకర్షించే విధంగా నుమాయిష్ పరిసర ప్రాంతాలను అందమైన లైటింగ్ తో ముస్తాబు చేయాలని సూచించారు. ఆసక్తి ఉన్న ప్రజలు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న వస్తువులను ప్రదర్శించేందుకు అనుమతులకై ఇతర వివరాల కోసం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి చరవాణి నంబరు 9849913071 ను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఈఓ పి. రామారావు, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఈడీఎం నదీమ్, డిఎమ్ హెచ్ఓ రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డలకు నూతన వస్త్రాలు పాదరక్షలు పంపిణీ

### ఏటూరు నాగారం. ఎస్సై తాజుద్దీన్

ఏటూరునాగారం డిసెంబర్31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: గ్రామీణ ప్రాంత అడవి బిడ్డలకు మంగళవారం ఏటూరు నాగారం మం దలంలోని కొమరం భీమ్ నగర్ ఆదివాసి గుత్తి కోయ అడవి బిడ్డలకు ములుగు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సై ఏటూరు నాగారం తాజుద్దీన్ 2024 జ్ఞాపకాలను వదిలి 2025 నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో ఆదివాసి గుత్తి కోయ అడవి బిడ్డల జీవితాలలో నూతన వెలుగులు విరజిల్లాలని నూతన సంవత్సరంలో వారికి వారి కుటుంబ సభ్యులందరికీ శుభం కలగాలని. కోరుతూ గుత్తి కోయ కుటుంబాలకు నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలు. పాదరక్షలు పంపిణీ చేశారు . గతాన్ని మర్చిపోయి నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకుసహకరించకూడదని వారికి ఆశ్రయం కల్పించకూడదని. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సహకరించిన చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని తమ బంగారు



భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. గూడాలలోకి అనుమానస్ప దంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించా లని అన్నారు. ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా. గొడవలు అల్లర్లు సృష్టించకుండా శాంతియుత వాతావరణం లో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రాత్రి 12 తర్వాత రోడ్లపై మద్యం సేవించి సంచరించిన డీజేలు అల్లర్లు గొడవలు సృష్టించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్. సి ఆర్ పి ఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పరీక్షలు జీవితానికి రక్షణ ఇస్తాయి

### - కంసాల శ్రీనివాస్ కార్పోరేటర్-



కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 31: కరీంనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ హుస్సేన్పుర ఆధ్వర్యంలో ఈరోజు కిసాన్ నగర్ మూడో డివిజన్ లో మహిళ ఆరోగ్య హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగినది ఈ క్యాంపు ను స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ ప్రారంభించారు ఆర్పీ సభ్యులు మహిళా సంఘం సభ్యులు కలిసి చాలామంది మహిళలకురక్త పరీక్షల ద్వారా షుగర్ థైరాయిడ్ ఐరన్ లోపం టెస్ట్ లు చేయించడం జరిగినది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రాథమిక దశలో ఆరోగ్యానికి సంబంధించినటువంటి రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు థైరాయిడ్ పరీక్షలు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం వలన మన శరీరంలో రాబోయే వ్యాధులను గుర్తించగలిగి వాటికి సరియైన వైద్యం చేయించుకొని జీవితాలను కాపాడుకోవచ్చని తెలిపారు తెలంగాణ ప్రభుత్వం మహిళలకు 8 పరీక్షలు ఉచితంగా చేయాలని సంకల్పించి ప్రతి మంగళవారం మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్నారని అందుకే ఈరోజు కిసాన్ నగర్ లో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేయగా చాలా పెద్ద ఎత్తున మహిళలు రావడం జరిగింది అలాగే పురుషులు కూడా రక్త పరీక్షలు చేయించుకోవడం చేశారు అనారోగ్యం అనేది కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందని తీరని దుఃఖాన్ని కలిగిస్తుందని అందుకే ముందు జాగ్రత్తగా ప్రతి నెలకు ఒకసారి ఇలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు ఈ వైద్య శిబిరంలో25 వ డివిజన్ కార్పొరేటర్ ఎడ్ల సరిత అశోక్ కూడా పాల్గొన్నారు అలాగే డాక్టర్ ఇమ్రాన్ ఎంబిబిఎస్ హెల్త్ సూపరింటెం డెంట్ ఎం.కె బేగ్ ఏ ఎన్ ఎం ఆశ స్టాఫ్ నర్స్ షబానా, స్వామి పాల్గొని ప్రజలకు పరీక్షలు చేశారు

## రైతుల గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

- లోయర్ మానేర్ డ్యాం నుండి కాకతీయ కెనాల్ ద్వారా నీటి విడుదల.
- సంతోషం వ్యక్తం చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.
- నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్..





హుజరాబాద్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక):యాసంగి సీజన్ సంబంధించి రైతులకు కాకతీయ కెనాల్ ద్వారా మంగళవారం నుండి విడుదల చేశామని దీన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించి లోయర్ మానేరు జలాశయం నుండి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టు సాగుకు నీటి విడుదలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం రెగ్యులేటర్ గేటు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.గతంలో చెప్పినట్టుగా రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు.సన్నాలకు బోనస్ తో రైతుల్లో సంతోషం నింపామని సంక్రాంతి నుండి రైతు భరోసా నిధులు విడుదలకు సన్నహకలు పూర్తి చేశామని తెలిపారు.ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరసిల్లాలని,నాపై ఉంచిన నమ్మకాన్ని మరింత బాధ్యతయుతంగా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పథకానికి ఎంపికైన రవీందర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని ములుగు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మన్నె రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ సేవా పథకానికి ఎంపికయ్యారు. 2025 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పథకాలలో మన్నె రవీందర్ రెడ్డి ఉత్తమ సేవా పథకానికి ఎంపికయ్యారు. ఉత్తమ సేవా పథకానికి ఎంపికైన మన్నె రవీందర్ రెడ్డిని ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇనుగుర్తి లో సిపిఎం ఆఫీస్ ప్రారంభం..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 31: మండల కేంద్రం ఇనుగుర్తిలో సిపిఎం మండల పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో జిల్లా మండల గ్రామ నాయకులు గునిగంటి రాజన్న,పా పారావు,గొడిషాల వెంకన్న,ఆవుల వెంకన్న,యాకూబ్ రెడ్డి,కిషన్,వెం కటేశ్వర్లు,కావటి నరసయ్య,సావిత్ర, జ్యోతి,వెంకన్న,జలంధర్, ఎల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్,ముద్ర కోల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ నూతన సంవత్సరానికి స్వాగతం...



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోనిభద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీ నేత్రుత్వంలో నాయకులకు,కార్యకర్తలకు మండలంలో ఉన్న ప్రతి గ్రామప్రజల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.మండల పార్టీ ఆత్మీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజర య్యారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి సైనికులవలె పార్టీని గెలిపించే విదంగా పని చేయాలనీ భద్రాచలం శాసన సభ్యులు తెలిపారు. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మ రణం పట్ల మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, చిడెం మోహన్ రావు,మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,మన్యం సునీల్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సాయి కృష్ణ, ధనపునేని నాగరాజు, మహిళా మణులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తరుపున



మంగపేట డిసెంబర్ 31(తెలంగాణ పత్రి క )ములుగు జిల్లా మంగపేట మండలం పూరేడుపల్లి గ్రామనికి చెందిన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల నాయకులు ఎట్టి సారయ్య ఆదివాసి గత ఏడు సంవత్సరాలనుండి తుడుం దెబ్బ కార్యక్రమలు ఎన్ని చేసిన ఆదివాసి పోరాట సమితి తుడుం దెబ్బ మీద గౌరవంతో నా మీద అభిమానం తో రాస్తున్న ప్రెంట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి ఒక్కరికి నా అన్నయ్యలకు 01,01, 2025 నూతన సంవత్సరా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అదే విదంగా మంగపేట మండల అధికార్లకు రాజకీయ నాయకులకు నా తోటి స్నేహితులకు బందువులకు అభిమానులకు రైతులకు మండల గ్రామ మండల జిల్లా ప్రజలకు నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను

## సిరిసిల్ల జిల్లా ప్రజా ప్రతినిధుల కు తెలంగాణ పత్రిక తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు

సిరిసిల్ల, డిసెంబర్ 31,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా , తెలంగాణ పత్రిక పాఠకులకు,నాకు సహకరించిన ప్రతి మండల విలేఖర్లకు , ప్రజా ప్రతినిధులకు , ప్రభుత్వ అధికారులకు నన్ను అభిమానించే ప్రతి ఒక్కరికి 2025 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలంగాణ పత్రిక జిల్లా స్టాఫర్ గూడ రమేష్ రెడ్డి .



## భార్యపై అనుమానంతో

# భార్య మేనమామ పై హత్యయత్నం

రామగుండం // డిసెంబర్ 31// తెలంగాణ పత్రిక : -పట్టా పగలే అందరు చూస్తుండగా తల్వార్ తో విచక్షణ రహితంగా యువకుడిపై దాడి -నేరస్తుడు పారిపోయేందుకు వాడిన ద్విచక్ర వాహనం స్వాధీనం పరుచుకున్న 1టౌన్ పోలీసులు మంచిర్యాల జిల్లా భీమారం మండలానికి చెందిన గొల్ల శ్రవణ్ 28 సం ,లు శ్రవణ్ కు గత ఆరు సంవత్సరాల క్రితం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వినోభానగర్ కు చెందిన కాళ్ళ పూజ అనే మహిళతో ప్రేమ వివాహం జరిగినది వీరికి ఇద్దరు పిల్లలు వీళ్ళ కాపురం కొన్ని సంవత్సరాలు బాగానే ఉంది గత సంవత్సరం నుండి శ్రవణ్ ఇతర అమ్మాయిలతో చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నాడానే విషయంలో భార్య భర్తల మధ్య తరచు గొడవలు జరుగుచున్నవి ఇట్టి గొడవ విషయంలో చాలా సార్లు పంచాయితీలు జరిగినాయి ఇట్టి విషయంలో వీరి మధ్య పూజ మేనమామ అయినా నంది శ్రీనివాస్ 38 సం, లు భార్య భర్తలకు గోడవ అయినా ప్రతి సారి భార్య భర్తలిద్దరికీ నచ్చుజెప్పే ప్రయత్నం చేసి ఒప్పించి భర్త వద్దకు పంపించేవాడు అయినా శ్రవణ్ లో ఎలాంటి మార్పు రాలేదు శ్రవణ్ లో మార్పు రాదు అని తెలుసుకున్న పూజ గత నెల రోజుల క్రితం తన పుట్టినిల్లు అయినా గోదావరిఖని కి రావడం జరిగింది అదే విషయంలో పూజ మేనమామ అయినా నంది శ్రీనివాస్ మరియు పూజ కు అక్రమ సంబంధం ఉందని అనుమానం పెంచుకుని ఎలాగైనా ఇతని అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం గురువారం ఉదయం గోదావరిఖని లోని నంది శ్రీనివాస్ వద్దకు వచ్చి మా భార్య భర్తల మధ్య గొడవ ఉంది కదా దాని గురించి మాట్లాడకుందాం అని శ్రీనివాస్ ను మాటల్లో పెట్టి అతన్ని గోదావరిఖని జూనియర్ కాలేజ్ వరకు తీసుకుని వచ్చి అతనితో మాట్లాడుతూ తనతో



తెచ్చుకున్న కత్తి తో విచక్షణ రహితంగా శ్రీనివాస్ పై ఎక్కడ పడితే అక్కడ పొడవడం జరిగింది వెంటనే అక్కడి స్థానికులు స్థానిక 1 టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా పోలీస్ వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ప్రాణపాయ స్థితిలో ఉన్న శ్రీనివాస్ ను అత్యవసర చికిత్స కొరకు ఆసుపత్రికి పంపించడం జరిగింది శ్రీనివాస్ సోదరుడు నంది నగేష్ ఫిర్యాదు మేరకు శ్రవణ్ మరియు తన కుటుంబసభ్యులపై కేసు నమోదు చేసి నేరస్థుని కోసం ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందలను ఏర్పాటు చేయగా అతనికి కోసం సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ బృందం బీమారం వైపు పారిపోతున్న నేరస్తున్ని గంగనగర్ వద్ద పట్టుకొని కోర్టులో హాజరు పరచి రిమండ్ కు తరలించడం జరిగింది నేరస్తుడు తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు ఆరోపణలతో భార్యపై అనుమానం తో ఈ అఘాయిత్యానికి పాల్పడీనాడని తెలుపడం జరిగిందని ఏసీపీ రమేష్ తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ

# ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలి

### వైద్యులు సమయపాలన పాటించిన యెడల బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 31:మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అక్కడ లేబర్ రూమ్, జనరల్ వార్డ్ లను తనిఖీ చేసి ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డెలివరీలు, తదితర అంశాలపై ఆసుపత్రి సూపరింటిండెంట్ శ్రీనివాస్ సమ్మర్ద్ తో మాట్లాడారు .మాత శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహారం తీసుకోవడం,పరీక్షలను సకాలంలో చేయించుకోవడం పై గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు.ప్రైవేట్ ఆస్పత్రి నుండి రోగం ముదిరిన తర్వాత చివరిక్షణంలో ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,అలాంటి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులు పంపకుండా చూడాలని ,వాటిని నియంత్రించాలని ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రి వైపు వెళ్లకుండా మంచి వైద్య సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని పునరుద్ఘాటించారు.మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో 100 డెలివరీలు అవుతున్నాయనితెలుసుకొని ఆసుపత్రి లో 400 వరకు డెలివరీలు నిర్వహించే అవకాశం ఉందని, అందువలన డెలివరీల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఆమె ఆసుపత్రి సూపరింటీండెంట్ ను,డిప్యూటీ డిఎంహెచ్ఓ లను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే ఏరియా ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు.ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఏరియా ఆసుపత్రికి ఆధునాతన 108 అంబులెన్స్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,అయితే వాటిని పేద రోగులకు మాత్రమే ఏర్పాటు చేయాలని, ఒకవేళ అలా కాకుండా ప్రైవేట్ కు పంపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రి లో కాన్పుల వార్డులో రోగుల సహాయకులు పూర్తి పరిశుభ్రత పాటించడం, హ్యాండ్ వాష్ చేసుకున్న తర్వాతనే లోపలికి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జనరల్ వార్డు ను సందర్శించి డాక్టర్లందరూ అన్ని వార్డులలో తప్పనిసరిగా నూరు శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేనట్లయితే అవసరమైతే బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.వారి వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ డిఎంహెచ్ఓ గీతావాణి,ఆసుపత్రి వైద్యులు, మిర్యాలగూడ తాసిల్దార్ హరి ఎంపీడీవో శర్మ తదితరులు ఉన్నారు.

# చికిత్స పొందుతూ సతీష్ కన్నుమూత

**- తండ్రికి తల కొరివి పెట్టిన చిన్నారి వైష్ణవి**

**- తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా బాలిక**



(తెలంగాణ పత్రిక) చికిత్స పొందుతూ తండ్రి కన్నుమూయడంతో కూతురు వైష్ణవి తలకొరివి పెట్టింది. తండ్రి వర్దోలు సతీష్ మంగళవారం చనిపోగా, తల్లి నాలుగు సంవత్సరాల క్రితం కాలం చేసింది. దీంతో ఆ బాలిక తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారింది. ఈ ఘటన ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం..ఇనుగుర్తికి చెందిన వర్దోలు సతీష్(36) మద్యానికి బానిసై రోజు సేవిస్తున్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 27న ఉదయం మద్యం తాగి ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డుపై కళ్ళు తిరిగి వెల్లకిలా పడిపోయాడు.తల వెనుక తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఎంజీఎం కు తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశాడు. సతీష్ తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా సతీష్ భార్య 4సం.ల క్రితం చనిపోయింది. 4 సం.ల కూతురు వైష్ణవి ఉంది. ఆపసి బాలిక తండ్రి తలకొరివి పెట్టి చితికి నిప్పంటించింది. తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారడంతో బంధువులు సతీష్ మిత్రులు చిన్నారిని చూసి కన్నీరు మున్నీరయ్యారు.గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

### - భారతీయ విద్యార్థి మోర్చ బివిఏం రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31:సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విట్టల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు గత కొన్ని రోజులుగా వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు. వీరూ సమ్మెలో ఉండడం వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా స్తంభించిందని అన్నారు.గత ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకుండా వారిని మభ్యపెడుతూ వచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమాలలో సమగ్ర శిక్ష ఉద్యోగస్తులను రెగ్యులర్ చేస్తామని, ఉద్యోగ భరోసా కల్పిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తాను స్వయంగా వారితో మాట్లాడి మీ సమస్యలను మా ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో మిమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించి ప్రభుత్వం నుంచి అచ్చే బెనిఫిట్ అని అందిస్తామని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు సంవత్సరం గడిచింది కానీ వారి సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకుండా వారితో సంప్రదింపులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు సమ్మెలో ఉండడం వల్ల కేజీబీవి లో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. విద్యాశాఖ కార్యాలయాలలో ఆపరేటర్స్ లేకపోవడం వల్ల మూసివేస్తున్నారు. విద్యార్థులు జీవితాలతో చెలగాటమడితే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించి వారిని న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో విద్యాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రావణ్ ,అజయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి పత్తి లోడు వాహనం బోల్తా

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 31. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో మంగళవారం రోజు ఉదయం ఆరు గంటల సమయంలో, మహబూబాద్ నుండి నర్సంపేటకు వెళ్తున్న పత్తి లోడ్ వాహనం, జాతీయ రహదారి గూడూరు బస్టాండ్ సెంటర్లో అదుపుతప్పి పల్టికొట్టింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తు అందరూ క్షేమంగా ఉన్నారు. మహబూబాద్ జిల్లా కేంద్రం నుండి నర్సంపేట పట్టణం వరకు, జాతీయ రహదారి పనులు అసంపూర్తిగా ఉండడంతో ప్రమాదాలకు నిలువుగా మారింది. ముఖ్యంగా గూడూరు మండల కేంద్రంలోని, బస్టాండు సమీపం సెంటర్ లో, గత ఆరు నెలల క్రితం ఇదే ప్రదేశంలో కర్ర లారీ పల్టీ కొట్టడంతో, గూడు స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సీఐ గన్మెన్ దనసరి పాపారావు, సిఆర్టి టీచర్ గా రామన్నగూడెంలో పనిచేస్తున్న మచ్చర్ల గ్రామానికి చెందిన చుంచా దేవేందర్ ఉపాధ్యాయుడు. వీరిద్దరూ మృతి చెందారు. ఈ అసంపూర్తి జాతీయ రహదారి మునుముందు ఇంకెన్ని ఘోరాలు యాక్సిడెంట్లు జరుగుతాయో, ఎందరి ప్రాణాలు బలికొంటుందో? అంతేకాకుండా గూడూరు మండల కేంద్రంలో నిఘా నేత్రాలను నిద్రపోవ దంతో, యాక్సిడెంట్లు జరిగిన తరుణంలో ఆధారాలను సేకరించడంలో



అష్ట కష్టాలు పడుతున్న పోలీసు అధికారులు.
అయినా వారి తీరు మారలేదు. వాటి పునరుద్ధరణ పనులను మరిచి పోయిన పోలీసు ఉన్నత అధికారులు. ఈ వరుస యాక్సిడెంట్ లతో, వాహనాల పల్టీలతో భయభ్రాంతులకు గురి అవుతున్న గూడూరు మండల ప్రజలు. ఈ జాతీయ రహదారి పనులు ఎప్పుడు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతాయో, దీనికి తోడు నిద్రపోతున్న నిఘా నేత్రాలు ఎప్పుడూ పునరుద్ధరణలు జరిగి కళ్ళు తెరుస్తాయో వేచి చూడాల్సిందే అంటున్నా? గూడూరు మండల మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు, ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను

# సత్కరించిన రాచకొండ కమిషనర్



రంగారెడ్డి డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక):-రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ మంగళవారం రోజు పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ఐ ఆర్.లచ్చిరాం,స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి. కృష్ణ లను సీపీ సుధీర్ బాబు,ఐపీఎస్ ఎల్బినగర్లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు.పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని,ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని,పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు.వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పదవీ విరమణ పొందే అధికారులు,సిబ్బంది సంక్షేమం కోసం కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ద్వారా పదవీ విరమణ పొందిన లచ్చిరాం కి తక్షణమే పెన్షన్ సౌకర్యం మంజూరు చేయడం పట్ల లచ్చిరాం సంతోషంతో సిపి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమములో డీసీపీ అడ్మిన్ ఇందిర,డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి,ఎస్టేట్ ఆఫీసర్ ఆర్.ఐ నాయుడు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రజలకు నూతన సంవత్సర

# శుభాకాంక్షలు- సిపి అభిషేక్ మహంతి



కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 31:కరీంనగర్ పోలీసు శాఖ తరపున కరీంనగర్ జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సర హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.వేడుకల ప్రత్యేకమైన కార్యక్రమాలను లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. ఎవరైనా చట్ట నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఏదైనా ఎంటర్టైన్మెంట్,ఈవెంట్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నూతన సంవత్సరం తొలిరోజు,ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకొని యువతి యువకులు వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.ప్రధానంగా తల్లిదండ్రులు తమ యుక్తవయసు పిల్లలకు మైనర్ పిల్లలకు బైక్స్ కార్లను ఇచ్చినచో వారు వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం మత్తు నడపడం వలన ప్రమాదాలు జరిగి దాని వలన వారికిగాని,వారివల్ల ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈవిషయంలో తల్లిదండ్రులు అప్రమత్తతో ఉండాలి. గ్రామాలలోడ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు,అతివేగం ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు,త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక తనిఖీ కూడా ఏర్పాటు చేశామన్నారు.నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని సిపి ప్రజానీకాన్ని కోరారు.

## అసత్య ప్రచారాలను నమ్మవద్దు- జిల్లా ఎస్పీ జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక- డిసెంబర్ 31:- ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు జిల్లా ప్రజలను అసత్య ప్రచారాల ద్వారా సోషల్ మీడియాలో కొంతమంది కావాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా ఎస్పీ డా.కి.జానకి షర్మిల ఐపిఎస్ పత్రిక ప్రకటనలో ఈ విధంగా తెలియజేసారు.
మంగళవారం తెల్లవారుజామున భైంసా నాగదేవత గుడిలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ గల హుండిని పెకిలించే క్రమంలో హుండి సమీపంలోని టైల్స్ పగిలిపోయాయి.
ఇంతకుమించి దేవాలయంలో ఎటువంటి నష్టం జరగలేదన్నారు.
సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు ప్రచారం అవుతున్నాయి కాబట్టి ప్రజలు సోషల్ మీడియాలో ప్రచారం
అవుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఎస్పి విజ్ఞప్తి చేశారు. ఇట్టి అసత్య ప్రచారాలు చెసే వారిపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడుతాయని తెలియజేసారు

## ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నూతన ముందస్తు వేడుకలు...



జగిత్యాల జిల్లా డిసెంబర్ 31(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య మహిళా ఆధ్వర్యంలో పట్టణంలో పాటు మండలంలోని 32 గ్రామాల్లో 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానిస్తూ ఘనంగా నిర్వహించారు.

# లాభాల బాటలో 'డెయిరీ' నడిపించాలి



ఎర్రుపాలెం, : పాల వ్యాపారాన్ని విస్తృతం చేస్తూ ఇందిరా మహిళా డెయిరీని లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరీని గురువారం సందర్శించిన కలెక్టర్.. పాల వ్యాపారం, రోజువారీ అమ్మకాల గురించి మహిళా రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ డెయిరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మంచి లాభాలు వస్తేనే స్వయం సహాయక సంఘాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సంఘ సభ్యులకు ఆదాయం పెంచాలనే ఆలోచనతో సమన్వయంతో పనిచేయాలన్నారు. స్వయం సంఘాల పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్లో శిక్షణ ఇస్తామన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలన్నారు. పాల వ్యాపారంతో ప్రతి మహిళ నెలకు దాదాపు రూ.15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందన్నారు.

### నగ్న ఫోటోలతో బెదిరించి

# పలుమార్లు హత్యాచారం

## పోలీసులను ఆశ్రయించిన యువతి

తెలంగాణ పత్రిక 1 జనవరి 2025 నవాబుపేట మండలం. నగ్న ఫోటోలు తీసి పలమాలు హత్యాచారం చేసిన ఘటన మండల పరిధిలోని మరికల్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నవాబుపేట మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన ముస్లింలు అనే యువకుడు తీసిన ఫోటోలను తన ఫోన్లో నుంచి తొలగిస్తానని లేదంటే వాటిని వాట్సాప్ ఫేస్బుక్ గ్రూపులలో షేర్ చేస్తానని భయభ్రాంతులకు గురిచేసి పలుమార్లు హత్యాచారానికి పాల్పడ్డాడు. విసుకు చెందిన మహిళ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది తన జీవితంతో ఆటలాడుతున్న నరసింహులు పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరింది. అయితే గతంలో ఆమెతో గడిపిన వీడియోలను భర్తకు మరియు తన కుమారునికి చూపించడంతో విసుగు చెందిన భర్త మహిళను పుట్టింటికి పంపించారు. నర్సింలు చేసిన పనికి తను తన కుటుంబానికి పిల్లలకు దూరమై తల్లి గారి



ఇంటి దగ్గర కుమిలిపోతూ ఉన్నానని బోరుమంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మానవుల అక్రమ రవాణా పట్ల అవగాహన

### - బిపోలీసు హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నరసింహారావు

**తెలంగాణ పత్రిక ఖమ్మం : వైరా (డిసెంబర్ 31)** మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు స్కోప్ ఆర్డి మై చాయిసేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాలడుగు లో గల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తు దని తెలిపారుబాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు




అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత జిల్లా న్యాయ సేవ అధికార పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మనియెల్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ డివిజన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 31:**నూతన సంవత్సరాన్నిపురస్కరించుకొని మిర్యాలగూడ డివిజన్ ప్రజలకు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ శుభాకాంక్షలు తెలిపారు. 2025 వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపు నందించే



సంవత్సరం కావాలని సబ్ కలెక్టర్ అభిలషించారు.

# కోటగిరిలో పంట కాలువను పరిశీలించిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు



**కోటగిరి( తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31.**కోటగిరి మండల కేంద్రంలోని 189వ సర్వే నంబర్ ఉన్న పంట కాలువను కోటగిరి గ్రామానికి చెందిన వ్యక్తి 50 ఎకరాలకు సాగునీరు అందించే పంట కాలువను పూడ్చివేయడంతో ఆ శివారులో ఉన్న రైతులు బోధన్ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ ఆదేశం



అనుసారం రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు కాలువ పూడ్చివేసిన ప్రదేశాన్ని పరిశీలించారు. కాలువను పూడ్చివేసిన వ్యక్తిపై విచారణ జరిపి చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేస్తామని రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు రైతులకు తెలిపారు.

# దుబ్బాక నియోజకవర్గ మేరు నూతన కమిటీ ఎన్నిక

**దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్31(తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గం మేరు నూతన కమిటీని మిరుదొడ్డిలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, గౌతమ్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్, సలహాదారు లుగా లింగం, వెంకటేష్, తిరుపతి, చిత్తారి, రమేష్, వినయ్, శ్రీనివాస్, సంతోష్, శరత్, తదితరులను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడిన మేరు కులస్తులకు ప్రభుత్వం కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి కులవృత్తుల వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్ కుట్టే టెండర్లు మేర కులస్తులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలోని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజాలంధరికి

# నూతన సంవత్సర శుభకాంక్షలు

### నూతన సంవత్సరంతో ప్రజల కు శుభ ఘడియలే !

### అశ్వారావుపేట ఎమ్మెల్యే మీ జారే ఆది నారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్రం నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో నియోజకవర్గ ప్రజలు రాబోయే రోజుల్లో ఎలాంటి కష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఉండబోదని నియోజకవర్గ ఎమ్మెల్యే మీ జారీ ఆదినారాయణ. గత బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు 2024 సంవత్సరంలో విముక్తి కలిగిందని రాబోయే పది సంవత్సరాల కాల పరిమితులు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్ని రకాలుగా సహకారాలు



అందిస్తుందని అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు అవుతుందని అటువంటి పథకాల వల్ల అనేక మంది పేద ప్రజలకు మేలు జరుగుతుంధీ. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ ముంధస్తుగ సంక్రాంతి శుభాకాంక్షలు. మీ ఎమ్మెల్యే జారే ఆది నారాయణ.

# పనిచేసి నెలలు గడుస్తున్నా వేతనాల కోసం ఉపాధిహామీ కూలీల ఎదురుచూపులు

### - డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరివేణు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక)**గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేసి కూలీలు వేతనం నెలల తరబడి ఎదురుచూస్తున్నారని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పేర్కొన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్ మండల్ జాలిగామ గ్రామంలో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీల తరపున వేణు మాట్లాడుతూ నెలలు గడుస్తున్న చేసిన పనికి డబ్బులు రాక ఉపాధి హామీ పనికి వెళ్లడానికి కూలీలు నిరాకరిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం 300 రూపాయలు పేరుకే తప్ప వచ్చిన దాఖలాలు లేవన్నారు. అప్పుడు ఎలా వచ్చాయో ఇప్పుడు కూడా 100 నుండి 150 రూపాయలు అది కూడా నెలలు గడుస్తున్న క్రమంలో వస్తున్నాయన్నారు. జాలిగామ గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం చాకలి లచ్చయ్య, శాతం రాములు గజ్వేల్ నుండి వస్తుండగా జాలిగామ రింగ్ రోడ్ నుండి పెద్దరపల్లి వరకు రోడ్డు పక్కన చెట్లు చుట్టూ గడ్డి చెక్కడం నర్సరీలో ఇతర పనులు చేసి సంవత్సరాలు గడుస్తున్న వారికి ఇంకా బకాయి పైసలు ఉన్నాయని



కూలీలు తన దృష్టికి తెచ్చారన్నారు. ఆరు నెలల క్రితం నల్ల చెరువులో దాదాపు 100 మంది పైబడి చేసిన పనికి 120-130 రూపాయలు తప్ప మిగతా పైసలు ఇంకా కొంతమంది కూలీలకు మొత్తానికే రాని పరిస్థితి ఉందన్నారు. దాదాపు గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని, కేంద్ర ప్రభుత్వం పెంచిన 300 రూపాయలు కూలీలకు వచ్చే విధంగా పెండింగ్ ఉన్న డబ్బులు యధావిధిగా వెంటనే పరిష్కరించాలని చేయాలని ప్రభుత్వానికి మండల స్థాయి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కూలీలు రాజ లింగంగౌడ్, యాదగిరి, నరసమ్మ, లక్ష్మి, యాదవ, బీరవ్వ, పెంటయ్య, లచ్చయ్య, బాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు

# తెలిపిన బిఆర్ఎస్కెవి మండల అధ్యక్షులు పేర్ల రమేష్

**కుకునూరుపల్లి, డిసెంబర్ 31,(తెలంగాణ పత్రిక):**కుకునూరుపల్లి మండల ప్రజలకు మండల బిఆర్ఎస్కెవి అధ్యక్షులు, ఆటో యూనియన్ ల నాయకుడు పేర్ల రమేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలం నుండి ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయాన్నారు. ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం తీసుకరావడంతో ఆటోలలో ప్రయాణం చేయడానికి ప్రయాణికులు ఆసక్తి చూపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కార్మిక, కర్షక కుటుంబాలను ప్రభుత్వాలు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేసారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో తాము వ్యతిరేకం కాదని ఆయన పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల చెదిరిపోయిన ఆటో కార్మికులకు ప్రభుత్వం



ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశలు కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రతి ఆటో కార్మికుడి ప్రభుత్వం నెలకు కొంత ఆర్థిక సహాయం చేయాలనీ ఆయన కోరారు. పైనాన్స్ లలో ఆటోలు కొనుక్కున్న ఆటో కార్మికులు ఫైనాన్స్ చెల్లించలేక ఆటోలు అమ్ముకుంటున్నారని ఆయన తెలిపారు. ఆటోలనే నమ్ముకొని జీవితాలను గడిపిన ఆటో కార్మికుల కుటుంబాలు ప్రస్తుతం రోడ్డున పడ్డాయని ఆయన బాధను వ్యక్తం చేసారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన అన్ని వర్గాలను సమానంగా చూసినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంలో కనీళ్ళు కార్చిన ఆటో కార్మికుల కుటుంబాల కన్నీళ్లు ఇకనైనా రేవంత్ సర్కార్ తుడిచే ప్రయత్నం చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేసారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సుఖంగా ఉండాలని కోరుకుంటూ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ధర్మ చెరువు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్తులందరిపై ఉంది

### - సామాజిక కార్యకర్త ఉమర్ ఖాన్

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక):**గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామంలోని ధర్మ చెరువు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామస్తులు అందరిపై ఉందని సామాజిక కార్యకర్త ఉమర్ ఖాన్ అన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ బొబ్బాయిపల్లి గ్రామంలో ఒకప్పుడు నీటితో నిండుకుండలా ఉన్న ధర్మచెరువు ప్రస్తుతం రెండు బాగాలుగా విభజనకు గురైందని పేర్కొన్నారు. విభజనకు గురైన ఒక భాగం ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి వెళ్లిందని, మరో భాగం నీరు లేక వెలవెలబోతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన సంబంధిత అధికారులు ధర్మచెరువును రక్షించేందుకు కదలాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ధర్మ చెరువు ఆక్రమణ విషయంపై గ్రామస్తులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా కలెక్టర్ మనుచౌదరి స్పందించి ధర్మ చెరువు అన్యాక్రాంతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కుకునూరుపల్లి తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డిని ఆదేశించడం పట్ల ఉమర్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. కావున తహసిల్దార్ వెంటనే చెరువును



సందర్శించి అన్యాక్రాంతానికి గురైన విభజన భాగాన్ని స్వాధీనం చేసుకొని ధర్మ చెరువుకు పునర్వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. బొబ్బాయిపల్లి గ్రామ ప్రజల ఆవేదనను అర్థం చేసుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాలను కుకునూరుపల్లి తహసిల్దార్ వెంటనే అమలు చేయాలని కోరారు.

# ఘనంగా బీజేపీ నాయకులు దారం గురువారెడ్డి జన్మదిన వేడుకలు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి జన్మదినం పురస్కరించుకుని గజ్వేల్ బీజేపీ కార్యాలయంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ బీజేపీ శ్రేణులతో కలిసి దారం గురువారెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మనోహర్ యాదవ్ మాట్లాడుతూ దారం గురువారెడ్డి ప్రజా సమస్యలపై పోరాడుతూ, నిత్యం ప్రజాసేవలో మమేకమై మంచి గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. దారం గురువారెడ్డి తెలంగాణ రాష్ట్ర సమయంలో తన వంతు పాత్రను చక్కగా పోషించారని గుర్తు చేశారు, బీజేపీ ఆధ్వర్యంలో దారం గురువారెడ్డికి చిరు సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ



నాయకులు కుడిక్యాల రాములు, నాగు ముదిరాజ్, బారు అరవింద్, కాశమైన సందీప్, మల్లేశం, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

# డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలండర్, డైరీ ఆవిష్కరణ

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 3, (తెలంగాణ పత్రిక):**2025 డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్, డైరీలను జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని జిల్లా విద్యాధికారి కార్యాలయములో శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేసేటువంటి సంఘంగా అభివర్ణించాడు. ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అదే విధంగా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ వృత్తి నిబద్ధత సామాజిక బాధ్యతగా నిర్వర్తిస్తుందని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్, ఏడి వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్వోలు రామస్వామి, రంగనాథ్, సూపరెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రభాను, కిష్టయ్య, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, కార్యదర్శులు మల్లయ్య, రాజయ్య,




మనీష్ కుమార్, సత్యనారాయణ, దివాకర్, బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా కుమ్మరి యాదగిరి

**తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి** :కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీసీ నాయకుల సమావేశంలో, బీసీ రాజ్యాదికార సమితి రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత మాట్లాడుతూ బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా పిట్లంకు చెందిన కుమ్మరి యాదగిరి ని నియమించడం జరిగిందన్నారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత గారికి, ఇతర రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ జిల్లాలో సంఘం అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాదికార సమితి రాష్ట్ర నాయకులు కాముని సుదర్శన్ నేత, చింతల శంకర్, రాజయ్య, శ్రావణ్ కుమార్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, సదాశివ నగర్ మండల్ ఇన్చార్జి రాజు, కామారెడ్డి పట్టణ నాయకులు అల్వాల గోపాల్, పెంటయ్య, పిట్లం బుబు మేస్త్రి, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# పివియన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పై స్కోడ కారు బీభత్సం...



రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 31,తెలంగాణ పత్రిక.. పి వి ఎన్ ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పై స్కోడా కారు బీభత్సం సృష్టించిన సంఘటన వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పీవీ ఎన్ ఆర్ ఎక్స్ప్రెస్ వే పై మంగళవారం స్కోడా కారు బీభత్సం సృష్టించింది ముందు వెళుతున్న కారు ను స్కోడా కారు ఢీ కొట్టడం తోరెండు కారుల్లో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలు కావడం తో పెను ప్రమాదం తప్పింది.ఐతే ప్రమాదం జరిగిన వెంటనేఎయిర్ బెలూన్స్ ఒపెన్ కావడంతో తప్పిన ప్రమాద తీవ్రత. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం అని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ ను పోలీసులు క్లియర్ చేసారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ బోల్తా..

**-హెూంగార్డు కి గాయాలు..**



ముస్తాబాద్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను బ్లూ కోర్టు సిబ్బంది శ్రీనివాస్ వెంకటి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కు తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ మూడవది విజయ్ అతివేగంగా వెళ్లడంతో రోడ్డు గుంతలుగా ఉండడంతో ఇసుకతో ఉన్న ట్రాక్టర్ ట్రాలీ సైడ్ ఒక పక్క బోల్తా పడడంతో ట్రాలీపైన కూర్చున్న హెూంగార్డ్ వెంకటి కింద పడగా ముఖానికి మోకాలుకు స్వల్ప గాయాలు అయ్యాయి.. పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# విగ్రహ ప్రతిష్టాపన కోసం చెక్కు అందజేత



మల్లాపూర్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక) ముత్యంపేట ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యనారాయణ రెడ్డి సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన కోసం 21,000/వేల రూపాయల చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు సిఆర్పి దేవరెడ్డి, ఉపాధ్యాయుడు జగన్మోహన్,వాకిటి బుచ్చిరెడ్డి,మారు లింగారెడ్డి, వంగ అశోక్,నిమ్మల విజయ్,దామా రాజు,లైసెటట్టి శంకర్, బొలిశెట్టి అశోక్,బూస చిన్న రాజం, మరి పెల్లి చిన్న రాజం,కారోబర్ శ్రీనివాస్.

# న్యూఇయర్ సందర్భంగా పంజాబ్ పోలీసుల సెటైరికల్ ఆఫర్... స్పందించిన ఆనంద్ మహీంద్రా

న్యూఇయర్ వేడుకల సందర్భంగా పంజాబ్ పోలీసులు ఇచ్చిన ప్రత్యేక ఆఫర్ల పట్ల ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా స్పందించారు. న్యూఇయర్ వేడుకల సందర్భంగా యువతను అప్రమత్తం చేసేందుకు పంజాబ్ పోలీసులు కొత్త తరహా సూచనలు జారీ చేశారు. 2025 కొత్త ఏడాది నేపథ్యంలో అధికంగా మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్ల మీద గొడవలు చేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే ప్రత్యేక ఆఫర్లు అందజేయనున్నట్లు పోలీసులు హెచ్చరిక చేసేలా ఆఫర్లు ప్రకటించారు. పై చర్యలకు పాల్పడితే పోలీస్ స్టేషన్‌లోకి ఉచిత ఎంట్రీ ఉంటుందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇస్తామని సెటైరికల్ ఆఫర్లు ప్రకటించారు.

# యావర్ రోడ్ విస్తరణకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రికి నివేదిస్తాం

**-ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల ప్రతినిధి, డిసెంబర్ 31, (తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో శాసనమండలి సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల శాసనసభ నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రాంతానికి కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరం మన అందరి జీవితాలలో వెలుగులు నింపాలని సభ్య సమాజం అంతా కూడా సుఖశాంతులతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. జగిత్యాల శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఎన్నిక వచ్చిన ప్రధానంగా చర్చకు వచ్చేది యావర్ రోడ్ విస్తరణ ఏ రాజకీయ పార్టీ అయిన ఏ అభ్యర్థి అయిన వాస్తవంగా కూడా జగిత్యాల పట్టణం ప్రధాన దారి యావర్ రోడ్ వాస్తవంగా యావర్ రోడ్ 40 ఫీట్ తదుపరి కాలంలో నేను 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు విస్తరింపబడడం 60 ఫీట్లు మనం అమలు చేసుకోవడం కొంత మేరకు మనకు ఉపయోగానికి వచ్చిందన్నారు. తదుపరి కాలంలో యావర్ రోడ్ రద్దీ పెరగడంతో ట్రాఫిక్ డైవర్షన్ కోసం బైపాస్ రోడ్ వేసుకున్నాం బైపాస్ రోడ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందో దానితో కొంతమేరకు ట్రాఫిక్ డైవర్షన్ జరిగిందని దానితోపాటు పట్టణం కూడా విస్తరింపబడిందన్నారు. తదుపరి కాలంలో పెరుగుతున్నటువంటి జనాభా వాహన రద్దీ దృశ్య 60 ఫీట్ల రోడ్ 100 ఫీట్లు చేయాలని ఆలోచన ప్రజలలో కానీ ప్రజాప్రతినిధులలో కానీ రావడం 2016 2017 అప్పటి మున్సిపల్ 60 ఫీట్ల నుండి 100 ఫీట్లకు విస్తరింప చేయబడే విధంగా మున్సిపల్ ఆమోదంతో పాటు కమిషనర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ నివేదించారు. వారు కూడా పరిశీలించి గుర్తించి విస్తరింప చేయవలసిన ఆవశ్యకత ఉందని ప్రభుత్వానికి నివేదింప చేయబడడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపించారన్నారు. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకోకపోవడం తదుపరి 2018 ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం అప్పుడు 60 ఫీట్లను 100 ఫీట్లకు విస్తరింప చేయడానికి నిర్ణయం తీసుకున్నారన్నారు. రోడ్డు విస్తరణ అమలులుకు వచ్చేసరికి కేవలం ఎక్కడ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయో అక్కడ మాత్రమే దానిని 100 ఫీట్ల వరకు విస్తరింపచేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ ప్రాపర్టీస్ ఎక్కడ వచ్చిన వాటికి మనం పరిహారం చెల్లించాల్సి ఉంటుంది ప్రభుత్వం ప్రైవేట్ ప్రాపర్టీస్ చెల్లించాల్సిన పరిహారం చెల్లింపచేయడానికి కావలసిన నిధులు సమకూర్చలేకపోవడంతోని ఈ ప్రైవేట్ ప్రాపర్టీస్ ఎక్కడ ఉన్నాయో అక్కడ 100 ఫీట్లు అమలు చేసుకోలేకపోయాం అన్నారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాల ముందు 100 ఫీట్లకు విస్తరింప చేశారని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రైవేట్ ప్రాపర్టీస్ పరిహారానికి నిధులు సమకూర్చలేకపోవడం దానితో ఆ రోడ్ ఆశించిన మేరకు వినియోగంలోకి రాకపోవడం



ప్రజలలో ఇప్పటికి కూడా సమస్య ఆత్మకంగా ఉన్నదన్నారు. ప్రభుత్వం మారడం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం నాకు శాసనసభ్యుడిగా అవకాశం లభించుకున్న ఇక్కడి స్థానిక పౌరుడిగా బాధ్యతగా శాసనమండలి సభ్యుడిగా ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ప్రధానంగా జగిత్యాల పట్టణానికి సంబంధించి ఈ రోడ్డు యావర్ రోడ్ సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్తే వారు నివేదిక కోరారు స్థానిక మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ కి పంపారన్నారు. జిల్లా కలెక్టర్ పరిశీలింప చేసి 100 ఫీట్ల రోడ్ ను గుర్తించి నిధులు ఏ మేరకు అవసరం పడుతుందని అంచనా రూపొందించి ప్రభుత్వానికి నివేదించారని, ఈ నివేదిక ప్రభుత్వంలో ఉన్నది ముఖ్యమంత్రి కి ఇక్కడున్న పరిస్థితి లో ఈ యావర్ రోడ్డు విస్తరణ అత్యంత ఆవశ్యకత సంతరించుకున్నటువంటి అంశం పట్టణ అభివృద్ధి శాఖ కూడా ముఖ్యమంత్రి ఆధీనంలోనే ఉందనీ ఈ అంశాన్ని ప్రాధాన్యతో తీసుకొని జగిత్యాల జిల్లా కేంద్రం కావడం రద్దీ పెరిగిపోయింది దాని దృశ్య ఒక 100 కోట్లు జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతోని పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ యావర్ రోడ్ 100 ఫీట్లకు విస్తరణకు కావలసిన నిధులను సమకూర్చడం ప్రధాన బాధ్యతగా తీసుకొని నేను సీఎంకి ఇచ్చిన లేక కు అనుగుణంగా తీసుకొని కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించారన్నారు. నూతన సంవత్సరం రేపు ఫిబ్రవరి మార్చిలో బడ్జెట్ వస్తుంది రేపు వచ్చే బడ్జెట్ లో నిధుల సమకూర్చేవిదంగా ప్రభుత్వానికి నివేదించాలి అని భావనతోని ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా ఈ అంశాన్ని వారి దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందన్నారు.యావర్ రోడ్ విస్తరణకు కావలసిన నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయేటువంటి నూతన సంవత్సరంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని ఆశిస్తూ మన జగిత్యాల ప్రాంతానికి సంబంధించి యావర్ రోడ్ విస్తరణకు 100 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిస్తున్నానన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఐపిఎస్ విద్యార్థులు




సుల్తానాబాద్,డిసెంబర్-31 (తెలంగాణ పత్రిక): స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్ బాల్,బేస్ బాల్ పోటీలలో ముగ్గురు రజిత పథకాలు సాధించి వారి సత్తా చాటారు.డిసెంబర్ 24,25,26 తేదీలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన 9వ సాఫ్ట్,బేస్ బాల్ సబ్ జూనియర్స్, యూత్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎస్ నిఖిల్, శ్రీయాన్ వర్షిత్, సిహెచ్ వర్షిత్ రజత పతకం సాధించి వారి సత్తా చాటారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో పథకాలు సాధించడం చాలా అభినందనీయమని అన్నారు. క్రీడలలో రాణించడం వలన చదువు పై దృష్టి,క్రమశిక్షణ వెలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ,సతీష్ తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వీట్ హౌస్ ను ప్రారంభించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31యం యన్ ఆర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ ,బేకరీ ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిర్వాహకులతో కలసి ప్రారంభించారు... నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను శాలువాతో సన్మానించారు... నూతనంగా ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ యాజమాన్యానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మాజీ జడ్పిటిసిలు కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్ , పుల్లారెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు...

# ల్యాణాచార్యులకు ఘనంగా సన్మానం



మెట్టుపల్లి, 31,డిసెంబర్, ( తెలంగాణ పత్రిక ).మనుమయ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో కోరుట్ల మండలం అయిలాపుర్గ్రామానికి చెందిన బెజ్జారపు కళ్యాణాచార్యులు సాహిత్య రంగంలో కృషి చేస్తున్న ఆయనను సంఘ అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య, సంఘ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం అధ్యక్షుడు పులిమామిడి చంద్రయ్య మాట్లాడుతూ వీరు సాహిత్య కృషిని చేస్తూ పలు పురస్కారాలు పొందుతూ సంగీత సాధనలో తన వృత్తి వడ్రంగంలో కూడా వివిధ కళాకృతులను తయారుచేసి పలువురి ప్రశంసలు మన్ననలను పొందుతూ తన కళలను ఫేస్బుక్ వాట్సాప్ ద్వారా నలుగురికి పంచుతూ కవి బెజ్జారపు కళ్యాణాచార్యులు మున్నీమధ్యనే జ్యోతిష్య శాస్త్రంలో మాస్టర్ ఆఫ్ ఆస్ట్రాలజీ పట్టభద్రులైనారు వీరి సాహిత్యాన్ని గుర్తిస్తూ మాస్టర్ ఆఫ్ ఆస్ట్రాలజీ పట్టభద్రుడైన సందర్భముగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం తరపున అభినందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య ,సుద్దాల హనుమాన్లు, రవీందర్, లక్ష్మణ్ గోవర్ధన్, వెంకన్న ,దేవయ్య, నవీన్ ,రాజేందర్ ,దామోదర్, లక్ష్మీరాజం, రాజశేఖర్, రాజు విట్టల్ ,గంగాధర్ ,రాజేశ్వర్, శ్రీధర్ ,రామకృష్ణ మురళి ,తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికుల హమాలీల కూలీరేట్లను పెంచాలి

**-ఆందోళనలు నిర్వహించి సంబంధిత అధికారులకు వినతి పత్రము అందజేత**

**-ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం**




నర్సంపేట డిసెంబర్ 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్లోని పోస్ట్ ఆఫీస్ ఏరియాలో జరిగిన హమాలీ కార్మికుల సమావేశం భైరబోయిన ఐలయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడిన ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది.వరంగల్ జిల్లాలోని వివిధ రంగాలలో పనిచేయుచున్న అసంఘటిత కార్మికుల కూలీల రేట్ల ఒప్పందం, ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి లేబర్ కమిషనర్ ఆధ్వర్యంలో, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తో చర్చలు జరిపి, అసంఘటిత కార్మికుల కూలి రేట్ల పెంపు నిర్ణయం చేయడం జరుగుచున్నది. అట్టి గత ఒప్పందం 21 డిసెంబర్ 2024 తో ముగిసినందున పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో ఉంచుకొని, అసంఘటిత కార్మికుల హమాలీల కూలీరేట్లను పెంచాలని, గత నెల రోజులుగా వివిధ రూపాలలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐఎఫ్టియు (న్యూ)వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించి సంబంధిత అధికారులకు వినతి పత్రములు సమర్పించడం జరిగినది.ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి జరుగుచున్న అసంఘటిత కార్మికుల కూలీ రేట్ల పెంపుదల విషయంలో, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వరంగల్ వారు మరియు లేబర్ కమిషనర్ , కార్మికుల జీవన పరిస్థితులను కనీసం పరిగణలోకి తీసుకోకుండా, కొన్ని వాలంటీటీర్ కార్మిక సంఘాల నాయకులను ఎంచుకొని, ఈ చర్చల ప్రతినిధులుగా పిలుచుకొని, వారికి థాయిలాలు ఇస్తూ, కార్మికుల కూలీల పెంపుదల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి చూపకుండా, తూతూ మంత్రంగా వ్యవహరించి చేతులు దులుపుకుంటూ, చర్చల ప్రక్రియను ముగిస్తున్నారు. ఈ చర్చల ప్రక్రియను బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన లేబర్ కమిషనర్, తదిత అధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్లు ప్రేక్షక పాత్ర వహిస్తూ, చాంబర్ ఆఫ్ కామర్స్ వరంగల్ వారు కార్మికుల కూలి రేట్లు ఎంత పెంచాలి అనుకుంటే, అంత మాత్రమే పెంచుటకు ఆమోదం తెలుపుతున్నారు. ఇది గత కొన్ని ఒప్పందాలను పరిశీలిస్తే బహిర్గతం అవుతున్న వాస్తవం,వరంగల్ ఉమ్మడి జిల్లా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ఒకటి రెండు కార్మిక సంఘాలను పెట్టుకుని, జిల్లా అధికార యంత్రాంగాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని, చర్చల ప్రక్రియను కొనసాగిస్తూ వ్యవహరిస్తున్న తప్పుడు విధానాలను మానుకోవాలని, ప్రస్తుత కార్మికుల జీవన విధానాన్ని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని, పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలి తదితర కార్మికుల కూలీరేట్లను పెంచాలని, ఆ వైపుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆలోచన చేయాలని కోరుతున్నాము. అలాగే ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చి, వివిధ రంగాలలో పనిచేయుచున్న హమాలీ మరియు తదితర కార్మికులకు ఈ జిల్లాలో జరుగుతున్న ఒప్పందపు కూలీరేట్లను, వేతనాలను వలస కార్మికులకు ఇచ్చే విధముగా, అధికారులు యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ అసంఘటిత రంగంలో మన వరంగల్ జిల్లాలో ప్రధానంగా రైస్ మిల్స్, కాటన్ జిన్నింగ్ మిల్స్, గోదాములు, ట్రాన్స్పోర్టులు, మిర్చి యార్డ్స్, గ్రేన్ మార్కెట్లు, కోల్డ్ స్టోరేజీలు, తౌడు మిల్లులు,షాప్స్, ఐరన్ షాప్స్, సిమెంట్ షాప్స్ ,కిరాణం షాప్స్, కర్రకోత మిల్లులు, ధాన్యం కొనుగోలు సెంటర్లు, పత్తి, మొక్కల కొనుగోలు సెంటర్లు, చిన్న చిన్న పరిశ్రమలలో హమాలీలు, గుమస్తాలు, బ్రిక్స్ కార్మికులు, వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు తదితర కార్మికులు, వేలాది మంది కార్మికులు పనిచేయడం జరుగుతున్నది. ఇక్కడి లోకల్ కార్మికులే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కార్మికులు కూడావచ్చి పని చేయటం జరుగుచున్నది. ఆ కార్మికులకు కనీస వేతనాలు అందక వారి కుటుంబాలు కడు పేదరికంలో కూడుకుపోతున్నాయి. అలాగే భవన నిర్మాణ రంగంలో పనిచేయుచున్న కార్మికుల కుటుంబాల పరిస్థితి మరింత దుర్భరమైన జీవనాన్ని గడుపుతున్నారు.ఒక దిక్కు కేంద్రంలోని బిజెపి సర్కార్, అనేక సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా మార్చివేసి కార్మికుల హక్కులను హరించివేసి, దేశీయ పరిశ్రమలను నష్టాల ఊబిలోకి నెట్టివేసి, కార్మికుల శ్రమను కారు చౌకగా సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతూ, కేంద్రం తీసుకువచ్చిన సవరన చేసిన కార్మిక చట్టాల అమలుకు పూనుకుంటున్నది.మరోవైపున కరోనా వైరస్ మూలంగా లక్షలాది దేశీయ పరిశ్రమలు మూతపడి, కోట్లాదిమంది కార్మికుల ఉపాధి దెబ్బతిని వారి జీవితాలు రోడ్లపాలైనవి, ఇదే అదనుగా భావించిన పెట్టుబడిదారి వర్గాలు, ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకుల ధరలను రెండు, మూడు రెట్లు పెంచి వేసి, ప్రజల రక్త మాంసాలను జుర్రుకుతిని లక్షలకోట్ల రూపాయలను పోగు చేసుకున్నారు. ఇలాంటి దారుణమైన స్థితిలో కార్మిక వర్గానికి, పేద ప్రజానీకానికి అండగా నిలవాల్సిన పాలకులు చట్టం ప్రకారం, ధర్మం ప్రకారం వీరికి అండగా నిలబడకుండా, పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. సామాన్య ప్రజలను కార్మికులను మరింత కష్టాల ఊబిలోకి నెట్టివేస్తు న్నారు.ఇలాంటి పరిస్థితులలో వివిధ రంగాలలో పనిచేయుచున్న అసంఘటిత కార్మికులందరూ ఐక్యంగా నిలబడి, పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెంచుకొనుటకు ఐక్యంగా పోరాడాలని, కార్మిక వర్గానికి మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్ టి యు ( న్యూ ) అనుబంధం పిలుపునిస్తోంది.డిమాండ్స్,1) వివిధ రంగాలలో పనిచేయుచున్న హమాలీ, తదితర కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న కూలీరెట్ల పైన 50 శాతం కూలి రేట్లు పెంచి ఇవ్వాలి,2) హమాలీ కార్మికులకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.3) 50 సంవత్సరములు నిండిన హమాలీ కార్మికులకు నెలకు 5000 రూపాయల పింఛన్ ఇవ్వాలి,4) ఇండ్లు లేని నిరుపేద హమాలి, తదితర కార్మికులకు పక్కా ఇండ్లను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి,5) ప్లాస్టిక్ బస్తాలలో ధాన్యం తీసుకురావటం నిలిపివేయాలి,6) ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులకు కూడా ఇక్కడ జరిగిన ఒప్పంద కూలీరేట్లను అమలు చేయాలి, ఇవ్వాలి,7) అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తేవాలి. కనీస వేతనాలను అమలు చేయాలి,8) ఎనిమిది గంటల పని దినాన్ని అమలు జరపాలి,9) కార్మికులు పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు అయిన టాయిలెట్స్, త్రాగునీరు, విశ్రాంతి షెడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలి,10) కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలి,ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు డిఎల్ఎస్ శ్రీనివాస్, ఉప్పు మహేందర్, గజ్జల కృష్ణ, గంగుల రవి, రమేష్, బిక్షపతి, మహేష్, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.విప్లవాభి వందనాలతో...కామ్రేడ్ బైరబోయిన ఐలయ్య మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్, ఏఐఎఫ్టియు న్యూ అనుబంధం వరంగల్ జిల్లా అధ్యక్షులు,

# కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ, మహమ్మదీయ కాలనీ లో అధికారులతో కలిసి పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక)తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ మరియు మహమ్మదీయ కాలనీ లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు.రోడ్స్, డ్రైనేజీ గురించి స్థానిక ప్రజలతో చర్చించి వారు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ , వాటర్ వర్క్ డీజీఎం సతీష్ మరియు ఏ ఈ లు సూరజ్ , రోహిత్ ఎలక్ట్రిక్ ఏ ఈ సత్యనారాయణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ , మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ,గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావుఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ,ప్రవేశాలకు దరఖాస్తు



జగిత్యాల,డిసెంబర్ 31(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానంతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేత నిర్వహింపబడుతున్న సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావుఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ,సాధారణ గురుకుల పాఠశాలల్లో 2024-25 సంవత్సరానికి ఐదవ తరగతి నుండి 9 వతరగతి ప్రవేశానికి ఉద్దేశించిన ప్రవేశపరీక్ష టిజిసెట్ - 2025 కు ఆన్ లైన్ లో ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, జగిత్యాల పి.వెంకటేశ్వర్ రావు తెలిపారు.2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4 నుండి 8వ తరగతి వరకు చదువుచున్న యస్ సి, యస్ టి, బిసి, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకోవటానికి అర్హులు అని తెలిపారు. తల్లి దండ్రుల వార్షికాదాయము పట్టణాలలో రెండు లక్షలు మరియు గ్రామీణ ప్రాంతాలలో లక్షా యాభై వేల రూపాయల లోపు ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు అంతర్జాలం ద్వారా %ఘఘ్.ంఘతీవఅం.ఖ.అఅ% లేదా %ఫ్ట్రజూ:̄//స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ ద్వారా రూ.100/- మాత్రమే రుసుము చెల్లించి అంతర్జాలం ద్వారా పేరు నమోదుచేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షలో కనబర్చిన ప్రతిభ మరియు విద్యార్థులు ఎంపిక చేసుకున్న పాఠశాలల ప్రాధాన్యత ప్రకారం ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు. ఎంపికయిన విద్యార్థులకు ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధనతో పాటు ఉచిత భోజన,వసతి సదుపాయాలు కల్పించ బడతాయి.ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు ప్రాస్పెక్టస్ ల కొరకు పై వెబ్ సైట్ లను సంప్రదించవచ్చని తెలిపారు. ధరఖాస్తులు సమర్పించుకోవటానికి ఇప్పటికే ప్రారంభమైనవి మరియు చివరి తేది: 01.02.2025. ఈ ప్రవేశపరీక్ష 23.02.2025 నాడు నిర్వహించబడుతుందని తెలిపారు.

# భారతీయ సనాతన ధర్మం అంతరాత్మ గోమాత - బిజెపి మేడ్చల్ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రికభారతీయ హిందూ సమాజానికి ఆయువుపట్టు లాంటి అంశం గోమాతను సేవించడం అటువంటి గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని హత్తర ఉద్దేశంతో కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సుమారు 4900 కిలోమీటర్లు 14 రాష్ట్రాల గుండా ప్రయాణం చేస్తున్నటువంటి బాలకృష్ణ గురుస్వామి మహాపాదయాత్రను చౌటుప్పల్లో కలిసి సంఘీభావం తన యొక్క సంతోషాన్ని వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా భారత జీవన విధానం పూర్తిగా గోవుతో ముడిపడి ఉన్నదని అటువంటి గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాల్సిన అవసరం ఆవశ్యకతను వివరిస్తూ గోమూత్రం జీవామృతం వంటి అంశాలను తెలియజెప్పుతూ ముందుకు



సాగుతున్న బాలకృష్ణ స్వామి మరియు వారి బృందం ఆవిరాల శ్రమకు ఫలితం తప్పక సిద్ధించాలి అని కోరుకుంటున్నట్టు తెలిపారు,

# ఇనుగుర్తి ఫెర్టిలైజర్స్-పెస్టిసైడ్స్ కమిటీ ఎన్నిక

**- మండల అధ్యక్షులుగా ఐలయ్య యాదవ్.**



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 31: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలసీడ్స్ మరియు ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సంగం మండల అధ్యక్షులుగా కాసాని ఐలయ్య యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కేంద్రం ఇనుగుర్తి లో వివిధ గ్రామాలకు చెందిన షాపుల డీలర్లు మంగళవారం సమావేశమయ్యారు. ఉపాధ్యక్షులుగా గంజి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నూకల యాకయ్య యాదవ్, కోశాధికారిగా దాసరి సంపత్ లను ఎంపిక చేశారు. అనంతరం మండల ఎ ఒ మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.కార్యక్రమంలో షాపుల యజమానులు కాలేరు నేతాజీ,శ్రీనివాస్, బానోతు మోహన్, గుగులోతు సోమన్న,సంతోష్,గుగులోతు రాము తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనకు పోరాడాలి ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఏం రాజు

మఠంపల్లి, డిసెంబర్ 31(తెలంగాణ పత్రిక) సమసమాజ స్థాపన కోసం విద్యార్థులంతా పోరాటం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు ఎం రాజు అన్నారు.బుధవారం మఠంపల్లి మోడల్ స్కూల్లో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఏం రాజు మాట్లాడుతూ1970 కేరళ లో త్రివేండ్రంలో ఎస్ఎఫ్ఐ ఏర్పడిందని అన్నారు. విద్యార్థుల సమస్యల లక్ష్యంగా ఎన్నో విజయాలను సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు నాటి నుంచి నేటి వరకు నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తామని అన్నారు. ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించే విషయంలో పూర్తిగా విఫలం చెందాయని అన్నారు. ప్రభుత్వ విద్యార్థుల సంస్థలను దెబ్బతీస్తూ ప్రైవేటు విద్యారంగ



సంస్థలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్, ప్రశాంత్, జీవన్, వినోద్, రాము,అమృత, అంకిత, సౌదీ మియా, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాలలో అధికారి లేదా రాధా

ముస్తాబాద్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల పశు వైద్యురాలు గత 20 తారీకు నుంచి ఇప్పటివరకు మేడం దావకనలో అందుబాటులో ఉండటం లేదు. నిన్న ఒక్కరోజే వచ్చి ప్రతిరోజు వస్తున్నట్లుగా హాజరు పట్టికలో హాజరు వేసుకొంటుంది. మంగళవారం రోజున కూడా వచ్చినట్టుగా నిన్ననే హాజరు వేసుకోవడం జరిగింది. గతంలో ముస్తాబాద్ పశు వైద్యశాలలో సమస్యలు ఉన్నాయని జిల్లా పశువైద్యాధికారి దృష్టికి తీసుకుపోతే వారు వెంటనే స్పందించి ఇక్కడ పర్మినెంట్ డాక్టర్లు అలానే ఒక పురుష కాంపౌండర్ను అపాయింట్ చేయడం జరిగింది. కాంపౌండర్ ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మాత్రం డ్యూటీకి రావడంలేదు. గత పది రోజుల నుంచి రైతులు పశువులకు ఉన్నటువంటి సమస్యలతో డాక్టర్ గారిని కలవడానికి వచ్చి, డాక్టర్ లేక ఖాళీ కూర్చుని చూసుకుంటూ వెళ్లడం జరుగుతుంది. ఇట్టి విషయాన్ని మరొక్కసారి జిల్లా పశువైద్యాధికారికి ఈరోజు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగింది. వారు కూడా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు మెంగని మహేందర్, దావిరెడ్డి రాజు,కనమేని లింగారెడ్డి, బొమ్మెల ఎల్లారెడ్డి, కనకరాజు, గుర్రాల రమేష్ రెడ్డి, అక్కరాజు మహేష్, తెర్లుమద్ది రాజు మరియు నాయకులు శీలం స్వామి, పవన్, బోయిని వేణు, మెరుగు అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలు మరువలేనివి...



**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**- జిల్లా ట్రెజరీ అధికారి కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ**

సిరిసిల్ల, డిసెంబర్31,(తెలంగాణ పత్రిక)డిస్ట్రిక్ట్ ట్రెజరీ అధికారి (డీటీఓ)గా కాట్నపల్లి నీరజ సేవలు మరువలేనివని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కొనియాడారు. డీటీఓ కాట్నపల్లి నీరజ ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. కాట్నపల్లి నీరజ ట్రెజరీ శాఖలో దాదాపు 38 ఏండ్ల క్రితం జూనియర్ అకౌంటెంట్ నుంచి తన సేవలు మొదలు పెట్టి, అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయికి ఎదిగారని వివరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జనవరి 20 వ తేదీ 2021 నుంచి డిసెంబర్ 31 వ తేదీ 2024 వరకు సేవలు అందించారని పేర్కొన్నారు. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఏం పిల్లడో వెళదాం వస్తావా పాట ప్రోమో ఆవిష్కర

మందమరి టౌన్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక) మందమర్రి పాల చెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయంలో విజిల్ ఫోక్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో "ఏం పిల్లడో వెళదాం వస్తావా" పాట ప్రోమో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్, నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని, అంజనీపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పిల్లి రవి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం పాల్గొని ప్రోమోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,యూట్యూబ్ ఛానల్‌ను ఏర్పాటు చేసిన కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సునర్కార్ రాంబాబును అభినందించారు. జానపద పాటలకు ప్రజల ఆదరణ పెరుగుతుండటం సంతోషకరమని, రాబోయే కాలంలో సందేశాత్మక లఘు చిత్రాలను తీసి ప్రజలకు మరింత ప్రభావవంతమైన కంటెంట్ అందించాలని




సూచించారు.కార్యక్రమంలో పాట రచయిత విత్తనాల శ్రీనివాస్, ప్రొడక్షన్ ఇంచార్జి ముదారపు శేఖర్, అసిస్టెంట్ కొరియోగ్రాఫర్లు సాయి, శ్రీరామ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రం నుండి ప్రతి పది నిమిషాలకు బస్సు



ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ములుగు బస్టాండ్ నుండి ప్రతి పది నిమిషాలకు ఒక పల్లె వెలుగు బస్సు హన్మకొండ కు కలదు అలాగే ఎక్స్ప్రెస్ బస్సు ప్రతి అర్ధగంటకు హనుమకొండకు ఒక బస్సు కలదు.అలాగే ములుగు నుండి హైదరాబాదుకు ఉదయం :10:40,11:50,12-30 రాత్రి 9:45,,10:35,10:45,10:50,11:45అలాగే ములుగు నుండి పస్రా ద్వారా ఏటూరునాగారం కి ప్రతి అర్ధగంటకు ఒక బస్సు కలదు.ములుగు కేంద్రం నుండి నర్సంపేట కు ప్రతి గంటకు ఒక పల్లె వెలుగు బస్సు కలదు .ములుగు నుండి పరకాల వైపుకు ప్రతి గంటకు ఒక పల్లెవెలుగు బస్సు కలదు .అదేవిధంగా ములుగు నుండి రాజమండ్రి మరియు విశాఖపట్నం వైపుకు ఉదయం 7:40 సాయంత్రం 4:15 , 6:15 అలాగే ములుగు నుండి మణుగూరు గుంటూరు వైపుకు ఉదయం 6:45 తిరిగి సాయంత్రం 5:15 9: 15 నిమిషాలకు సూపెరలగ్జరీ బస్సు కలదు.ములుగు నుండి భద్రాచలం వైపుకు ఉదయం 10:15 మధ్యాహ్నం 3:15, నిమిషాలకు ఎక్స్‌ప్రెస్ బస్సు కలదు.ములుగు నుండి మేడారం ఉదయం 7:40 , 11:00, మధ్యాహ్నం 1:50 , 2:50, రాత్రి 9:55.ములుగు నుండి మేడారం, గుండాల ,బయ్యాక్కపేట, పొట్లాపూర్ , అంకన్న గూడెం, ములుగు వెంకటాపురం, మంగపేట , తుపాకుల గూడెం, వెంకటాపురం ఏటూరునాగారం, తిమ్మంపేట ద్వారా నీలాద్రి పేట, బుచ్చంపేట, నరసింహసాగర్ వైపుకు బస్సులను వివిధ రూట్ల ద్వారా 150 ట్రిప్పులకు పైగా ఆపరేట్ చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, డిసెంబర్31(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పీటలపై పాల్గొన్న దంపతులు సిహెచ్ నిర్మల, చంద్రా హరీష్, బోనాల గణేష్ కళ్యాణి దంపతులు పాల్గొన్నారు. ఇట్టి కల్యాణంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు,విజయ్ కుమార్ వారలు పాల్గొన్నారు.



# పాఠశాలకు విరాళం అందించిన ఉపాధ్యాయురాలు చిప్ప. సుమిత

కొమురంభీమ్ ఆసిఫాబాద్ కాగజనగర్, డిసెంబర్ 31,తెలంగాణ పత్రిక కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలం లోని పర్ధాన్ గూడా గిరిజన ప్రాథమిక పాఠశాలలో గతంలో కాంట్రాక్ట్ రెసిడెన్సియల్ టీచర్ గా అంకిత భావం తో పని చేసి ఈసంవత్సరం అక్టోబర్ నెలలో వెలవడిన ఉపాధ్యాయ ఎంపిక జాబితాలో బయో సైన్స్ విషయం లో కుంరం భీమ్ జిల్లా టాపర్ గా నిలిచి తన ప్రతిభా చాటారు,గతంలో పని చేసిన పాఠశాల విద్యార్థులు తో తనకున్న అనుబంధం ను మరవలేక వారి శ్రేయస్సు కోసం గిరిజన విద్యార్థుల కోసం అట వస్తువులు. క్యారం బోర్డ్,వాటర్ బాటల్. నోట్ బుక్స్. యూనిఫామ్,పెన్సిల్,పెన్ లుఅందించడం జరిగిందనీ అన్నారు,ఈసందర్బంగా స్కూల్ కాంప్లెక్స్ రీసార్స్ పర్సన్ రాథోడ్. రవీందర్ మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధత తో అంకిత భావం తో పని చేసిన వారికీ ప్రతిఫలం తప్పకుండ ఉంటుందని చిప్ప. సునీత సిఆర్టీ గా ఈ పాఠశాల కు వచ్చినప్పుడు పాఠశాలలో



గత పన్నెండు సంవత్సరాలు నుండి మూసి ఉండేదని ఇటువంటి పాఠశాల కు తను ఎంతో కష్టపడి కృషి చేసి ఈరోజు 18 మంది విద్యార్థులు ప్రయివేట్ పాఠశాలకు వెళ్లకుండా మన గిరిజన ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్యను పొందడం గర్వకారణం అని చెప్పారు,కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు చిప్ప. సుమిత, జీవా కిరీట, గ్రామస్తులు రామకృష్ణ,దీపక్ విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారులి

# జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు




**- జిల్లా ఎస్పీ. చెన్నూరి రూపేష్,**

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 31శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి-2025 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గిస్తే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రవేట్ వ్యాపారానికి ప్రభుత్వ వాహనాలు...

**- వాటర్ సర్వీసింగ్ సెంటర్లకు ట్యాంకుల ద్వారా నీరు సరఫరా !**
**- గత కొన్నేళ్ళగా ఇదే తంతుగా కొనసాగుతుందంటున్న గ్రామస్తులు**
**- కాసులకు కక్కుర్తి పడే కార్యక్రమాలు అంటూ ఆరోపణలు**
**- ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ సొమ్మును కాపాడలేని దుర్భర పరిస్థితి**
**- పంచాయతీలోని వాహనాలను గాలికి వదిలేసిన సెక్రెటరీ**




అశ్వారావుపేట డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పంచాయతీ కి ఒక ట్రాక్టర్ ను మరియు వాటర్ ట్యాంకును పంచాయతీ నిధుల ద్వారా కొనుగోలు చేయించిన సంగతులు అందరికీ తెలిసిందే. ఇటువంటి వాహనాలు కేవలం గ్రామంలోని తడి చెత్త పొడి చెత్త సేకరించేందుకు మరియు పంచాయితీ అభివృద్ధి కోసం పంచాయితీ నిధులతో విక్రయాలు జరిపింది వీటితోపాటు గ్రామాల్లోని మరియు నీటి ఎద్దడి సంభవించినప్పుడు యుద్ధ ప్రాథమిక చర్యల కోసం వాటర్ ట్యాంకులు సైతం పంచాయితీ నిధులు ద్వారా కొనుగోలు చేసింది. వీటిని కేవలం పంచాయితీ పనులకే పరిమితమయ్యేలాగా నిబంధనలను సడలించింది ప్రైవేటు కార్యక్రమాలకు నిలుపుదల చేసింది కానీ కొందరు పంచాయతీ సిబ్బంది ప్రైవేట్ వ్యాపారస్తులకు ప్రభుత్వం వాహనాల ద్వారా నీటిని సరఫరా చేస్తూ కాసులకు కక్కుర్తి పడుతున్నారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం సొమ్మును కాపాడే పరిస్థితి లేకుండా పోతుందని గ్రామాలలో వాదన. మరికొందరు తమ నచ్చిన వారికి వాహనాలను రహస్యంగా తరలించి వారి అవసరాలు తీరిన పెమ్మట వారు ఇచ్చే కానుకులకు దాసోహం పడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ఆసుపాక పంచాయతీ సంబంధించిన ప్రభుత్వం వాటర్ ట్యాంకు ను ప్రైవేటు వ్యక్తుల వ్యాపారానికి నీటిని సరఫరా చేసి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. కానీ పంచాయతీ వాహనాలను ప్రభుత్వం కొనుగోలు చేసింది కేవలం గ్రామంలోని విద్యుత్ మోటార్లు గాని మురాయించినప్పుడు వాటర్ ట్యాంకులను




యుద్ధ ప్రాథమిక చర్యలకు భాగంగా వినియోగించుటకు ప్రభుత్వం ముందస్తు చర్యల కోసమే కొనుగోలు చేయించడం జరిగింది. అలాగే చెత్త సేకరణ చేసే వాహనాలను సైతం కేవలం పంచాయితీ సిబ్బంది పరిధిలోని గ్రామాలలో ఉన్న తడి చెత్త పొడి చెత్తను సేకరించే పద్ధతికి వాహనాలను వినియోగించుటకు కొనుగోలు చేసింది. గ్రామాల్లోని ప్రైవేటు అవసరాలకు వినియోగించ రాదని ఆదేశాలు ఉన్నప్పటికీ ఆసుపాక పంచాయతీ కార్యదర్శి మాత్రం ప్రభుత్వ నిబంధనలను సైతం కాలరాస్తున్నారు. మంగళవారం నాడు ఆసుపాక పంచాయతీ పరిధిలోని ఓ వ్యాపారస్తుడు పంచాయితీ వాటర్ ట్యాంకును తమ వ్యాపారానికి అణువుగా ఉండేందుకు వాటర్ ట్యాంకును సర్వీసింగ్ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి సంఘటన తెలంగాణ పత్రిక ప్రతినిధి చరవాణి ద్వారా పంచాయతీ సెక్రెటరీ సమాచారాన్ని

చేరవేయగా వారు బదులుగ ఇచ్చిన సమాధానం ఆశ్చర్యకరాన్ని గురిచేసింది. ఉదయాన్నే కార్యాలయానికి వచ్చామని వచ్చిన సందర్భంలోనే ముందుగా పంచాయితీ వాహనాన్ని మరియు వాటర్ ట్యాంక్ ని గమనించామని తదుపరి ఎవరు తీసుకెళ్లారు ? తెలియదని తీసుకు వెళ్లిన వారిపై చర్యలు తీసుకుంటామని సమాధానం చెప్పటం కోసమెరుపు. నిజానికి పంచాయితీ లోని ఏ కార్యక్రమాలైనా అధికార యంత్రాంగం లేకుండా పనులు జరిగే పరిస్థితి లేదు. సామాన్య ప్రజలు అధికారులు కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సందర్భాలు మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అటువంటిది ఓ పంచాయతీలోని ప్రభుత్వ వాహనాన్ని ఎవరు తీసుకు వెళ్లారు ? తెలియని పరిస్థితిలో ఆ పంచాయతీ సిబ్బంది కానీ సెక్రటరీ కానీ తెలుసుకునే పరిస్థితులు లేరని తెలంగాణ పత్రిక రుజు చేసింది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పంచాయతీలోని ప్రభుత్వ వాహనాలను అధికారుల అనుమతులు లేకుండా వ్యాపారలకు వినియోగించుకోవడంపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని పంచాయతీ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు.ఇట్టి విషయంపై ఆసుపాక పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ ప్రసాదం చరవాణి ద్వారా వివరణ కోరగా పంచాయతీ అధికారుల అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యాపారాలకు వాహనాలను వినియోగించటం నేరమని ఇటువంటి వాటిపై పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చరవాణి ద్వారా వివరించడం జరిగింది

# శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



తెలంగాణ పత్రిక డిసెంబర్ 31 జగిత్యాల జిల్లా ప్రతినూతన సంవత్సర వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.జగిత్యాల జిల్లా ప్రజలకు ముందస్తుగా ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు...వీలైనంతవరకు ప్రజలు తమ ఇండ్లలోనే న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకోవాలని, రోడ్ల పైకి డ్రంక్ అండ్ డ్రైవ్ రాష్ డ్రైవింగ్ వంటివి చేయకూడదని హెచ్చరించారు. ...ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరిగేందుకు వెహికల్ చెకింగ్ తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామని అన్నారు...జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ కోరారు.

# గడువు తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

**- నిన్నటి వరకు జిల్లాలో 72 % సర్వే పూర్తి అయ్యింది**
**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ**

(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31 మెదక్ జిల్లా బ్యూరోఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను స్వయంగా నమోదు చేస్తున్న జిల్లా పాలన అధికారి రాహుల్ రాజ్. కొల్చారం మండల పరిధిలో చిన్న ఘనపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును మంగళవారం జిల్లా పాలనాధికారి రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే ఇంటింటి కి వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు సంబంధిత డాక్యుమెంట్ల ను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న అన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సర్వేలో మూడు ఫోటోలు తీసుకోవడం జరుగుతుంది ఒకటి ఇంటి యజమాని, రెండవది ఇంటిలోపల, మూడవది ఇంటిబయట .సర్వేయర్ సరిగా ఇంటిలోపల ఫొటో సరిగా తీయకపోవడం తో స్వయంగా జిల్లా పాలనాధికారి ఫొటో తీసి వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో ఒక లక్ష 91 వేల దరఖాస్తులు ప్రజాపాలన పెట్టుకోవడం జరిగిందనీ, నిన్నటి వరకు72% శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగితా 38% గడువు తేదీలోపు పూర్తి చేయాలనీ సంబంధిత ఎంపీడీవో లు, ప్రత్యేక అధికారులు, నిర్దేశం చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సర్వేను సర్వేయర్ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటి సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన ప్రతి అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలని అన్నారు.అలాగే మున్సిపాలిటీల్లో కూడా ఈ సర్వే పూర్తి చేయాలనీ ఆదేశించారు.సర్వే అనంతరం ఐదు శాతం ఎంపీడీవో లు మున్సిపల్ కమిషనర్ లు సూపర్ చెక్ చేయడం జరుగుతుందని, సర్వే లో పేరు , వివరాలు, ఫొటో , తదితర సరిగా ఉందా లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటి విడతలో, రెండో విడత లో అర్హులు ఎంత మంది ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజురయ్యే అవకాశం ఉంటుందని ఈ సర్వేకు మీరందరూ సహకరించాలని అన్నారు.ఇందిరమ్మ కమిటీ పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలనీ అన్నారు.కుల్చారం మండలం గ్రామాలలో సందర్శించి ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా



పూర్తి చేయాలని, తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని మొబైల్ యాప్ లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి , ఏమైనా సమస్యలున్నాయా అని కలెక్టరు అడుగగా, యాప్ స్పీడ్ గానే ఉందని, ఫోటోలు సేవ్ అవుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్ లో సమస్యల పరిష్కారానికి జిల్లాస్థాయిలో ఈడియం సందీప్ అడిగి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట కొల్చారం ఎంపీడీవో కృష్ణవేణి, సర్వేయర్లు , పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల లో అధికారి లేదా రాధా..



ముస్తాబాద్ డిసెంబర్ 31 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల పశు వైద్యురాలు గత 20 తారీకు నుంచి ఇప్పటివరకు మేడం దావకనలో అందుబాటులో ఉండటం లేదు. నిన్న ఒక్కరోజే వచ్చి ప్రతిరోజు వస్తున్నట్లుగా హాజరు పట్టికలో హాజరు వేసుకొంటుంది. మంగళవారం రోజున కూడా వచ్చినట్టుగా నిన్ననే హాజరు వేసుకోవడం జరిగింది. గతంలో ముస్తాబాద్ పశు వైద్యశాలలో సమస్యలు ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి దృష్టికి తీసుకుపోతే వారు వెంటనే స్పందించి ఇక్కడ పర్మినెంట్ డాక్టర్లు అలానే ఒక పురుష కాంపౌండర్ను అపాయింట్ చేయడం జరిగింది. కాంపౌండర్ ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మాత్రం డ్యూటీకి రావడంలేదు. గత పది రోజుల నుంచి రైతులు పశువులకు ఉన్నటువంటి సమస్యలతో డాక్టర్ గారిని కలవడానికి వచ్చి, డాక్టర్ లేక ఖాళీ కూర్చుని చూసుకుంటూ వెళ్లడం జరుగుతుంది. ఇట్టి విషయాన్ని మరొక్కసారి జిల్లా పశువైద్యాధికారికి ఈరోజు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగింది. వారు కూడా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు మెంగని మహేందర్, దావిరెడ్డి రాజు,కనమేని లింగారెడ్డి, బొమ్మెల ఎల్లారెడ్డి, కనకరాజు, గుర్రాల రమేష్ రెడ్డి, అక్కరాజు మహేష్, తెర్లుమద్ది రాజు మరియు నాయకులు శీలం స్వామి, పవన్, బోయిని వేణు, మెరుగు అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వం గొప్ప వరం అందుకు దత్తత ఓ మార్గం

**- జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్31 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:మంగళవారం జిల్లా కేంద్రం లోని బాల రక్షా భావన లో దత్తత పై దత్తత కొరకు దరఖస్తు చేసుకున్న తల్లితండ్రులకు అవగాన మరియు సాంకేతిక సహకార కార్యక్రమం జరిగినది. పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృత్వం గొప్ప వరం అని అందుకు దత్తత ఓ మార్గం అన్నారు. తల్లితండులు పోషించలేక లేదా కొన్ని భాధాకరమైన సందర్భాలలో పసి పిల్లలను విడిచి పెట్టి వెళుతుంటారని, అలాంటి చిన్నారులను చేరదీసి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ఆధ్వర్యం లో సంరక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ చిన్నారులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వానికి పెద్ద భారం కాదాని, కానీ తల్లి ప్రేమను, తండ్రి ఆప్యాయతలను ఆ పిల్లల హక్కు కాబట్టి వారికి అవి చూడడం కొరకు ప్రభుత్వం పారదర్శకమైన పద్దతిలో ఆన్ లైన్ విధానం లో దత్తత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ఎలాంటి అపోహాలకు తావులేకుండా చట్టబద్ధమైన విధానం లో పిల్లలు ప్రభుత్వం నుండి దత్తతకు ఇవ్వబడుతారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చట్టబద్ధమైన దత్తతను చేసుకోని వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. అనంతరం పరిరక్షణాధికారి ఎన్ హరికృష మాట్లాడుతూ దత్తత మార్గదర్శకాలను ఈ కార్యక్రమం లో పాల్గొన్న దత్తతకోరు తల్లితండ్రులకు వివరించారు. ముఖ్యంగా దత్తత రకాలు, దత్తతకు అర్హత, దత్తత ఇచ్చే క్రమంలో అనుసరించు విధానాలు, దత్తత సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, దత్తత అనంతరం పిల్లల పోషణ, సంరక్షణ మరియు వారితో వ్యవహరించవలసిన విధానం గురించి వివరించారు. ముఖ్యంగా రక్త సంబంధీకుల మధ్య జరిగే దత్తతని కూడా ఆన్ లైన్ లో కారా పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని లేదా అది కూడా చట్టబద్ధం కానీ దత్తత క్రిందకే వస్తుందని తెలిపారు. ఆనంతరం సందేహాలను నివృత్తి చేశారు. చివరగా ఆన్ లైన్ లో వారి సీనియారిటీ ని స్థితిని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరిరక్షణ అధికారి పి. కృష్ణవేణి, ఎలసిపివో డి.




సంజీవ, సి హేచ్ ఎల్ కౌన్సిలర్ ఎమ్ రజిని,మహిళ సాధికారత కేంద్రం సిబ్బంది ఎన్. స్వప్న, డిసిపియు సిబ్బంది సదయ్య, రాజు, దత్తత కోరు తల్లితండ్రులు మరియు దత్తత తీసుకున్న తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్( పిడి) మాణిక్యం

(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో మంగళవారం, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గా సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పనిచేసి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ)గా మాణిక్యం పదోన్నతిపై జిల్లాకు వచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మెదక్ జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారుఈ కార్యక్రమంలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ డి ఈ యాదగిరి, ఏఈ విద్యాసాగర్,



వర్క్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఉన్నారు

# నేడు వ్యవసాయ మార్కెట్ కు సెలవు...



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి డిసెంబర్ 31: ఆంగ్ల నూతన సంవత్సరం ప్రభుత్వ సెలవు ప్రకటించుకొని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు నేడు( బుధవారం) సెలవు ప్రకటించినట్లు ఎఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపినట్లు ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము చెప్పారు.రైతులెవరు తమ పంటలను మార్కెట్ కు తీసుకురావద్దని పేర్కొన్నారు.తిరిగి గురువారం యధావిధిగా మార్కెట్ తెరిచి ఉండి కొనసాగుతుందని వెల్లడించారు.వ్యాపారస్తులు, గుమస్తాలు,హమాలీలు,కూలి పనివారలు పలు మండలాల రైతులు గమనించాలని కోరారు.